శ్రీ సి హెచ్. పరశురామనాయుడు:—అధ్యక్షా, ఈ రిపైర్స్‌కు యిచ్చినటువంటి 3 కోట్ల రూపాయలు చిల్లర ఉండిపోయిందని చెబుతున్నారు. మరి ఎస్టిమేట్స్ కాంపిటెంట్ అథారిటీ శాంక్షన్ యీయాలన్నారు. అక్కడ కాంపిటెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ యింజనీర్ ఉన్నారు. ఆయన ఎస్టిమేట్ చేసినటువంటిది శాంక్షన్ చేయాలి, అది అయిన తర్వాత కదా ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యీ ఎలక్టెడ్ బాడీస్ చేస్తారు. సమితీస్ సూపర్విజన్ సూపర్వైజర్స మరియు అసిస్టెంటు యింజనీర్స్ చేస్తారు. కాంపిటెంట్ బాడీస్ యెస్టిమేట్ చేసి వారు శాంక్షన్

చేసిన తర్వాత డైరెక్టుగా యీ ఎకడమిక్ లైన్‌లో పని చేసేవారి యొక్క సూపర్విజన్ అవసరం యేమి ఉంది ? స్కూల్ బిల్డింగ్స్ రిపేర్ నిమిత్తం ఫండ్స్ దీనికి కాంపిటేటివ్ అథారిటీ టెక్నికల్ సైడ్ యింజనీర్ ఉన్నారు. వారు దీనిని తయారు చేస్తారు దీనికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎలక్టెడ్ బాడీస్‌కు యిస్తున్నారు. మరి కలెక్టరు దీనికి స్టేడింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఎకడమిక్ సైడు అప్రూవల్ అవసరం లేదన్నారు.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—డి.ఇ.ఓ చేసేది డబ్బు రిలీజ్ చేసేవరకే. అయితే రిలీజ్ చేసిన డబ్బు తిరిగి ఖర్చు అవుతోందో లేదో అనేది డబ్బు రిలీజ్ చేసిన వానికి ఆ అవకాశం ఉండాలి కదా. అందుచేత యిచ్చిన డబ్బు జాగ్రత్తగా ఖర్చు పెట్టడానికి దీనిలో యిచ్చినటువంటి సూత్రమే. ఈ సూత్రం వల్ల సరిగా జరుగుట లేదనేది ఉంది. అది త్వరితంగా జరగడానికి ప్రయత్నం చేస్తాము.

## Special Feature of Christlan Literature In Telugu Literature

580—

*7018 Q.—Sri Peter Paul Chukka (Pathipain):—Will the Minister for Education and Cultural Affairs be pleased to state;

(a) whether it is a fact that there is a special feature of Christian literature in Telugu literature;

(b) whether it is also a fact that the World Telugu Conferenes Organisers did not make any effort to aseertain certain famous poet writers, artists and dramatists from Telugu Christian Culture;

(c) whether it is a fact that late Sri Gurram Jashuva once state poet was not at all mentioned in Telugu literature in the World Telugu Conference;

(d) whether there are any Christian poets, writers, artists, dramatists, Musicains honoured in the World Telugu Conference and recipient of State level awards after the formation of Andhra Pradesh;

(e) whether it is a fact that Sri A. Prabhakara Rao, Syed Mastan Sahab, Ch. Ramaswamy and Rauri Rathaiel of Morigipudi Village of Guntur District paid their deputation fee to World Telugu Conference through M.O.;

(f) whether it is also a fact that they were not in receipt of delegate invitation;

(g) if so, the reasons therefor; and

(h) whether the Government proposed to take action against the defaulters and refund the amount to the persons?

Sri M.V. Krishna Rao:—(a) Christian literature in so far as is related to religious subjects is uot normally considered a part of

traditional Telugu literature. However there are significant contributions from Christian writers to the Telugu literature.

(b) No. Sir,

(c) No. Sir, Sri Jashua's contribution has been mentioned specifically in the monograph on "Modern Poetry" written by Dr.C. Narayana Reddi published during the World Telugu Conference.

(d) Yes. Sir, Dr. Kolakaluri Enoch was honoured at the time of "Kavi Sammelan" during the World Telugu Conference.

(e) Yes. Sir,

(f) No. Sir, Under the arrangements made, persons who paid delegate fee had to collect, Pass, Badge etc. from the World Telugu Conference Office. It is not known whether these individuals collected the documents.

(g) Does not arise.

(h) Does not arise.

9-10 a.m.

శ్రీ సి. పీటర్ పాల్:—మంత్రిగారికి సమాధానం పంపినటువంటి డిపార్ట్మెంట్ లోని వ్యక్తులు ఈ సమాధానం పంపించేటప్పుడు వారి తెలివి తేటలు ప్రదర్శించినట్లుగా కనిపిస్తున్నది. ఇక్కడ వారు సమాధానం చెబుతూ "So far as it is related to religious subjects is not normally considered a part of traditional Telugu literature. However, there are significant contributions from christian writers to the Telegu literature." Here, however అని ఒక దెబ్బకొట్టి జోలపాటపాడినట్లుగా యున్నది. కాని దీనిలో లిటరేచర్ అంటే ఏమిటో కనపడడం లేదు. తెలుగు మహాసభలు జరిగినప్పుడు అనేక రకాలైన సాహిత్య పోకడలు ఉన్నవా లేదా అంటే సాహిత్య పోకడ ఉన్నదని చెపుతున్నారు ఒక వైపున, రెండవ వైపున యివి ట్రెడిషనల్ గా వచ్చేటటువంటివి అన్నారు. ట్రెడిషనల్ గా వచ్చేది కన్సిడర్ చేయము నార్మల్ గా చేస్తాము అన్నారు. నార్మల్ గా కాకుండా ఎబ్ నార్మల్ గా ఏమి చేస్తారు అని ప్రశ్నిస్తున్నాను. క్రిస్టియన్ లిటరేచర్ లో అనేకమైన కంట్రిబ్యూషన్స్ జరిగే పరిస్థితి యున్నది. దీనిలో బ్రౌన్ దొరగారి నుంచి ఈ నాటివరకు లెక్కలేనంతమంది క్రైస్తవ సాహిత్యంలో సహజ కవులు పండితులు ఉన్నప్పుడు కొలకలూరి ఏనక్. డాక్టరేట్ చేసి బిరుదు ప్రదానం మాత్రం ప్రధానంగా తీసుకొని వారికి ఏదో సన్మానం చేసి—ము అని చెబుతున్నారు. పైగా సి. నారాయణరెడ్డిగారు గవర్నమెంట్ తరఫున పని చేశారు. సాహిత్యంలో మొట్టమొదటి వ్యక్తిగా అనేకమైన సేవలు చేసిన జాషువాగారి బొమ్మ కూడ పెట్టుకోడానికి నోచుకోకుండా ఉన్నప్పుడు....

Mr. Speaker:—You must put a question. No speach.

శ్రీ సి. పీటర్ పాల్:—జాషువాగారు ఎన్నో కంట్రిబూషన్స్ చేస్తే సి. నారాయణరెడ్డిగారు ఏ మెన్షన్ చేశారని అంటున్నారు. ప్రభుత్వం ఏమి చేసినదని అడుగుతున్నాను. ఈ టికెట్స్ తీసుకొన్న వారు వచ్చి కలెక్ట్ చేసుకు

పాశీవాలని చెప్పారు. టికెట్స్ తీసుకొన్నటువంటి వారు డబ్బు మనిఆర్డర్ ద్వారా పంపించారు. వారికి రసీదులు వచ్చినాయి గాని వీరు పంపించినవి ఆ వ్యక్తులకు చేరలేదు. ఆర్గనైజేషన్ ఆ విధంగా యున్నది. కనుక దీనిమీద ఎటువంటి చర్యలు తీసుకొన్నారంటే తప్పుడు సమాధానాలు యిస్తున్నారు. ప్రశ్నలు వేయవద్దంటే మేము వేయకుండా ఉంటాము. డిపార్ట్‌మెంట్ వారు సరైన సమాధానాలు యిచ్చేటట్లుగా మంత్రిగారు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—ప్రశ్నలు ఎన్ని అయినా వేయవచ్చు. మేము ఎన్నిటికిఅయినా జవాబులు చెప్పేదానికి సిద్ధంగా ఉన్నాము. జవాబులు తప్పు అని అంటే కాదు. ప్రశ్నలో కూడ యిటువంటి భావం రావచ్చు. కనుక అటువంటి మాటలు మాట్లాడవద్దని గౌరవసభ్యులను కోరుతున్నాను. ఇక్కడ ప్రశ్న ఒకసారి చూసుకోమని చెపుతున్నాను. 'Whether it is a fact that there is a special feature of christian literature in telugu literature"? This is the question. క్రిస్టియన్ లిటరేచర్ అంటే మతానికి సంబంధించిన లిటరేచర్. క్రిస్టియన్ రైటర్స్ ఉండవచ్చు. దానిలో తెలుగుకు సేవ చేసిన వారు ఉండవచ్చు. క్రిస్టియన్ రైటర్స్ తెలుగు లిటరేచర్‌కు సేవ చేసిన వారికి సన్మానం చేసినాము అని చెబుతున్నాము. జాషువాగారు క్రిస్టియన్ రైటర్‌గా పేరు పొందారు. దానిని గురించి వరల్డ్ కాన్ఫరెన్స్ బుక్‌లో ప్రస్తావించడం జరిగింది. క్రిస్టియన్ లిటరేచర్ ప్రశ్న వేశారు కాబట్టి ఆ జవాబు చెప్పాము. క్రిస్టియన్ రైటర్స్ అంటే అది వేరే జవాబు.

శ్రీ సి. పీటర్ పాల్:—మతమే మానవ జీవితము వికసింపగా వసంతం అని పెద్ద పెద్ద కవులు చెపితే మత ప్రసక్తి లేకుండా సాహిత్యం ఏమి లేదో చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—ఇది చాల క్రొత్త సిద్ధాంతం. వేసిన ప్రశ్నకు మేము జవాబు చెప్పాము. క్రిస్టియన్ లిటరేచర్ అంటే ఏమిటి? క్రైస్తవ మతానికి సంబంధించిన లిటరేచర్ అని వస్తుంది. హిందూ లిటరేచర్, సిక్కు లిటరేచర్. మతానికి సంబంధించినవి. లిటరేచర్ అంటే జనరల్‌గా వస్తుంది. క్రిస్టియన్ రైటర్స్ తెలుగు లిటరేచర్‌కు ఏమి చేశారంటే చెప్పాల్సి వస్తుంది. క్రిస్టియన్ లిటరేచర్ అన్నప్పుడు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు.

### Prevention of malpractices in the Annual Examination

581—

*7044 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy):—Will the Minister for Education and Cultural Affairs be pleased to state;

(a) the steps taken by the University Authorities during the current year to prevent mal-practices in the annual Examinations by the student community;

(b) whether similar steps were adopted by the Education Department and the Intermediate Board in this regard ; and

(c) whether there was any boycott of examinations and if so the names of those centres and the dirtricts in which they are located?

Sri. M. V. Krishna Rao:—The answer is placed on the Table of the House.

Answer

(a) In order to prevent the candidates from taking chits, notes and other material with them into examination hall they are thoroughly checkad at the entarance of the examination hall. During the supplementary examinations held in November/December 1975, the Osmania University tried another method also i.e., the students of one College were allotted to another College so that local influences would not play any part in encouraging defiant attitude on the part of the students.

(b) In regard to Education Department all the Principals of the concerned Colleges are posted as Chief Superintendents and all Senior Lecturers are working as Invigilators in the examinations. Under the supervision of the Chief Superintendents, the Invigilators check the students before entering the examinations halls.

In respect of Intermediate examinations Government issued orders to all the Collectors authorising them to promulgate Section 144 C.R.P.C. at the Examination Centres, where public are likely to interfere and where trouble is apprehended. Flying Squads consisting of officers of Education, Revenue and Police Departments are organised under the orders of Government and they visit examination Centres and report the cases of malpractices if any, detected after a thorough check. In addition, the Revenue Divisional Officers, Tahsildars and Dy. Superintendent of Police are also authorised to inspect the Centres in order to check the undesirable activities.

(c) Yes, Sir. The information is as follows:

Intermediate Examinations held during May. 1975.

| | Name of the College byeotted the exam. | Name of the District. |
|---|---|---|
| | (1) | (2) |
| 1. | M.A.L.D. Govt. College, Gadwal | Mahbobnagar. |
| 2. | S.V. arts & Science College, Palem | Mahboobnagar. |
| 3. | Lalbahadur College Warangal | Warangal. |
| 4. | Govt. Jr. College, Narayanpet, | Mahboobnagar. |
| 5. | New Govt Jr. College Malakpet. | Hyderabad. |
| 6. | Adrash College of Science & Arts, Jammikunta. | Karimnagar. |

Degree Examinations held during May/June, 1975.

| | | |
|---|---|---|
| 1. | Govt College, Mancherial. | Adiladad. |
| 2. | N.M. Arts and Science College Jogipet, | Medak. |

| (1) | (2) |
|---|---|
| 3. S.R.&.B.G.N.R. College, Khammam | Khammam. |
| 4. S.R.R. College Karimnagar. | Karimnagar. |
| 5. Adarsh College, Jammikunta. | Karimnagar. |
| 6. Arts & Science College, Jagtial | Karimnagar. |
| 7. KRR College, Kodada. | Nalgonda. |
| 8. D.K M. College, Warangal | Warangal. |
| 9. Govt. College, Hanamkonda. | Warangal. |
| 10. Anwar-ul-uloom College, | Hyderabad. |
| 11. Agarwal Evening College, | Hyderabad. |

Imparting Vocational Training for Dumb and Deaf

582—

*6777 Q- Sri P. Sreerama Murthy;—Will the Minister for Social Welfare and Technical Education be pleased to state:

(a) whether the Central Government is giving financial assistance to the State Government for imparting vocational training and education to the Dumb and Deaf and Physically handicapped persons ;

(b) if so, the districts in which these educational facilities are provided ;

(c) the district-wise number of students, and the district-wise amount of expenditure being incurred; and

(d) the steps taken by the Government to provide jobs to the students who passed in those courses ?

The Minister for Social Welfare (Sri B. Srirama Murty):— (a) No Sir.

(b), (c) and (d) Do not arise.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—మూగ చెవుడు, అంగ వికలాంగుల స్కూల్స్ పెట్టి వారికి విద్యను బోధించేదానికి సెంట్రల్ గవర్నమెంట్ తాలూకు ఫండ్స్ లేవని చెప్పారు. స్టేటు గవర్నమెంట్ దీనికి ఖర్చు చేస్తున్నదా? జిల్లాల వారీగా ప్రైవేట్ అర్గనైజేషన్స్‌కు యిచ్చారా? ప్రెసిడెంట్ ఎవార్డు యిచ్చారు. ప్రతి సంత్సరము అటువంటి వారిని మాక్జిమమ్ ఏ ఏ ఇండస్ట్రీస్‌లో అప్పాయింట్ చేస్తే వారికి అవార్డు ఇస్తున్నారు. అవార్డు ఇచ్చే టైముకు కొన్ని ఇండస్ట్రీస్ వీరికి ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చి, అవార్డ్ యిచ్చిన తరువాత ఆరు నెలలలో టెర్మి నేట్ చేసిన కేసెస్ వున్నాయి. అది మంత్రిగారి దృష్టికి వచ్చినదా? అవార్డ్ యిచ్చిన ఇండస్ట్రీస్‌ను ఎంక్వయిరి చేస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు నాలుగు స్కూల్స్ వున్నాయి. అది స్టేట్ గవర్నమెంట్ సెక్టారులో నడుస్తున్నాయి. ఒకటి కడపలో, ఒకటి కాకినాడలో యున్నది. హైదరాబాదులో స్కూల్ ఫర్ బ్లైండ్ స్కూల్ ఫర్ డంబ్. మొత్తం నాలుగు యున్నవి. ఇవి గాక రాష్ట్రం మొత్తంమీద ప్రైవేట్ స్కూల్స్ 8 వున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతున్నదా అని అడిగారు. రు. 7,48,300 లు 1975–76 లో ఖర్చు పెట్టడం జరిగింది. ప్రైవేట్ స్కూల్స్‌కు కూడా ఎయిడ్ యిస్తున్నారు. డబ్బు యిస్తున్నారు. టీచింగ్ గ్రాంట్ మాత్రం యిస్తున్నారు. ఆఖరు ప్రశ్న నేను ఫాలో కాలేదు. రిపీట్ చేస్తే చెపుతాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— డి. లో వృత్తులు లేని వారికి ఉద్యోగాలు వన్ పర్సంట్ యివ్వడానికి ప్రభుత్వము అంగీకరించి అన్ని డిపార్టుమెంట్సుకు డైరెక్షన్ యిచ్చారు. రాష్ట్రపతిగారు ప్రతి సంవత్సరము మాగ్జిమమ్ ఎక్కడైతే అప్పాయింట్ చేస్తున్నారో వారికి అవార్డు యిస్తారు. సిటీలో కొన్ని ఇండస్ట్రీస్ ఇవ్వడం జరిగింది. అవార్డ్ పుచ్చుకొన్న తర్వాత అప్పాయింట్ చేసిన వ్యక్తులను కంటిన్యూ చేయకుండా కొంతమందిని టర్మినేట్ చేశారు. ఏ ఏ సంస్థలు అవార్డు పుచ్చుకొన్న తర్వాత టర్మినేట్ చేశారనేది వెరిఫై చేస్తారా? ఈ పర్సంట్ అబ్జర్వు చేయకుండా మా శ్రీకాకుళంలో సూపరింటెండింగ్ ఇంజనీరు వంశధార, హాండీకాప్డ్ పర్సన్ వస్తే వారిని అప్పాయింట్ చేయకుండా మిగతా పర్సన్స్‌ను అపాయింట్ చేశారు. ఇది స్ట్రిక్టుగా ఫాలో అయేటట్లు అన్ని డిపార్టుమెంట్సుకు ప్రభుత్వం ఆదేశం యిస్తుందా?

శ్రీ బి. శ్రీరామమూర్తి:— అప్పాయింట్ చేసిన తరువాత తీసివేసిన సంఘటన గురించి చెప్పారు. అట్లాంటిది ఏదైనా ఉంటే స్పెసిఫిక్‌గా చెపితే దానిమీద ఎంక్వయిరీ చేయించి వారు తిరిగి ఉద్యోగంలోకి వచ్చే దానికి ప్రయత్నం చేస్తారు. పర్సంటేజ్ ఫాలో కాలేదని చెప్పారు. నేనుకూడా వింటున్నాను. ఫాలో కాని మాట నిజమే. అనేక విషయాలు దృష్టిలోకి వచ్చినాయి. స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో కావాలి అని చెప్పడం జరిగింది. ఫలానా దగ్గర వాయిలేట్ చేశారనేది స్పెసిఫిక్‌గా చెపితే ఒకరి యిద్దరి మీద చర్య తీసుకుంటే బాగా ఉంటుంది. దాని మీద ఎంక్వయిరి చేయిస్తాను. ఎంక్వయిరి చేయించి అవసరమైన చర్య తీసుకుంటాము.

శ్రీ సి. వి. కె. రావు :— మా ఊరిలో డంబ్, డెఫ్ స్కూల్ యున్నది. దానిని నేను ఆర్డర్‌లో పెట్టలేక పోతున్నాను. మంత్రిగారు వచ్చి ఆర్డర్‌లో పెట్టి సక్రమంగా పని చేసేటట్లు చూస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి : — అది బాగానే నడుస్తున్నది. నేను చూశాను.

శ్రీ సి.వి.కె. రావు:— ఆ పిల్లలకు ఉపయోగపడడం లేదు.

శ్రీ జె. వెంగళరావు :— నేను చూశాను ఆ స్కూల్. సంవత్సర కాలంలో వారు ఎప్పుడైన వెళ్ళి చూశారా?

శ్రీ సి. వి. కె. రావు :— నేను చూశాను. ఆ పిల్లలకు సదుపాయం లేదు. తిండిసరిగా లేదు. స్థావరం సరిగా లేదు. కావలసిన సామాగ్రి లేదు. ఇంతకంటె ఏమి చెప్పను? మా ఊరి సంగతి నన్ను దబాయిస్తే ఏమి చెప్పను.

శ్రీ జె. వెంగళరావు :— నేను చూశాను. జిల్లా పరిషత్ హాండోవర్ చేసుకుంటాము అంటే మొత్తం హాండోవర్ చేయమని వ్రాశాను.

శ్రీ జె. దామోదరరావు:— సిటీలో ఉన్న చెవిటి మూగ పిల్లల హాస్టల్‌లో వంద మందికే అవకాశం యున్నది. ఎప్పటి నుంచో 100 సీట్స్ ఉన్నాయి.

ఆ సీట్స్ పెంచే అవకాశం యున్నదా ? హాస్టల్‌లో సీట్స్ లేక పిల్లలను చేర్చే అవకాశం లేక చాలామంది పిల్లలు విద్యకు నోచుకోని పరిస్థితి యున్నది. దానిని ప్రభుత్వం విచారించి సీట్స్ పెంచే అవకాశం కల్పిస్తుందా ?

శ్రీ బి. శ్రీ రామమూర్తి :— ఆలోచన చేస్తాము.

## Prosecution of the Organiser of Vacadu Hostel

583—

*6915 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Social Welfare & Technical Education be pleased to state :

(a) whether it is a fact that Sri K.R. Venugopal, the then Director of Social Welfare Department in 1972 requested the Government to Prosecute Sri Nedurumalli Janardhan Reddy (Member of Rajyasabha) who is the Organiser of the hostel at Vakadu, Nellore District;

(b) if so, the reasons therefor ; and

(c) the action taken by the State Government ?

Sri B. Srirama Murthy:—(a & b) Yes Sir. In the report of enquiry of Sri K. R. Venugopal, prosecution of the correspondent of the hostels at Vakadu was suggested for several irregularities alleged to have been committed by the management. Sri Janardhan Reddy was the correspondent of some of the hostels. A copy of the Enquiry report had already been placed on the Table of the House.

(c) Government have ordered that a special audit should be conducted into the accounts of the institutions with reference to various irregularities pointed out in the report. The audit was accordingly conducted. The audit report is being examined.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఇది ఒక పార్లమెంటు సభ్యునికి సంబంధించిన సమస్య. ఆయనను ప్రాసిక్యూట్ చేయాలని డైరక్టరు రిపోర్టు వ్రాసారు. పోయినసారి శాసన సభ ముందు పెట్టారు. అందులో తీవ్రమైన అభియోగాలున్నాయి. ఈ పరిస్థితులలో స్పెషల్ ఆడిటు చేయాలని ఎకౌంటెంటు జనరలును అడిగితే ఆయన నిరాకరించి కొద్దిపాటి స్టాఫ్‌ను మాత్రమే ఇవ్వగలమని చెప్పి తమ ఆధ్వర్యంలో స్పెషల్ ఆడిటు చేయడానికి నిరాకరించారు. ఇది యథార్థమేనా? ఎవరో ముగ్గురు నలుగురు ఎల్‌డిసిలతో కొద్దిపాటి స్టాఫ్‌ను ఇచ్చి పార్లమెంటు మెంబరుపై అభియోగాన్ని ఆడిటు చేయాలంటే సాధ్యంకాదు. ఐ.జి. పోలీసును కూడా విచారణ చేయాలని అన్నారు. ఆ రిపోర్టు ఇంకా రాలేదు. అది ఏ స్టేజిలో ఉంది?

శ్రీ బి. శ్రీరామమూర్తి:—ఇదివరకు రిపోర్టు టేబిలుపై పెట్టారు. ఆ వివరాలలోనికి నేను పోవడం లేదు. ముందు ఎల్ఎఫ్ ఆడిటు చేయాలి అనుకున్నాము. తిరిగి ఆలోచించి ఎకౌంటెంటు జనరలుకు ఇస్తే బాగుంటుందని

అనుకున్నాము. నిరాకరించింది ఏమీ లేదు. స్పెషల్ టీం ను ఎకౌంటెంటు జనరలు డిప్యూట్ చేసారు. ఒక ఎకౌంట్స్ ఆఫీసరు, ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లను ఇచ్చారు. వారు ఆడిటు చేసారు. ఆ రిపోర్టు కూడా వచ్చింది. దానిపై ఏమి చర్య తీసుకోవాలనేది సమగ్రమైన పరిశీలనలో ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—వేణుగోపాల్ గారు ఆయననుంచి 13 లక్షల రూపాయలు రికవరీకి పెట్టారు. ఎ.జి. ఆడిటు చేయమని నిరాకరించడం యథార్థం.

శ్రీ జె. వెంగళరావు:—ఎ.జి. స్టాఫ్ ఇచ్చారు. ఆడిటు కంప్లీటు చేసి రిపోర్టు ఇచ్చారు. అది ప్రభుత్వం కన్సిడరేషన్‌లో ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వారినే ఆడిటు చేసుకోవాలని ఇద్దరు ముగ్గురు గుమాస్తాలను ఇచ్చారు. ఎ.జి. స్పెషల్ ఆడిటు చేయడం లేదు.

శ్రీ జె. వెంగళరావు:—ఎ.జి. ఆఫీసు వారు వచ్చి ఆడిటు చేసారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఎ.జి. స్పెషల్ ఆడిటు కాదు. ఎ.జి. డిప్యుటేషను మీద కొంతమంది గుమాస్తాలను ఇచ్చారు. దీనిపై సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో నలుగురు కూర్చుని ఆడిటు చేసారు. ఎ.జి. చేత స్పెషల్ ఆడిటు జరిపిస్తామని శాసన సభలో కమిట్ ఐనారు. ఐ.జి. పోలీసునుంచి కూడా రిపోర్టు రాలేదు. సి.బి.ఐ. కు కాని ఎ.సి.బి. కి కాని దీనిని రిఫర్ చేస్తారా? గిఫ్టు గుడ్స్ మిస్‌యూజ్ చేసినట్లు ఉంది.

శ్రీ జె. వెంగళరావు:—పార్లమెంటు సభ్యులైనా శాసన సభ్యులైనా అందరూ లా ముందు ఒకటే. ఎ.జి. స్టాఫ్‌ను పంపుతారు. వారి రిపోర్టు వచ్చింది. అది ప్రభుత్వం పరిశీలనలో ఉంది. తరువాత తీసుకోవలసిన చర్య తీసుకుంటారు.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఆడిటు రిపోర్టు వచ్చిందని మంత్రి గారు చెప్పారు. గతంలో వేణుగోపాల్ గారు ఇచ్చిన రిపోర్టు టేబిలు మీద పెట్టారు. ఆడిటు రిపోర్టులో ఏమైనా లోపాలు పాయింటౌట్ చేసారా? రికవరీలు ఏమైనా రికమెండ్ చేసారా? ఆడిటు రిపోర్టు టేబిలుపై పెడతారా?

శ్రీ జె. వెంగళరావు:—అది ప్రభుత్వం ఎగ్జామినేషన్‌లో ఉంది. ఐతేనే కాని ఏమీ చెప్పడానికి లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ: ఆడిటు రిపోర్టులో రికవరీల గురించి ఏమైనా చెప్పడం జరిగిందా? పొరపాటు ఎకౌంటింగుకు సంబంధించిన రిమార్కులు ఏమైనా ఉన్నావా?

శ్రీ జె. వెంగళరావు:—ఎట్లా చెప్పడం? ప్రభుత్వం కన్సిడరేషన్‌లో ఉంది. ఆదైనా తరువాత డిటైల్స్ వస్తాయి. ఇప్పుడు డిటైల్స్ చెప్పడానికి లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ:—నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

**Sri J. Vengala Rao:**—It is under examination of the Government.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఆయన అట్లా అనలేదు.

శ్రీ జె. వెంగళరావు:—ప్రభుత్వం పరిశీలన ఐన తరువాత డిటైల్స్ చెబుతాము అన్నాను. It is under examination of the Government.

Sri A. Sreeramulu: When the Audit Report has been received and when this so called examination is likely to be completed?

Sri J. Vengala Rao: Audit Report was received on 22- -1976 పి లెనంత తొందరగా ఎగ్జామన్ చేస్తున్నాము.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):—ఆడిటు రిపోర్టువల్ల ఆయన నేరం చేసినట్లు స్థిరపడింది. ప్రభుత్వం పరిశీలిస్తున్నాం అన్నారు. ఈ లోపల ఆ పార్లమెంటు మెంబరు నడుపుతున్న మూడు హాస్టలు ఇన్‌స్టిట్యూషన్స్ రిన్నర లక్షల గ్రాంటు ఇచ్చినట్లు పేపర్లలో వార్తలు వచ్చాయి. అది నిజమేనా?

శ్రీ జె. వెంగళరావు:—వారికి ఇదివరకు రావలసింది రిలీజ్ చేసారు. డిఫెక్ట్స్ ఎక్కడ ఉన్నాయి. It is one of the best managed Hostels in the State in my opinion. ఏమైనా డిఫెక్ట్స్ ఉంటే చర్య తీసుకుంటాము

Sri A. Sreeramulu:—Point of order, Sir. Just now, we are told that there is an audit report and several irregularities were noticed. The Chief Minister just now said that it is the best managed hostel. If this is the conclusion of the Chief Minister, it will prejudice the examination and nothing is going to be taken into consideration by the Government.

శ్రీ జె. వెంగళరావు:— బాగా మేనేజ్ చేస్తున్నారని చెప్పాను. మనం చేసే పనులలో కూడా వంద ఆడిటు అబ్జెక్షన్స్ వస్తాయి. ప్రభుత్వం మేనేజ్ చేసే హాస్టల్సు కంటె ఇది బెస్ట్ మేనేజ్డ్ హాస్టల్ అని ఇప్పుడూ చెబుతున్నాను.

## Central Government aid to develop Tribal areas in the State

384—

*7057 Q.—Smt. J. Eshwari Bai:—Will the Minister for Social Welfare and Technical Education be pleased to state:

whether the State Government have received any indication from the Centre about the huge financial aid for the development of Tribal Areas in Andhra Pradesh along with other States; and if so what is the amount?

Sri B. Srirama Murthy:—The Planning Commission indicated that Rs 5.50 crores of additional central assistance will be available for the development of tribal areas in the State during the Fifth Five Year Plan period.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—ట్రైబల్ డెవలప్‌మెంటు గురించి మన రాష్ట్రంలో ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చివేస్తున్నారు. విశాఖపట్నంలో ఉంటున్న గిరిజన అభివృద్ధి సంస్థను షిఫ్ట్‌చేసి మిగతా జిల్లాలలో పెట్టాలని ఆఫీసర్లు

అంటున్నారు. అది ఎంతవరకు నిజం? విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో మాగ్జిమం ట్రైబల్సు ఉన్నారు కనుక అక్కడనుంచి షిఫ్ట్ కాకుండా అక్కడనే ఉంచి గిరిజనులకు అభివృద్ధి అయే అవకాశం కలిగిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి:—షిఫ్ట్ కాదు. విశాఖపట్నంలోనే ఉంటుంది.

## Sports Complex in Secunderabad

585—

*6216-(X)-Q.—Sri G. V. Anjaneya Sarma (Sathenapalli):—Will the Minister for Tourism be pleased to state:

(a) whether it is a fact that the costly Defence lands on which the former President of India, Sri V. V. Giri laid the foundation stone for a 'Sports Complex' in Secunderabad are threatened to be taken back by the Government of India since no work towards the construction of the complex has taken two years;

(b) whether it is also a fact, while the neighbouring state of Karnataka is granting minimum of 5 lakhs of rupees for each District for providing sports stadia and other facilities the Government of Andhra Pradesh, despite the fact that large sums are allocated for development of backward districts by Government of India have not provided any amounts for the construction of stadia and swimming pools; and whether the Minister will assure the House that he would grant atleast a minimum of Rs. 63 lakhs over a period of 3 years at the rate of Rs. 21 lakhs per year for the development of sports in three regions viz. Andhra, Rayalaseema and Telangana;

(c) what is the amount set apart for the youth Services and Nehru Yuvak Kendras for the year 1975-76; and

(d) whether the programmes of Youth Services as far as they relate to sports are to be operated by the Andhra Pradesh Sports Council to avoid wastage and overlapping by Youth Services?

The Minister for Tourism (Sri Ch. Devananda Rao):—(a) No Sir.

(b) The Secretary, A. P. Sports Council reported that the Karnataka State Government is contributing Rs. 5/- lakhs or 50 % of the cost whichever is less for the construction of a stadium in the District Headquarters and other major towns. In this state according to financial position Government are sanctioning funds for the construction of the Stadia.

(c) (i) For Youth Services, Rs. 5.00 lakhs under 'Plan' and Rs.2. 05 lakhs under 'Non-Plan' have been provided during 1975-76.

(ii) For Nehru Yuvak Kendras the Government of India have provided Rs. 48,000/- to each Nehru Yuvak Kendra during 1975-76.

(d) Sports activities are being undertaken by the A.P. Sports Council and the District Sports Councils only and not by the Youth Services Department.

శ్రీ కె. దామోదరరావు (బుగ్గారం):—గ్రామాలలో డిస్ట్రిక్టు యూత్ కోఆర్డినేటర్ ద్వారా యువజన సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అక్కడ ఉన్న పెద్ద మనుషులు యూత్ ఆర్గనైజేషన్సని పోలీసులచేత హెరాస్ చేయిస్తున్నారు. దానిని నిరోధించమని జిల్లా కో ఆర్డినేటరును అడిగితే ఆయన తన అశక్తతను తెలియపరిచారు. అందుచేత జిల్లా కో ఆర్డినేటరుకి కొన్ని అధికారాలు ఇస్తారా? దానిని అరికడతారా?

9.30 a.m. Sri Ch. Devananda Rao:—We shall look into it.

శ్రీ జి. కోటయ్య (చీరాల):—స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కి కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత? అది ఇంతవరకు నిర్మాణం కాకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ సి. హెచ్. దేవానందరావు:—దానికి యిచ్చిన భూమి 23 ఎకరాలు 1950వ సంవత్సరం నుంచీ కూడా దానిని లీజ్‌కు తీసుకుంటున్నాము. ఇప్పుడు 30 సంవత్సరాలకు లీజుకి తీసుకోవడం జరిగింది. This is at the rate of Rs. 500 per annum. Now the State Government are considering to construct a Stadium and providc other facilities there. Now, we are having correspondance with the Government of India, in this matter.

## Amendments to the Religious and Charitable Endowments Act

486—

*7218. Q.—Sri M. Nagi Reddy (Gurujala):—Will the hon'ble Minister for Endowments be pleased to state:

(a) Whether the Government decided to amend the Religious and Chairtable Endowments Act so that the lands owned by the temples can be distributed to weaker sections and the poor; and

(b) if so, when the act will be amended?

The Minister for Endowments (Sri Sagi Suryanarayana Raju).—(a) & (b) The question of distribution of the temple lands by the Government to weaker sections and the poor does not arise as they are the property of the institutions concerned, but the question as to how the lease of temple lands could be given only to the weaker sections is under consideration of Government.

(ఎ. అండ్ బి.) ప్రభుత్వ దేవాలయ భూమి బలహీన వర్గాలకి పేదవారికి పంపిణీ చేసే ప్రశ్నకు తావులేదు. ఆ భూములు ఆయా సంస్థల ఆస్తులుగా ఉన్నాయి. అయితే దేవాలయ భూములు బలహీన వర్గాలకు ఏ విధంగా కౌలుకి ఇవ్వాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—దేవస్థాన భూములు అన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఏదో ఒక రేటుకి సంవత్సర వాయిదాల పైన భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని

చాలాసార్లు శాసన సభలో వచ్చింది. ప్రభుత్వం దానిపైన కేబినెట్ సబ్ కమిటీని కూడా వేశారు. కాబట్టి ఆ భూములు కౌలు అనే పేరుతో ఇచ్చి ఆదాయం కూడా రాకుండా పోతున్న సందర్భాలు కూడా మొన్న నేను నా ఉపన్యాసంలో చెప్పాను. ఆ కమిటీ రిపోర్టు ఏమి అయింది?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—నాన్ అఫిషియల్ బిల్లులో మాట్లాడినప్పుడు అన్ని విషయాలు చెప్పాను. ముఖ్యమంత్రిగారు కూడా స్పష్టంగా చెప్పారు. నాన్ అఫిషియల్ బిల్లు ఎగ్జామినేషన్ చేస్తున్నారు. బిల్లుని లా డిపార్టుమెంటు పరిశీలిస్తున్నది. ఆర్డినెన్స్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ఈ పరిశీలన ఏ తారీకున ప్రారంభించారు. ఏ తారీకున పూర్తి అవుతుంది?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అది చెప్పడం చాలా కష్టం. లా డిపార్టుమెంటు అందరూ పరిశీలించి చెప్పవలసిన విషయంగాని అది తేలికగా ప్రశ్నలు అడిగినట్లు కాదండి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ఎసంబ్లీలో ఒక ప్రశ్న వేసినప్పుడు చెప్పలేము అనే సమాధానం మంత్రిగారి దగ్గరనుంచి రాకూడదు. ప్రిపేరు అయి వారు సమాధానాలు చెప్పాలి.

శ్రీ నాగిరెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్. మంత్రిగారు ప్రశ్నలు వేసినంత మలభంకాదు అంటున్నారు. అయితే ప్రశ్నలు వేసేవాళ్లం అందరం......

శ్రీ జె. వెంగళరావు:—ఆయన చాలా సదుద్దేశంతో ఉన్నారు. మీరు ప్రశ్నలు వేసి అది పాడు చేయకండి.

## 'Veda Patasala' at Tirupathi.

487—

*7575. Q.—Sri N. Venkatarathnam (Guntur - II). —Will the Minister for Endowments be pleased to state

(a) whether the Tirumala Tirupathi Devasthanam is running a 'Veda Patasala' at Tirupathi.

(b) The Subjects taught and the duration of courses;

(c) whether the admission is restricted to Brahmins only;

(d) The present strength of Patasala and the number of non-Brahmins out of them;

Sri Sagi Suryanarayana Raju. —(a) Yes Sir.

(b) The subjects taught are — (1) Reg Veda, (2) Yajurveda, (3) Sama Veda, (4) Pancharatra Agama, (5) Vaikanasa Agama and (6) Special Sanskrit. The duration of each of the above courses is ten years.

(c) No sir. The admissions are open to all Hindus irrespective of their caste except in respect of learning the 'Divya Prabhaandams'

which is open to only "Upaneetha Sri Vaishnavas" who have undergone the "Panch Samskaras', .

(d) The present strength of the Veda Patasala is 32. Out of them 8 are non-Brahmins.

ఎ. అవునండి,

1. ఋగ్వేదము, 2. యజుర్వేదము, 3. సామవేదము, 4. పాంచరాత్ర ఆగమము, 5. వైఖానస ఆగమము, 6. ప్రత్యేక సంస్కృతము, 7. దివ్య ప్రబంధము. పై కోర్సుల ఒక్కొక్కదాని కాల పరిమితి 10 సంవత్సరములు.

(సి) లేదండి. కులముతో నిమిత్తము లేకుండ హిందూ మతస్తులు అందరు ఈ కోర్సులో చేరవచ్చు. అయితే దివ్య ప్రబంధము అధ్యయనం చేసే వారు మాత్రం పంచ సంస్కారాలు పొందిన ఉపనీత శ్రీవైష్ణవులు అయి ఉండాలి.

(డి) ప్రస్తుతము వేద పాఠశాలలో 32 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 8 మంది బ్రాహ్మణేతరులు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—హిందూ మతస్తులు అయిన ప్రతివారు ఇందులో పాల్గొన వచ్చునని చెబుతూనే ఒక వైపున కేవలం శ్రీవైష్ణవులు మాత్రమే ఒక భాగానికి అర్హులు అని అన్నారు. ఆ శ్రీవైష్ణవులకు ఎందుకు ప్రత్యేకత ఇవ్వవలసి వచ్చింది.

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు:—వేదములో ఉన్న ప్రాధాన్యాన్ని బట్టి ఇవ్వవలసి వచ్చింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—అందుకనే ప్రశ్న వేయవలసి వచ్చింది. వారికి సెపరేటుగా ఎందుకు ఇవ్వవలసి వచ్చింది?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— ప్రత్యేకంగా వారి పద్ధతి ప్రకారం వారికి ఆ అవకాశం ఇచ్చారు. మిగతా వారికి ఇవ్వలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—సంస్కృతం బ్రాహ్మణులే చదువుకున్నారు కాబట్టి బ్రాహ్మణులకే ఇవ్వాలి అనడం ఎంతసమంజసంగా ఉంటుందో ఇది అట్లాగే ఉంటుంది. ఇప్పుడు అందరిని ఏకము చేయడానికి మనం ప్రయత్నం చేస్తున్నాము కనుక ఇప్పటికైనా తీసివేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— భోజనాలు కలిసే చేస్తున్నారు. అంతా ఒకచోటే చదువుకుంటున్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—సమాధానాలు అంత సులువుగా చెప్పేస్తుంటే మేము ప్రశ్న వేసే అవసరం ఉండదు. చదువుకోవడంలో డిస్టింక్షన్ ఎందుకు పెట్టారు అంటే భోజనం కలిసి చేస్తున్నారు అంటారు. అడిగిన ప్రశ్న వేరు. చెప్పిన సమాధానం వేరు. వ్యత్యాసమున్నట్లయితే ఇప్పటికైనా తీసివేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—పంచ సంస్కారములు ఆచరించిన ఉపనీత శ్రీవైష్ణవులు మాత్రమే దివ్య ప్రబంధములు అధ్యయనానికి అర్హులు. అయితే వేద పాఠశాలకు ప్రవేశం అన్ని కులాలవారికి లభించ చేసినప్పటికి బ్రాహ్మణేతర

విద్యార్థులు ప్రత్యేక సంస్కృత కోర్సులో మాత్రమే ప్రవేశము కోరుతున్నారు. హాస్టలులో అన్ని కులాల వారిని చేర్చుకొని ఉచితభోజన వసతి సౌకర్యాలు కల్పింప బడ్డాయి. విద్యార్థులందరు కలసి మెలసి ఉంటూ ఒకే పంక్తిలో భోజనాలు చేస్తున్నారు.

మిష్టర్ స్పీకర్:—వారు అడిగిన ప్రశ్న అది కాదు. దానికి మాత్రం ప్రత్యేకంగా ఎందుకు ఇచ్చారు అది తీసివేయడానికి వీలు లేదా అని.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అది తీసివేయడానికి వీలు లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—కారణం చెప్పలేకుండా ఉన్నారు.

శ్రీ సి. హెచ్. పరసురామనాయుడు:—విద్యాబోధనా కార్యక్రమా లలో ఇది ఒక భాగమై వుంది. అడ్మిషన్ నిమిత్తం ఎటువంటి డిస్క్రిమినేషను వుండడానికి రాజ్యాంగ రీత్యా లేదు. ఎప్పుడో పూర్వకాలములో బ్రాహ్మణుడు, బ్రాహ్మణేతరుడు వుండేవారు. ఇప్పుడు శ్రీవైష్ణవులని, హరిజనులని, మరొకరు అని చెప్పేదానికి లీగల్, మరియు స్టేటు శాంక్షన్ వుండడానికి అవకాశము లేదు మంత్రిగారికి తెలియక పోతే ముఖ్యమంత్రిగారి ఎదుట అయినా పెట్టి సెక్యులర్ స్టేటు దృష్ట్యా పునః పరిశీలించడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—ఉపనీత, వైష్ణవులు అని వుంది. హిందూ మతమంతా ఒకటే కదా, వారు ఎందుకు ఉపనయనము చేసుకొనలేము అంటే దానికి నేను ఏమి చెప్పను ? వేదము, సంస్కృతము దాని పద్ధతులు వేరు, దీని పద్ధతులు వేరు. దాన్ని గురించి గౌరవ సభ్యులు ఆలోచించాలి.

శ్రీ కె. రామనాథం (ముదినెపల్లి) :—హరిజనుల దేవాలయ ప్రవేశానికి కూడా లోగడ ఇటువంటిదే చెప్పారు. వారు సంస్కృతము వింటేనే అపరాధం. సీసం కరిగించి చెవులలో పోయాలని అన్నారు. దేవాలయ ప్రవేశానికి చదువు కోడానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ వుండకూడదు. అందువల్ల పూర్తిగా ఆలోచించి వున్న రెస్ట్రిక్షన్స్‌ని తీసివేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు:—ఈ రోజులలో అటువంటి రెస్ట్రిక్షన్స్ వుండ వలసిన అవసరం లేదు. పరిశీలన చేస్తాము.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—మంత్రిగారు 3 వేదాల గురించే చెప్పారు. 4 వ వేదము చెప్పడం లేదా ? శ్రీవైష్ణవులుగా కన్వర్టు చేయడానికి ఏమైనా నిషేధము వుందా ? ఎవరైనా కన్వర్టు కాదలచుకొంటే కావచ్చునా ?

శ్రీ జె. వెంగళరావు :—ఎవరు పంగనామాలు పెట్టుకుంటే వారు శ్రీవైష్ణవులు కావచ్చు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—4వ వేదము పఠింపు అయిపోయింది. గుజరాతులో వుంటే కొంత డబ్బు యిచ్చి అక్కడ చదివిస్తున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—వెంటనే పరిశీలన చేస్తామని ముఖ్య మంత్రి గారు చెప్పారు. సంతోషము. దాని నిమిత్తము ఒక ఆర్డినెన్సును జారీ చేయడంకాని, చట్టానికి సవరణ తేవడము కాని చేస్తారా ? వేద పఠనము చేసిన

వారికి ఏ విధమైన ఆర్థిక సహాయము లభించడం లేదు. వేద పఠనము చేసినవారికి ఉపాధి కల్పించేదానికి ఆలోచిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—అటువంటిది ఏమీ లేదు. ముక్తి కలగడానికి వేదపఠనము చేశారు. అది మరచిపోకుండా తండ్రి కొడుకుకు వేదము చెబుతూ వుంటే అటువంటివారికి నెలకు 100 రూపాయలు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇస్తున్నాము. ఈ కాలములో మిగతా కులాలవారు చదువుకొనకూడదనే నిబంధనకు నేను వ్యతిరేకిని. అవసరమైతే చట్టానికి సవరణ తీసుకువస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ:—పంచ సంస్కారాలు అన్నారు. అవి ఏమిటో చెబుతారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—ఉపనయనము అయినపుడు పంచ సంస్కారాలు చేస్తారు. పంచ శిఖలు పెడతారు. వారికి తెలియదు. తెలియని వారు అడిగితే ఏమి చెప్పాలి.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Loans given to Southern Movietone Film Studio

585—A.

S. N. Q. No. 7737—I. Sri Syed Hasan (Charminar) :—Will the Minister for Finance be plased to state:—(a) whether it is a fact that Southern Movietone Flim Studios were sometime back advanced large amounts towards loans;

(b) if so, the extent of amount realised and due still left to be realised;

(c) whether it is also a fact that the Government, had taken a decision to advance a further loan of over Ten (10) lakhs of rupees to the said studios; and

(d) if so, the special reasons there of?

Sri P. Rangareddy ;—(a) Yes Sir. An amount of Rs. 2.50 lakhs (Rupees two lakhs fifty thousands only) was sanctioned during the year 1969.

(b) The entire principal amount and interest thereon is still due from the Management of the Flim Studio.

(c) No,

(d) Does dot arise.

### Representation of the A. P. Union of Working Journalists

585—B

S.N.Q. No. 7738—N Sri A. Sreeramulu (Eluru):—Will the Hon'ble Minister for Finance be pleased to state:

(a) Whether the Andhra Pradesh Union of working Journalists sent a representation to the Govecnament on 4th November, 1975 in regard to certain difficulties being experienced by an English Weekly from Hyderabad City;

(b) if so, the contents of the representation ; and

(c) the action taken by the Government on the representation

Sri P. Ranga Reddy :—(a) Yes; Sir.

(b) The representation is that the censoring authorities in the State have not permitted the publication of certain items in the English weekly 'Anti Corruption' that the censorship in Andhra Pradesh in general has been against the spirit of the guidelines issued by the Chief Censor of the Government of India and is against the assurance given by Mr. D Penha to the Indian Federation of working journalists at Hyderabad in September last and requested the Government to see that some enlightened approach is made by the censoring authorities in the State at various levels.

(c) the representation is under examination.

Sri A. Sreeramulu :—Sir, according to the guide-lines given by Government of India an item which is likely to create dis-affection against the Government an item which is likely to instigate people to violence, etc. should not be allowed to be published. This is the essence of the Censor regulations. There is a representation by the Working Journalists in this regard. An item on the Dowry system which item was complimented by the Punjab Government was curiously enough consored here. When such items are already published in other papers and complimented by other Governments why here, there is censor on such particular articles ?

శ్రీ పి. రంగారెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవము. ఇది వరకే విడుదల అయి కొన్ని పత్రికలలో వచ్చినవనే విషయము, ఇక్కడ ఎందుకు ప్రత్యేకముగా సెన్సార్ చేశారనే విషయము వారు అడిగారు. The Representation ~~is~~ under examination. It is under careful scrutiny. What the Working Journalists wanted was that the Government here-after should see that some enlightened approach is made by the Censor authorities in the State at various levels. To that extent, I have given sufficiant instructions to see that sufficient care is taken in censoring these items.

Censoring is a very delicate thing. I do agree that it should be very carefully looked into. At this stage I can quote one instance which was represented in this Representation—"Ditch battle between two ministers—Kurukshetra in Visakhapatnam". This item comes to the Censor Office.

కురుక్షేత్రము అన్నారు, విశాఖపట్టణము అన్నారు. ఇది చూసేటప్పటికి అతనికి నిజంగా చెమట పట్టినది. కురుక్షేత్రము ఏమిటి, విశాఖపట్టణంలో ఇద్దరు మంత్రిలలో ఎవరు ధర్మరాజు, ఎవరు దుర్యోధనుడు, ఎవరు శ్రీకృష్ణుడు. అక్కడ ఏమైనా ద్రౌపది వున్నారా ? ఇవన్నీ చూపితే నాకే చెమట పట్టినది. కొంత జాగ్రత్తగా చూసి చేయవలసివుంటుంది. ఒక్కొక్కపుడు కాస్త పరిమితి

దాచే సందర్భము కలిగితే కలుగవచ్చు. వాటన్నింటిని జాగ్రత్తగా పరిశీలన చేసి నిర్వహిస్తామనే మాటను గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

Sri A. Sriramulu:—Hon'ble Minister is referring to the word Kurukshetra. Ordinarily it is being used when there is a fight going on between two parties. When the examination will be over?

Sri P. Ranga Reddy:—It will be done.

*Sri Syed Hasan;—Till such time, the representation is finalised, will the Government adopt a policy or issue instructions that those Government advertisements should not be stopped in the weekly?

Sri P. Ranga Reddy;—The first thing is whether the advertisements have to be stopped. If it is being done exclusively on this, I will look into this. But if there are other matters which made the Information Deparment to stop the advertisements, that is a matter which have to be seperately looked into.

Eviction of Yenadies from the Forest Banjara Lands.

585—

S. N. Q. No. 7737—0 Sarvasri M. Nagi Reddy, Vanka Sathynarayana, B. Rama Sarma:—Will the Minister for Forests be pleased to state:—(a) whether it is a fact that 52 families of yanadies (Scheduled Tribes) have constructed their huts long back in the forest banjar land of Pinnelli reserve forests of Palnad Taluk, Guntur District and residing there;

(b) whether it is also a fact that the District Forest Officer. Guntur issued eviction orders and is trying to evict them forcibly and destroyed their huts;

(c) whether the Government are in receipt of a petition from the said huts-dwellers along with the covering letter of the local M.L.A. Sri M. Nagi Reddy, requesting to stay the operation of the eviction orders and grant pattas; and

(d) if so, the action taken by the Government in the matter?

The Minister for Forests (Sri Mohd. Ibrahim Ali Ansari) :—
(a) Yes, Sir.

(b) Yes Sir. The Forest Range Officer, Sattenapalli has initiated proceedings for eviction of encrochers under the provisions of the Andhra Pradesh Forest Act, 1967. The eviction notices dated 24-2-1976 issued by the Forest Range Officer, Sattenapalli under section 20 (3) of the Andhra Pradesh Forest Act, 1967 were served on the encroachers on 27-2-76. They are given time to vacate the site by 10-3-1976. An apportunity is also given to them to make any representation against the proposed eviction.

(c) Yes Sir,

(d) The representation is under examination by Government. In the meanwhile, orders were issued to stay the eviction proceedings initiated against the persons.

Sri M. Nagi Reddy:—Mr. Speaker Sir, on my representation the Goveenment has issued stay orders 4 or 5 days back saying that the Eviction Orders have been stayed for 3 months only. They are Girijanas. They did not have house-sites. So they have constructed dwelling huts in the forest area and they are residing there. Therefore may I request the Hon'ble Minister to de-forest that area in which this girijans have constructed their dwelling houses on an area of 5 to 10 acres. Either this should be done or the Government should wait till the Social Welfare Department handed over to them an alternative site. So the Hon'ble Minister for Forests be pleased to stay the orders till alternative site is allotted to the Girijans by the Social Welfare Department or the site in which they have constructed their dwelling houses may be de-forested because they have already given that land.

Sri Md. Ibrahim Ali Ansari :—I have already submitted that orders have been issued.

Sri M. Nagi Reddy:—Orders are only for 3 months. I have got copy of it. The Social Welfare Department may not be in a position to allot house-sites for them. But the Government is saying that Trible people and Harijans should be given prority in alloting house-sites. So whether the Government is prepared to de-forest that area after perusing the matter, or in the alternative instruct the Forest Department to wait till alternatives sites are granted by the Social Welfare Department ?

Sri Md. Ibrahim Ali Ansari:—Simply because they are landless, there is no reason why the Forest Land should be allotted to them. We are examining. If it is possible certantly we till try to adopt.

Sri M. Nagi Reddy:—Till it is examined finally, will the Government be pleased to stay the evication orders?

Sri Md· Ibrahim Ali Ansari:— We will review the whole position after 3 months.

شری رجب علی (کھمم)- یہ حکم التواء آپ جب جاری کئے ھین تو مدت تعین کرنے مین ذرا بے ایمانی ھے - کوئی معنی نہین رکھتا - اگر آپ تحقیقات کرنے تک حکم التواء ملتوی رکھین تو بعد مین برخواست کرنے کا آپکو اختیار ھے - اسکی وجہ سے کافی نقصانات ھو رھے ھین - اس بارے مین آپ جانچ پڑتال کریں اور اس سلسلہ مین کوئی حل تلاش کریں- یہ مسلہ پورے ریاست میں ھے- یہ مکانات اس طرح بنانا اور اسطرح تخلیہ کرنے کا حکم صادر فرمانا اور اب ۱۹۶۴

ک محدود رکھنا اور ان تمام باتوں کی چھان بین کیلئے آپ ذرا غور کرنا چاھئے۔
ک ایم ایل اے کی مداخلت کے بعد ساتھ ھی حکم التواء جاری کیا جانا کس
د تک بے غرضانہ ثابت کیا جا سکتا ھے۔ اسکی کوئی بازگشت بھی نہیں۔

Sri Md. Ibrahim Ali Ansari:— Sir, some encroachers were prosecuted by the Court of Law. Inspite of the court's decision, they are still continuing there. On the representation of the Hon'ble member, we have stayed orders for 3 months. 3 months. time is quite sufficient for them to find out an alternative site. As I have already submitted, they are not able to find out alternative house site, then we will examine.

శ్రీ బి. రామశర్మ:— 20 పాయింట్స్ ప్రోగ్రాం క్రింద భూములు లేని వారికి గవర్నమెంటు భూములు ఇస్తున్నది. ఇలాంటి సమయంలో చెట్లు లేని అడవిలో గుడిసెలు వేసుకొని వుంటున్నవారికి పునరావాస సౌకర్యం కలుగ చేయకుండా గుడిసెలు తీవేసియకుండా చూస్తారా?

శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి:— 20 పాయింట్స్ ప్రోగ్రాంలో ఫారెస్టు భూములు ఇవ్వాలని లేదు.

### Misappropriation of Money by the President of Multipurpose Co-operative Credit Society of Nandanam Village.

S.N.Q. No. 7737-D: Sarvasri B. Ramasarma, M. Nagi Reddy and V. Srikrishna:—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that Sri M. Lakshminarayana the President of Multi-purpose Co-operative Credit Society of Nandanam village, Bhuvanagiri taluk, Nalgonda district collected five thousands of rupees from the society members during 1975 and misappropriated the same;

(b) whether the officials of Co-operative Department in Bhuvanagir taluk examined the matter and reported the same to the Divisional Co-operative Officer, Bhuvanagiri;

(c) whether the Divisional Co-operative Officer took over the records of the said society and started enquiry under the provisions of section 51;

(d) whether it is a fact that higher officials are compelling their subordinate officials to dismiss this case;

(e) whether Sri M. Laxminarayana who embezzled the people's money, has been appointed as the Chairman of the Co-operative Marketing Society, Bhuvanagiri taluk; and

(f) whether it is also a fact that the said individual was caught and arrested by the police when he was blackmarketing fertilisers during 1974?

Sri Ch. Venkata Rao:—(a) There is a suspected case of misappropriation of funds in Multipurpose Co-operative Society, Nandanam. An enquiry under section 51 of the Andhra Pradesh Co-operative Societies Act 7 of 1964 has been ordered and the same is in progress. Only on receipt of enquiry report the actual position will be known.

(b) Yes. The Taluk Co-operative Officer, Bhongir has examined the matter and submitted a preliminary report, on the basis of which the Divisional Co-operative Officer, Bhongir ordered the statutory enquiry.

(c) Yes. The Cash Book of the Society together with other records were seized. An enquiry under section 51 of the Andhra Pradesh Co-operative Societies Act was ordered into the constitution, working management and financial condition of the Multipurpose Co-operative, Society Nandanam.

(d) No, Sir.

(e) Yes. He has been appointed as Chairman of Co-operative Marketing Society, Bhongir under section 32 (7) (a) of the Andhra 10.00 a.m
Pradesh Co-operative Societies Act VII of 1964.

(f) No such information is available. He was not connected with the Co-operative Marketing Society, earlier.

శ్రీ బి. రామశర్మ:—అధ్యక్షా, లక్ష్మినారాయణ నందనము సహకార సంఘమునకు అధ్యక్షుడుగా ఉండి డబ్బు కాజేసిన సందర్భములో డిప్యూటీ రిజిష్ట్రారు వెళ్ళి రికార్డులు అన్ని స్వాధీనము చేసుకొని ఎంక్వయిరీ ప్రారంభించారన్న విషయము మంత్రిగారు చెబు న్నరు. ఈ ఎంక్వయిరీలో వారి రిపోర్టు ప్రకారంగా గాఎంత డబ్బు మిస్ అప్రోప్రియేషన్ చేయడము జరిగింది? తరువాత యీయన అక్కడ సహకారసంఘానికి అధ్యక్షుడే కాకుండా పాలసరఫరా సంఘానికి కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘమునకు మరి అన్నింటిని మించి తాలుకా కోఆపరేటివ్ సంఘానికి కూడా బాకీ ఉండి డిఫాల్టర్ గా ఉన్న సందర్భములో వీరికి తాలుకా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి అధ్యక్షుడుగా నామినేట్ చేసే అవకాశము సహకార సంఘముల చట్టములో ఉందా? మరి అలాంటప్పుడు యీ మిస్ అప్రోప్రియేషన్ చేసిన ఆసామిని ప్రమోషన్ యిచ్చి మరల తాలూకా కోఆపరేటివ్ సంఘములో అధ్యక్షుడుగా నామినేట్ చేస్తే ప్రజల ధనమును మరల దుర్వినియోగము చేసే అవకాశము ఉన్నది కదా? కాబట్టి దాని విషయము పునః పరిశీలన చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ సి హెచ్. వెంకటరావు:—గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు 300 రూపాయలు డిఫాల్టర్ అన్న విషయములో మాదగ్గర ఇన్ఫర్మేషన్ లేదు. అది కాకుండా యీ ప్రశ్నకు ఆ విషయమునకు ఏమీ సంబంధములేదు. రిజిష్ట్రారుగారు వారిని ఎలిజిబిలిటీ ఉందని తాలూకా కోఆపరేటివ్ సొసైటీకి నామినేట్ చేయడము జరిగింది. నందనంసహకార సంఘములోఏమయినా డిఫాల్టర్ గా ఉంటే అవన్నీ కూడా విచారించడము జరుగుతోంది.

Only after the reciept of enquiry report, action will be taken.

శ్రీ బి. నాగిరెడ్డి—ఇప్పుడు మంత్రిగారు ఎ.బి.సి. లకు సమాధానము చెబుతూ అతను అప్రాప్రియేషన్ చేసాడు. చేసినట్లు ప్రియిమా ఫేసీ కేసు ఉన్నది. రికార్డులు అన్ని కూడా సీజ్ చేసాము అన్నారు. ప్రియిమా ఫేసీ కేసు ఉన్న తరువాత అన్ని రికార్డులను సీజ్ చేయడము జరిగింది. అవన్నీ కూడా విచారణలో ఉన్నవి. ఒక సారి విచారణలో ఉన్న తరువాత ఎంక్వయిరీ పెండింగులో ఉన్న తరువాత రిజిష్ట్రారు యీ లక్ష్మీనారాయణను ప్రిసిడెంటు చేయడము అనేది సరయినటువంటి పనా? ఇప్పుడయినా ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని యీ విచారణ అయ్యేంతవరకూనయినా అతనిని చైర్ మెన్‌షిప్ నుంచి తొలగించడానికి చూస్తారా?

శ్రీ సి హెచ్. వెంకటరావు:—లేదండి. ఈ ఎంక్వయిరీ ముందుగా నేనవంబరులో చేసారు. ఎంక్వరీ రిపోర్టు డిశంబరులో వస్తే నామినేషన్ నవంబరులో చేయడము జరిగింది.

శ్రీ బి. నాగిరెడ్డి:—అంతకుముందే నామినేట్ చేసినప్పటికి ప్రభుత్వానికి రిపోర్టులు అందినవా? లేవా?

శ్రీ సి హెచ్. వెంకటార్రావు:—అందలేదండి.

Non occupation of the Houses constructed for Harijans.

585—E

S.N.Q. No. 7736-Y : Sri A. Sriramnlu:—Will the Minister for Social Welfare and Technical Education be pleased to state:

(a) whether it is a fact that most of the houses constructed for Harijans remain unoccupied;

(b) if so, whether any attempt has been made to ascertain the real reasons for this;

(c) whether it is true that he said at Kurnool on 29-2-1976 inauguarating the Harijan Welfare Conference that if all the houses are not got occupied within a couple of months the concerned officers would be punished; and

(d) if so, how officials can be held responsible for the unwillingnes of the Harijans to occupy the houses built for them?

The Minister for Social Welfare (Sri B. Sriramamurthy):—(a) No Sir.

(b) Does not arise.

(c) Yes sir. Action necessary will be considered against persons concerned in case steps are not taken to allot and ensure occupation of houses.

(d) All the circumstances will be considered before fixing responsibility.

Sri A. Sriramulu:—It is amusing that the Hon'ble Minister should think of taking action against the Officers when the Harijans did not occupy the Houses. We can take the horse to the pond, but is it possible to make the horse to drink water? How are the Officials responsible if the Harijans refused to occupy the Houses?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అద్యక్షా హరిజనులకు ఇళ్లు అవసరము లేదు అనుకోవడములేదు. వాళ్లకు కావలసిన చోట ఇళ్లు కట్టకతే దానికి కారణము ఏమిటో ఉంటుంది. ఈ హరిజనులు ఇళ్లు నిరాకరించడానికి బలవత్తరమైన కారణము ఉంటుంది. దాని వి యములో బాధ్యతతో నిర్ణయం చేయవలసి ఉంటుంది. తరువాత చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

Sri A. Sriramulu:—I did not get the answer. Perhaps the houses have been constructed 3 or 4 miles away from town or the houses are not suitable for occupation; or they may be about to collapse. And for all those reasons, If the harijans are unwilling to occupy those houses, how are the officials responsible for that? how does the Minister take action against the officials?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అదే మనవి చేస్తున్నాను. ఈ గిరిజనులు నివసించడానికి అంతదూరములో యీ ఇళ్లు ఎందుకు కట్టారో చూడాలి. ఈ గిరిజనులు యీ ఇళ్లలో ఎందుకు చేరేందుకు నిరాకరిస్తున్నారో కూడా పరిశీలించాలి, అవన్నీ ఆలోచన చేసిన తరువాత గోళ్లు గిల్లుకుంటూ కూర్చోకుండా వీలైనంత త్వరలో చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

Salaries to the Staff of the Taken over Gosha Hospital, Venkatagiri
(S.N.Q. postponed from 12-3-76 for further Supplementaries.)

465-A.

S-N-Q-No. 7732-U. Sri O. Venkatasubbiah, (Venkatagiri):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) Whether it is a fact that the Gosha Hospital at Venkatagiri was taken over by the Government on 3-5-66 absorbing the staff;

(b) Whether it is also a fact that the salaries of the whole staff including Sweepers, Scavengers and Dhobi were paid on par with staff of Government Hospitals upto 1968;

(c) Whether it is also a fact that the Director, Medical and Health Services ordered that the salaries of Sweepers, Scavengers and Dhobi should be paid from contingencies and not as regular employees and

(d) it so, the reasons therefor and whether they will be paid salaries as regular employees as hither to?

Sri K. Rajamallu:—(a) The Gosha Hospital, Venkatagiri has been taken over by Government with the condition that if they the existing staff will be absorbed fulfill the rules of recruitment for similar Posts.

(b) The employees are being paid salaries on par with the Government scales from 3-5-1966 onwards i.e., ever since the Hospital was taken over by the Govt. They are being paid Government scale not only upto 1968 but also afterwards.

(c) As per G.O. Ms. No. 2335, Health, dated 19-10-1966 the scavengers, Dhobies and Sweepers shall be paid from contingincies and accordingly they are being paid.

(d) Does not arise.

శ్రీ ఓ. వెంకట సుబ్బయ్య :—అధ్యక్షా, యిపుడు 1966 వ సంవత్సరము 2335 జి. ఓ. ప్రకారము ధోభీలకు కంటిజట్సీ ఫండ్ నుంచి జీతములు యిచ్చినట్లు చెప్పినారు. ధోబీస్‌తో పాటు స్వీపర్స్‌కు కూడా రెగ్యులర్ సాలరీస్ కాకుండా కంటెన్‌జన్సీ ఫండ్‌నుంచి జీతములు యిచ్చినాము అంటున్నారు. వీరికి కంటెన్ జన్సీస్ ఫండ్ నుంచి జీతములు యివ్వవలసిన కారణాలు ఏమిటి?

Sri A. Sriramulu:—These are all permanent posts and not temporary posts. If the posts are permanent, when the work is permanent, why the Government should not immediately declare these posts as permanent posts and remove them from the contingency? What is the difficulty?

*Sri K. Rajamallu:—That is true, I will examine this question When the people are working for a long time, there is no point in continuing them as contingency staff. The question is under consideration. We will take a decision and implement it.

## MATTERS UNDER RULE 329

### re : (1) CURRENT SUPPLY IN DEVARAKONDA TALUK

శ్రీ బి. రామ శర్మ (దేవరకొండ):—అధ్యక్షా, యీ మధ్యన మార్చి 1వ తేదీనుంచి యీ కరెంటు సక్రమముగా రాక దేవరకొండ తాలూకా మల్లెపల్లి సబ్ స్టేషన్ క్రింద ఉన్న యీ పడమటపల్లిలో 8 మోటార్లు, భవనపల్లి, గన్నేరు పల్లిలో 2 మోటార్లు, తూర్పుపల్లిలో 2 మోటార్లు పోతునూరులో 2 మోటార్లు కలవకుర్తి స్టేషనులో ఉన్నటువంటి కపుతలాపురంలో 4 మోటార్లు యీ విధముగా మోటార్లు కాలిపోయిన సందర్భములో రైతాంగము 300 రూపాయలు చొప్పున మోటార్లు రిపైర్ చేసుకొనడానికి ఖర్చు పెట్టవలసివస్తుందని మినిష్టరుగారు సక్రమంగా కరెంటు సరఫరా చేసామని అంటున్నారు. వచ్చే కరెంటు రాత్రిపూట ఎపుడు వచ్చి పోతుందో కూడ తెలియదు. కరెంటు యిక రాదనే భయముతో యీ రైతులు యీ కరెంటు వచ్చి రావడంతోనే అన్ని మోటార్లు ఆన్ చేసేసరికి వోల్టేజ్ సరిగా రాకా మోటారులు కాలిపోవడము జరుగుతోంది. అందువల్ల రైతాంగముకు ఒక వైపు పండించిన పంట పండకుండా వేసిన పైరుకూ సక్రమంగా నీరు పారక పంట నష్టపడుతున్నారు. ఒక పడమట పల్లిలో 130 ఎకరాలు సాగయితే 50 ఎకరాల వరకు నేడు పంట పాడయిపోయింది. ఈ విధముగా రైతులు అనేక నష్టములు పడుతున్నారు. అదికాకుండా యీ విధముగా రోజుకు ఒకసారి, రెండుసార్లు మోటార్లు కాలిపోయె పరిస్థితిలో యీ మంచి పంట సమయములో యీ ఆఖరి ప్లాను సమయములో పంట మంచి పొట్ల ముగ్గుకు వచ్చిన,తరుణ

ములో యీ విధముగా కరెంటు ఫెయిల్యూర్ అయితే పంట దెబ్బతింటుంది. ఈ విధముగా మోటార్లు కాలిపోయి డబ్బు నష్టపడవలసి వస్తున్నది కాబట్టి యీ వ్యవసాయదారులకు యిబ్బందులు కలుగకుండా సక్రమముగా కరెంటు మళ్లించవల్లి, కలవకుర్తి పీడరు క్రింద సక్రమముగా రైతాంగానికి అందజేయుటానికి గవర్నమెంటు పూనుకుంటుందా? అట్లాగే కలవకుర్తి స్టేషన్ క్రింద ఉన్నటువంటి ఫీడర్లు బాగుచేయించాలని రైతాంగానికి ఎటువంటి యిబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతున్నాను.

The Minister For Power (Sri G. Rajaram) :— Mr. Speaker, Sir: Due to rapid development of load in Devarkonda taluk the demands in this area have gone up very steeply. There is drop in voltage when agricultural loads simultaneously start functioning. Permanet improvement works as noted below have been aporoved for being taken up for execution:

1. 33 K.V. line from Nalgonda to K Mallepalli,
2. Erection of 33 K.V. and 50 M V.A. Booster at Kalvakurthi, 10·10 a.m.
3. Erection of 11 K.V.A. Plus 1.5 M.V.A. Booster at Kotha Mallepalli. With the above arrangements the condition of supply will be better in this area. In the mean while supply to agricultural loads is being maintained by roastering.

(శ్రీ) బి. రామశర్మ :—అధ్యక్షా, యీ మోటార్లు కాలిపోయిన విషయము మంత్రిగారికి తెలుసా?

(శ్రీ) జి. రాజారామ్ :—కాలిపోయిన విషయము వాస్తవమే. కాని అకస్మాత్తుగా యీ సబ్ స్టేషన్లో లోడు ఎక్కువ కావడము మూలముగా యీ మోటార్లు కాలిపోయాయి. దానికి క్రమముగా సిస్టమ్ ఇంప్రూవ్‌మెంటు లేక కాలిపోయాయి. అందువల్ల యీ లోడు ఇంప్రూవ్‌మెంటు యీ మూడు కార్యక్రమాలు తీసుకున్నాము కనుక ఇవి పూర్తి అయిన తరువాత అంతా సక్రమంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ సిస్టిమ్ ఇంప్రూవ్‌మెంటును పూర్తి చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము.

(శ్రీ) బి. రామశర్మ :—ఈ పంటకు నష్టము రాకుండా ఏమి చేస్తున్నారు. ఇప్పటినుంచి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

(శ్రీ) జి. రాజారామ్ :—అందుకొరకే స్టేగరింగ్ ద్వారా మేము మోటార్లు నడిపించుకోమని చెప్పి ఉన్నాము. అట్లాగే ఏర్పాటు చేస్తాము.

**(2) Trouble in the working of a Boiler at Nellore Thermal station.**

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, నెల్లూరు థర్మల్ పవర్ స్టేషనులో పెద్ద బాయిలర్లు పగిలిపోయినందువల్ల ఉత్పాదన శక్తి తగ్గిపోయినది, వచ్చేది వేసవి కాలము కాబట్టి నెల్లూరు జిల్లా రైతాంగానికే కాకుండా [illegible] వారికి ఇబ్బంది కలిగే ప్రమాదం ఉన్నది. [illegible] తీసుకుంటున్నారు అనేదానిని ప్రకటన చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

Sri G. Rajaram :—Mr. Speaker, Sir. There are two boilers of equal capacity feeding 30 M.W. unit at Nellore Thermal station. On 10-3-1976, there was system disturbance at 14-10 hours and the Nellore Thermal Unit has tripped due to the same. The unit was brought back into service at 16.35 hours and the load of 30 M. W. picked up on the unit at 18-35 hours. One of the boilers had to be shut down due to troubles developed unexpectedly at 23-45 hours on 10-3-1976. Such troubles are not unusual in the operation of boilers burning low grade coal. After carrying out rectification work by working round the clock, the boiler was flashed on 18-3-1976 at 11-50 hours and the load was gradually, raised to 30 M. W. by 14-30 hours on 20-3-1976. The present load of the unit is 30 M.W. and both the boilers are working satisfactorily giving the fullest output of 30 M.W. at present.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

### re:—Contamination of Hussain Sagar Tank and consequent effect on the fish etc.

*The Minister for Municpal Administration (Sri Ch. Subbarayudu):— It is a fact certain effluents from the Industrial Area are entering the Hussain Sagar Tank through a feeding channel called the "Kuketpalli Nala". In addition to this some industrial effluents are being carried away by a sewer line calls "K" main. As the "K" main gets overloaded the excess effluents overflow into the Hussiansagar tank through Kukatpalli Nala.

2. During 1974-75, a survey was conducted by the Pollution Survey Division. They have suggested certain remedial measures which includes the duplication of "K" Main and treatment of the effluents at the Fathehnagar area.

3. Regarding the water Hyacinth, the growth is becoming unlimited causing the mosquito nuisance, since the plants give facility for the mosqutoes to hide and breed. During 1974-75, the Municipal Corporation of Hyderabad has spent a sum of Rs. 98,000/- by way of employing labour to remove the plants and it has been done. But the growth of the plants is so fast that unless there is maintenance gangs, it will not be possible to stop it. During 1975-76, the Water Works Department spent a sum of Rs. 30,000/- for the removal of water Hyacinth and the visible part of the Lake was cleared by the end of December, 1975,

4. The foul smell from the tank is not a problem and it is not possible to cause any ill-health on account of smell. Occasionally, due to the inter-action of some Chemicals and the drain, the effluent may give rise to a little smell. But considering the vastness and the open area at present it is not a problem of health from that angle.

5. As matter stands now, there is no apprecisable reduction in the yield of fish from this tank. But sometimes in summer, due to reduction of water in the lake and consequential rise in the concentrtion of the pollutants, there are occasional reports of fish moratality.

6. The matter will, however be got examined by the Pollution Board.

The Pollution division has suggested both temporary measures immediately as well as long standing measures. That is being examined. We are trying to solve this problem.

Sri N. Lakshminarayana (Maharanigunj):— The hon. Minister has just explained the position about the problem of the Hussainsagar water portion. This tank was once a beauty spot for the cities of Hyderabad and Secunderabad and now it has become a dirty spot due to pollution. The weed has completely covered the tank and frequently some temporary measures are being taken by the corporation. That won't serve the purpose. Even to mosquito nuisance due to this weed, I would like to know from the hon. Minister wheather any efforts for permnent solution for weeding out this weed and also the pollution to be stopped are being made so that the beauty spot can be retained because in the evenings people go there. Some time back a Committee was constituted for the beautification of Hussainsagar tank. The hon. Minister has not mentioned as to what efforts that Committee has made and with in how much time this will be completed.

Sri Ch. Subbarayudu: —As I said, the Pollution Division have suggested some temporary measures as well as long range measures. Recently we have constituted a Prevention of Pollution Board. They have suggested cerlain measures. If you permit me I will tell you.

Mr. Speaker: —Not necessary.

Sri Ch. Subbarayudu: —So far as beautification is concerned, it is all together different. Developing the National Park, the Patigadda area etc. are there. On that side also we are taking measures to accelerate.

శ్రీ వై. సత్యనారాయణ (కామారెడ్డి) :—అధ్యక్షా, హుస్సేన్ సాగర్ టాంకు లోపల యీ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీయొక్క వాటర్ తోను, గుర్రపు డెక్క ఎక్కువ ఉత్పత్తి కావడము వల్ల చాలా అనారోగ్యకరమగు పరిస్థితులు ఏర్పడి ప్రజల ఆరోగ్యమునకు భంగము కలుగుచున్నది. పైగా మత్స్య పారి శ్రామికులు యీ హుస్సేన్‌సాగర్‌లో చేపలు పట్టుకోవడానికి వీలు లేకుండా పోతున్నది. దీని విషయము ఏమి చేస్తారో మంత్రిగారు ఒక ప్రకటన చేయమని కోరుతున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—ఇది టాకిల్ చేయడానికి తీసుకున్న మెజర్సు సరిగా లేవు. In consultation with Osmania University people we want to findout a solution as how to permanently eradicate it.

So far as fish is concerned, it is true that on account of polu-
10-20. a.m. tion it is not advisable to eat the fish. And it may not be possible to take several steps immediately.

## PAPERS PLACED ON THE TABLE

### DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE

The Chief Minister (Sri J. Vengal Rao):—I beg to place, on the Table a copy of the Report on the decision of the Business Advisory Committee taken at its meeting held on 23rd March, 1976.

Mr. Speaker:—Papers placed on the Table.

Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 23rd March, 1976.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 23rd March, 1976 in regard to the Business to be transacted in the Assembly:—

| | |
|---|---|
| 27-3-1976 Saturday | (1) Government Motion for amending the II Schedule to the Andhra Pradesh Municipalities Act, 1965. |
| | (2) The Andhra Pradesh Distsict Collectors Powers (Delagation) Amendment Bill, 1976. |
| | (3) The Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1976. |
| | (4) The Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Biil, 1976. |
| | (5) Short Discussion on the difficulties faced in implementing the Land Ceiling Act. |
| 28-3-1976 Suuday | Holiday. |
| 29-3-1976 Monday | (1) The Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Bill, 1976. |
| | (2) The Andhra Pradesh (Non Delta Area) Drainage Cess Bill. 1976. |

(3) The Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1976.

(4) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 1976. (As passed by the Council).

(5) The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1976. (As passed by the Council).

(6) The Andhra Pradesh Education Bill, 1976.

(To be referred to a Joint Select Commiftee)

30-3-1976 Tuesday, Discussion on the new levies and charges imposed by the Electricity Board in recent days on agricultural services.

J. VENGALA RAO,
Leader of the House.

Presentation of the Report of the Committee on Estimates

Sri C. Dass:—I beg to present the Eighth Report (Special Report) of the Committee on Estimates (1974-75) (Fifth Legislative Assembly) on the Facilities for the effective functioning of the Financial Committees and Co-ordination among them.

Mr. Speaker:—Report presented.

Sri C.V.K. Rao: On a point of order, Sir. A number of these reports are being placed on the Table from time to time in the entire Session, Sir. Rules give us facility that we can ask for discussion on them. I have given notice that a particular report should be discussed. It has not seen the light of the day. Some opportunity must be given for discussion. I would request you, Sir, that facility may be given or discussion of these reports.

Sri A. Sreeramulu:—This is a very simple report and the three recommendations relate to a more effecive functioning of the committees of this House. Since we are today finally dealing with the Demand on Legislature, I would request the hon. Minister in Charge of Legislative work to take these recommendations into account while giving his reply to the debate on the Demand.

Presentation of the Report of the Committee on Public Undertakings.

Sri Kaza Ramanatham:—I beg to present the Fifth Report of the Committee on Public Undertakings 1975-76 on the Report of the Comptroller and Auditor General of India for the year 1970-71 relating to Andhra Pradesh State Road Transport Corporation.

Mr. Speaker:—Report presented.

MOTION UNDER RULE 187 : —

LEAVE OF ABSENCE TO SRI P. O. SATHYANARAYANA RAJU, M.L.A.

Sri A. Veerappa (Nallamada): —I beg to move:

"That under rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, leave of absence be granted for thissession to P.O. Sathyanarayana Raju, M.L.A. as he is ill".

Mr. Speaker: —Motion moved.

The Question is :

"That under Rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, leave of absence be granted for this session to Sri P. O. Sathyanarayana Raju, MLA as he is ill."

The motion was adopted.

GOVERNMENT BILLS

The Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1976.

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthy Naidu(

I beg to move for leave to introduce the Andhra Pradesh (Non-Delta area) Drainage Cess Bill, 1976.

Mr. Speaker: — Motion moved.

The quesion is :

That leave be granted to introduce the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill" 1976."

The Motion was adopted.

The Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Bill, 1976.

The Minister for Revenue (Sri P. Narsa Reddy): —I beg to move for leave to introduce the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Bill, 1976.

Mr. Speaker: —Motion Moved.

The Question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Bill, 1976.

The Motion was adopted.

Sri P. Narsareddy: —I beg to move for leave to introduce the Andhra pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1976.

Mr. Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1976."

The motion was adopted.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) for 1976-77.

Voting of Demands for Grants :

| | | |
|---|---|---|
| Demand No. II | - | Governor and Council of Ministers. |
| Demand No. V | - | General Administrative Services. |
| Demand No. II | - | Other General Economic Services |
| Demand No. XXIV | - | Information and Publicity. |
| Demand No. I | - | State Legislature. |
| Demand No. IV | - | Elections. |
| Demand No, XLIX | - | Tourism. |

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):—అధ్యక్షా, నేడు దాదాపు 27 కోట్ల రూపాయలకు సంబంధించిన డిమాండ్సు మీద చర్చలు జరుగుతున్నాయి, ఈ డిమాండ్సు ముఖ్యమంత్రి గారికి, ఫైనాన్సు మినిష్టరుగారికి సంబంధించినవి, వారిద్దరు చాలా సమర్థులే. తమతమ శాఖలలో అవినీతి లేకుండా చేసి క్లీన్ అడ్మినిస్ట్రేషన్ చేయాలని కుతూహలం కలిగిన మంత్రులే వీరిద్దరూ. కాని దురదృష్టవశాత్తు అది మాత్రం జరగడం లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. పబ్లిక్ సర్వీస్ కమీషను మన రాష్ట్రంలో చాలా ప్రధానమైన స్థానాన్ని పొంది ఉంది. ఈ పబ్లిక్ సర్వీసు కమీషను ద్వారా ఉద్యోగస్తులు తమ ప్రమోషన్సు విషయంలో అయితేనేమి సెలక్షన్సు అయిన తరువాత లిస్టులు పంపించి ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో అయితేనేమి చాలా విలంబన చేస్తున్న విషయం వాస్తవం. ఒక్కొక్కప్పుడు లిస్టులు తయారైనా ఏవో కొన్ని కారణాలచేత జూనియర్సు పైకి రావాలని ఉద్దేశ పడుతున్న సందర్భాలలో, దెబ్బతినే పరిస్థితులు తీసుకునిరావడానికి ప్రయత్నం చేస్తున్నవారికి అనుకూలంగా చేయడానికి సీనియారిటీ లిస్టులు ప్రభుత్వానికి రావడంలేదు. ఒక వేళ ప్రభుత్వానికి వచ్చినా ఆయా శాఖాధిపతులు అణచిపెడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఒక్కొక్కప్పుడు ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వస్తున్నాయి. వారి దృష్టికి వచ్చిన వాటి మీద సాధ్యమైనంత వరకు చర్యలు తీసుకుని ప్రమోషన్సు యివ్వాలని చెప్పిన సంఘటనలున్నాయి. సెక్రటేరియట్ లెవల్‌లో కాని హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్సు లెవల్ లో కాని కొన్ని కొన్ని సందర్భాలలో అణచిపెడుతున్నారు. కాబట్టి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చూడాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా 6 పాయింట్సు ఫారమ్యూలాయొక్క ఉద్దేశాలను మంటకలిపే పద్ధతులలో ఈ ఆఫీసర్సు వ్యవహారించడం చాలా దారుణమైన విషయం. 6 పాయింట్సు ఫారమ్యులా వల్లనే ఈనాడు మన రాష్ట్రశాసనసభ కాని మంత్రివర్గంకాని ఏర్పడి ఉందనే విషయం మనందరికీ తెలుసు. ఈ పరిస్థితులలో ఆ 6 పాయింట్సు ఫారమ్యులాకు విరుద్ధంగా నడుస్తున్న పెద్ద ఉద్యోగస్తులమీద తగిన చర్య తీసుకోవడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను.

చట్టాలు అనువాదాలు— వీటికి సంబంధించి లా డిపార్టుమెంటు చేస్తున్నదో లేక లా డిపార్టుమెంటుకు అనుబంధంగా ఇంకేమైన పని చేస్తున్నారో చెప్పలేను కాని ఇవి తప్పుడు తడకలతో కూడి ఉంటాయి. నిజంగా మనముందు పెట్టే

బిల్లులు చాలా లోప భూయిష్టంగా ఉంటాయి . ఈ మధ్య పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్‌లకు సంబంధించినటువంటి బిలు చర్చలు జరిగిన తరువాత మళ్ళీ ఫైనల్ డెసిషను కోసం తయారు చేసి పెట్టాలంటే మొన్న వ్రాసి తెచ్చారు. వారు ఏమి వ్రాస్తున్నారో. ఏమి చెబుతున్నారో వారికే అర్థం కాకుండా వుంది. ఆ లా డిపార్టుమెంటువారిని పిలిచి విచారించినా చెప్పలేని పరిస్థితులలో ఉన్నారు. ఈ రకంగా లా డిపార్టుమెంటు వారికి కేవలం పెన్సను లాగా ఇచ్చి పోషించడానికి ఉంచుతున్నారా? మీకు సమర్థులైనవారు దొరకడం లేదా? ఏదో సెక్షన్ ఆఫీసర్సు నుంచి పైకి వస్తూ ఉంటే సీనియారిటీనిబట్టి వారికి ప్రమోషన్సు చేయడమేమీ కర్తవ్యంగా పెట్టుకున్నారా? లా డిపార్టుమెంటు ప్రభుత్వానికి చాలా కీలకమైన పాత్రవహించి ఉన్న పరిస్థితి మీకు తెలియనిది కాదు.

ఆ పరిస్థితులలో ఆ లా డిపార్టుమెంటుకు యేదో ప్రమోషన్స్ మీదనే ఆధారపడి మరి మునిసిఫ్ మేజిస్ట్రేట్స్‌గా కూడా సెలక్టు కాని వాళ్లను యేదో సెక్షన్ ఆఫీసర్సుగా వచ్చేవారిని డిప్యూటి సెక్రటరీ, సెకటరీగా తీసుకువెళ్లి యీ రకంగా లోపభూయిష్టమైన బిల్సు మన ముందు వచ్చి మనమే బాధపడే పరిస్థితిలో పెట్టడం యిది నిజంగా ప్రభుత్వానికి సరియైన పద్ధతి కాదు. తప్పకుండా సాధ్యమైనంత త్వరలో సవరణ తీసుకు రావలసిందిగా కోరుతున్నాను. ఉదాహరణకు ఇప్పటి డిమాండిలోనే చెబుతున్నాను. ఇతర సాధారణ ఆర్థిక సర్వీసుల క్రింద దీని అన్వయం యెవరు చేశారో యిది సరిగా ఉందో, లేదో లేక నా పొరబాటో గాని, భూగరిష్ట పరిమితులు రాజ్యాంగ చట్టం యొక్క ఉద్దేశాన్ని అభిమతాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ సంపదను సమంగా పంపిణి చేయడంలో ప్రభుత్వ విధానాన్ని అమలు చేయడం కోసం 1973 ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టాన్ని చేసినారు అన్నారు. మరి వ్యవసాయ సంపదను సమంగా పంపిణి చేయడం కోసం చేశారా? వ్యవసాయ భూములను మీరేదో పంపకం చేయుటం కోసం చేశారా? వ్యవసాయ సంపదను పంపిణీ చేయవలెనంటే భూమిలో పండే పంటను మీరు సమంగా పంచడమో లేకపోతే వ్యక్తిగతంగా [illegible] చేయడమో పంట వరకు పరిమితం అవుతుంది కాని మీరు భూములకు సంబంధించిన చట్టం తెచ్చి ఆ భూములకు మారుగా వ్యవసాయ సంపదను వ్రాస్తు [illegible] ఉంటాయి మీరు పెడుతున్న డిమాండ్సులో [illegible] యిదో [illegible] అనుకోవడం [illegible] పెట్టుకోవడం మంచిది. [illegible]

[illegible]

అటువంటి డిపార్టుమెంటులో [illegible]

[illegible]

పట్టుకున్నామని చెప్పారు. ఇది చాలా గొప్ప విషయం. కొన్ని లక్షలరూపాయలు మనము ఖర్చుపెట్టిన తర్వాత యీ అవినీతి నిరోధక శాఖ ఇంత పెద్ద పని చేసిందంటే ఆశ్చర్యకరమైన విషయం. యీఅవినీతి నిరోధక శాఖ నిజంగా పని చేయదలచుకుంటే మరి మారుమూల జిల్లాలలో, పల్లెలలో కాకుండా హైదరాబాదులో విధివిరామము లేని పనులున్నాయి. మీరు మఫ్టిలో రిజిష్ట్రారు ఆఫీసుకు వెళ్లి చూస్తే యెన్ని లక్షల పాయలు లంచాలుగా చెల్లిస్తున్నారో తెలుస్తుంది. ఈ శాఖ పేరు యే మాత్రం చూడలేని పరిస్థితిలో ఉంది. ఇటువంటి శాఖకు అవినీతి నిరోధక శాఖ పేరు పెట్టారు కాని యెవరైతే డబ్బు లేనివారో, యెవరైతే దిక్కులేనివారో వారి మీద యీ అవినీతి నిరోధక శాఖ పనిచేస్తోంది. కాని పెద్దపెద్ద వాళ్ల మీద పనిచేయడం లేదు. నాకు బాగా తెలుసు. ౫,౬ సంవత్సరాలుగా పడి ఉన్నటువంటి కేసులు పలకరించిన పాపాన పోలేదు. అందుకోసము వీటిని అనుకున్నట్లు క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలనుకున్నప్పుడు మనము యీ శాఖలోనే అవినీతిపరులైన వారి విషయంలోనే యెందుకు చర్యలు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. నిజంగా యీ అవినీతి నిరోధక శాఖ అనే వారే నీచమైన పనులు చేస్తున్నారు. అందుచేత అటువంటి వారి విషయంలో చర్యలు తీసుకోవాలి. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలియక పోలేదు. ఇప్పటికే ౯ వేల మంది ఉద్యోగస్తుల మీద చర్య తీసుకొని వారిని తీసివేసినాము యింకా యెంతోమందిని తీసివేస్తే రేపు ఉద్యోగాల సంగతి యెట్లా అనవచ్చు. నిజమే పెద్దవాళ్ళ మీద చర్య తీసుకుంటే చిన్నవాళ్లకు బుద్ధి వస్తుంది. చిన్నచిన్న వాళ్లను యెంతమందిని తీసివేసినా పెద్దపెద్ద వాళ్లకు తగలదు. మనకు తెలుసు, ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక హామి యిచ్చారు. వారి మీద కేసులు పెట్టామని, అవి విచారణలో ఉన్నాయని, విచారణ అయిన తర్వాత వారిమీద చర్యతీసుకొని వాళ్లను డిస్‌మిస్ చేయడం, సస్పెండ్ చేయడం, వారికి పెన్షన్ లేకుండా చేయాలనుకుంటున్నామని అన్నారు. కాని ఆ కేసులు యీ మంత్రివర్గం కాలపరిమితి దాటేవరకు అట్లాగే జరుగుతాయని అనుకుంటాను. వారు శక్తివంతులు, చాలా పెద్దవారు. వారు ఢిల్లీలో కూర్చుని కూడా వారి వ్యవహారాలలో యే మాత్రం లోటు రాకుండా చూసుకొనే శక్తివంతులు. అటువంటి వారి విషయంలో ముఖ్యమంత్రిగారు చర్య తీసుకొని కొన్ని మాసాలలో చర్యలు తీసుకున్నట్లయితే నిజంగా యీ ప్రభుత్వం మీద గట్టి విశ్వాసం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. మరి యీ ౬ పాయింట్సు ఫార్ములాకు సంబంధించి యీ వర్క్ డెవలప్‌మెంట్ కొరకు మూడు రీజినల్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ యిచ్చారు. ఈ మూడు రీజినల్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ తమ తమ ప్రాంతాలలో అభివృద్ధికరమైన పనులను చేయాలని శాంక్షన్ చేసి యిస్తోంది. కాని ఆబోర్డుకు సంబంధించిన డిపార్టుమెంట్స్ వాటిని లక్ష్యించడం లేదు. ఎందుచేతనంటే ఛైర్‌మెన్‌కు పవర్స్ లేవు కాబట్టి మమ్ములను యేమంటారని అనుకుంటున్నారేమో. నిజంగా చెప్పాలంటే క్రిందటి సంవత్సరం రెండు సంవత్సరాలలోని మొదటి సంవత్సరానికే శాంక్షన్ చేసిన స్కీమ్స్ అన్ని

టేకప్ చేయ లేదు. శాంక్షన్ అయిన స్కీమ్సు అన్నీ టేకప్ చేయడం లేదు. వాటికి డబ్బు యిచ్చారు. దానికి వారు ఏమి సమాధానం చెబుతున్నారంటే అది లేప్సబుల్ అమౌంట్ కాదు కాబట్టి దానిని వెంటనే చేయవలసిన అవసరం లేదంటున్నారు. లేప్సబుల్ అమౌంట్ కానంతమాత్రాన యింత స్టాఫ్‌ను పెట్టుకొని ఇన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ యీ ఆఫీసర్స ఊరికే తందనాలు ఆడటానికా అని అడుగుతున్నాను. పాపం ముఖ్యమంత్రిగారు యెంతో ఫోర్స చేసి వ్రాశారు, చేశారు. ముఖ్యమంత్రిగారికి ఉన్న ఆదుర్దాలో సగం అయినా ఆఫీసర్లకు ఉంటే డెవలప్‌మెంట్ యెంతో జరిగి ఉండేదని చెప్పవలసి ఉంది. ఉదాహరణకు ప్రొటక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్ శాంక్షన్ అయి ఒకటిన్నర సంవత్సరం అయింది. ఎక్కడయితే నార్లు వగైరాలు జరిగి బాధ ఉండిందో అటువంటి వారికి కంట్రిబ్యూషన్ చెల్లించ వలసిన అవసరం లేకుండా మొత్తం డబ్బు ప్రభుత్వమే భరించి చేయవలసిందిగా రూల్స ఉన్నాయి. ఆ విధంగా కలక్టర్స రికమండ్ చేసి పంపించారు. అటువంటిది కూడా యీ రోజు వరకు టేకప్ చేయకుండా యెక్కడో కాంట్రాక్టు యిచ్చిన చోట పునాదులు తీసినా ఏదో కంట్రిబ్యూషన్ యివ్వలేదని నిరోధించా లంటున్నారు. జగన్నాధ రావు గారు మన తెలంగాణా డెవలప్‌మెంట్ కమిటీ చైర్మెన్‌గారు మహబూబ్‌నగర్ వచ్చినప్పుడు యీ విషయంలో ఏమన్నారంటే ముఖ్యమంత్రి గారు మీకు వేవ్ చేస్తామని, ముగ్గురు చైర్మన్‌ల ఉద్దేశ్యాలను తీసుకొని వారు సంతకం చేశారు, జీ. వో వస్తుంది, డిశంబరు వరకు లేకపోతే జనవరి మొదట్లో స్టార్టు చేసుకోవచ్చునన్నారు దానికి బాధ్యత తనదేనని చెప్పారు. కాని ఈ రోజు వరకు అది రాలేదు, ఫైనాన్సియల్ యియర్ దాటిపోతోంది కాని దానికి జి, ఓ. ఆర్డర్ యేమీ లేదు. అంటే చైర్మన్‌ల యొక్క వాగ్దానాలకు యేమిప్రాముఖ్యం లేకుండా పోతోంది. ఇటువంటి విషయాలలో ప్రజలకు మనము యేదైతే త్రాగడానికి నీరు యిచ్చేదానికి మనము డబ్బు యిస్తున్నామో వాటి విషయాలలో స్వల్ప కారణాలు తీసి వేయకపోతే ప్రజలకు చేస్తున్నటువంటి సహాయం రంగారెడ్డిగారు తమ పత్రికలలో చెబుతున్నటువంటి యీ పురోగతి కేవలం పత్రికలలో చూడవలసిందే కాని అ ప్రాంతంలో కనబడదు. అందుచేత ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని యెటువంటి జాప్యాలు జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. కోట్ల రూపాయలు మనము ఖర్చు చేస్తున్నాము, ఒకొక్కక్క ఆఫీసరుకు ఫిక్స్‌డ్‌గా యిన్ని రోజులు టూర్ చేయాలని అంటున్నాము. ఆ ఆఫీసర్‌చే ఇన్ని రోజులు టి.ఏ పేరు మీదుగా వ్రాసి తీసుకోడానికి పనికి వస్తుంది. తప్పితే అది నిజంగా సద్వినియోగం కావడం లేదు. మరి లెజిస్లేచర్ విషయం వచ్చేటప్పటికి ముఖ్యమంత్రిగారు నవ్వుతూ మీరు ఇంత డబ్బు ఖర్చు పెట్టకండని అంటారు. నిజమే కాని కోట్ల రూపాయలు దిగమ్రింగుతూ, ఒక వేళ తిన్నా గాని వారు పనులు చేస్తున్నారా? అంటే అదీ లేదు. ఇటువంటి విషయాలలో నిష్పక్షపాతంగా మీ మంత్రి వర్గంలో ఉన్నవారు ఖచ్చితంగా పరిశీలించేవారు కొంతమందిని వేసి ఆ చర్య తీసుకొనేటట్లు యేదైనా అవసరం అయితే మార్పు తీసుకువచ్చేదిగా ప్రయత్నం చేయకపోతే ప్రతి అసెంబ్లీలో మేము అరణ్యరోదనలుగా మొరగడం

మీ రేదో వారిని వెనకవేస్తూ సమాధానం చెప్పడం వరకే సరిపోతూ ఉంటుంది. ఈ వ్యవహారాలుఅట్లాగే జరుగుతూ ఉంటాయి. సెక్రటరీల వ్యవహారాలు చూస్తే సెక్రటేరియట్ నుంచి ముఖ్యమంత్రిగారు ఏ దైనా ఆర్డర్ వేస్తే ఆ కాగితం జి. ఒ. రూపకంగానో యింకొక రూపంగానో రావాలంటే మినిమమ్ ఒక నెల పడుతున్నది. అదీ లెజిస్లేటర్స్ స్వయంగా పైరవి చేస్తే పడుతున్నది. లెజిస్లేటర్స్ స్వంతంగా దానివెంట పడకపోతే ఎన్ని నెలలు పడుతుందో చెప్పలేము. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్స్, వీరు దైవాంశ సంభూతులు. ఈ దైవాంశ సంభూతులు తమకు మంచి పేరు రావడం కొరకు గట్టి ప్రయత్నం చేసి పరిపాలన సక్రమంగా జరుగుతుందని అనిపించడానికి ఎందుకు కృషి చేయరు? ఈ ఐ. ఎ. ఎస్ ఆఫీసర్స్‌ను ఎక్కువ విమర్శించవలసిన అవసరం లేదు. ప్రజలకు ఏమనిపిస్తున్నది అంటే — దేవుడు వరం యిచ్చినా, పూజారి వరం యివ్వడు అనే పద్ధతిలో ఈ సెక్రటరీస్ కంటకంగా పని చేస్తున్నారు. అలా కంటకంగా పని చేసే దానిని తొలగించి సాధ్యమైనంత త్వరగా వారి ఆఫీసులలో నుంచి ఆర్డర్స్ బైటపడేటట్లు చేయవలసిన బాధ్యతయున్నది. కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒక విషయం చెపుతాను. 1975 సెప్టెంబరులో మంత్రిగారు ఒక ఆర్డరు వేశారు. సెప్టెంబరులోగా ఫలానా తాలూకాకు సంబంధించిన సొసైటీస్ అన్నీ ఆర్గనైజ్ చేసేదానికి ముగ్గురు నలుగురిని అప్పాయింట్ చేసి పంపించవలసింది అని అన్నారు. వీరు రాలేదు. సెప్టెంబరులోగా అక్కడ ఉన్న వారితో పనులు తీసుకొన్నారు. పని పూర్తి అయిపోయింది. మార్చిలో నాకు సెక్రటేరియట్ నుంచి లెటర్ వచ్చినది. ఏమర్జెన్సీ టైమ్ కాబట్టి ఎలక్షన్స్ జరగవు. స్టాఫ్ ఎక్కువ వేయడానికి గుంజాయిషి లేదు. ఇది అనవసరం అనుకొన్నాము, కాబట్టి దీని విషయంలో మేము చర్య తీసుకోడానికి వీలు లేదని మార్చి 1976 లో లెటర్ వస్తుంది. ఇంకొకటి ఆర్థిక మంత్రిగారికి చెప్పాలి. నిన్ననే వచ్చినది. ఒక అభాగ్య జిల్లా పరిషత్ టీచర్ 18-6-1969 లో రిటైర్ అయ్యారు. ఆయన పెన్షన్ యింత వరకు నిరూపణ కాలేదు. పెన్షన్ ముట్టడం లేదు. చచ్చిన తరువాత యిస్తారా? ఆయన శవం మీద పెడతారా? 1969 లో రిటైర్ అయిపోయినారు. ఆయన పత్రాలు వ్రాశారు. గౌరవనీయులైన గవర్నరుగారికి, ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి, విద్యాశాఖమంత్రిగారికి, డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ యిన్‌స్ట్రక్షన్స్, జిల్లా కలెక్టరు, జిల్లా విద్యాశాఖాధికారికి, శ్రీకృష్ణగారికి, రాఘవాచారికి, భుజంగ రావుగారికి, రంగదాస్‌గారికి. ఇంతమందికి కాపీలు పంపించారు. నాకు ముట్టింది. వారికి కూడా ముట్టి ఉండవచ్చు. ఈ టీచర్స్ వారి జీవితం అంతా ధారపోశారు. రిటైర్ అయి ఆరు సంవత్సరాలు అయినా వారి పెన్షన్ సమస్య తీరకపోతే ఏమి చేస్తున్నట్లు ఈ డిపార్టుమెంట్? ఇదే క్లీన్ అడ్మినిస్ట్రేషన్ అనుకోండి అంటే యిక ముందు యింతకంటే అధ్వాన్నమైన పరిస్థితులు రావా? ఈ విషయాలు తమ ద్వారా ముఖ్యమంత్రికి పంపిస్తున్నాను. ఈ విషయంలో యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. సెక్రటరీస్ ఆఫీసులకు లెజిస్లేటర్స్ పోయినట్లయితే చప్రాసీలు బెంచీలమీద కూర్చోవాలి. మేము నిలబడాలి. అటువంటి ఎరేంజ్‌మెంట్ 10-40 a.m.

డిప్యూటీ సెక్రటరీని గాని, సెక్రటరీస్‌ను గాని దర్శించాలంటే — మా కంటె మించిన వారు వచ్చినా, ము చాలా చిన్నవాళ్లం. ఎమ్. పి. స్ గాని, డబ్బు కలిగిన వారు వచ్చినా యింటర్వ్యూ దొరికితే సరే. లేకపోతే చప్రాసీలు కూర్చొనేదానిపైన, దానికైనా రూపాయి యిచ్చుకొని కూర్చోవాలి. లేకపోతే అక్కడే నిలుచుకోవాలి. ఇంత సెక్రటేరియేట్ ఉంటే ఎవరైనా విజిటర్స్ వస్తే కూర్చోడానికి వరండాలో బెంచీలు వేస్తే పోలేదా? లొల్లి అవుతుంది అంటారు. లొల్లి అవుతుంది అనుకుంటే రావద్దని బోర్డ్ వేస్తే సరిపోతుంది గదా? ఇంత అధ్వాన్నమైన పరిస్థితులు చేసి, సెక్రటేరియట్‌లో గౌరవస్థులు రాడానికి వీలులేని పరిస్థితి కల్పిస్తుంటే ఎక్కడ చెప్పాలో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు ఈ విషయాలను పట్టించుకొని త్వరలోనే సంస్కరిస్తారని ఆశిస్తున్నాను. 1965లో యితర సెక్రటేరియేట్‌తో పాటు మన లెజిస్లేచర్ సెక్రటేరియేట్‌ను గుర్తించారు. కాని ఎందుకనో సవతితల్లి ప్రేమ ఈ సెక్రటేరియేట్ మీద యున్నది. వీరి ప్రమోషన్సు విషయంలోగాని, ప్రతిపత్తి విషయంలోగాని వాళ్ల స్థాయి వీరికి లభింపజేయడం లేదు. ఎప్పుడైతే ఆ ప్రతిపత్తి వీరికి యిచ్చారో అదే మాదిరిగా వీరిని చూడవలసిన అవసరం యున్నది. నరసారెడ్డిగారు డబ్బు ఖర్చుపెట్టడానికి చాలా బాధ పడతారు. ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామంటారుగాని అసెంబ్లీ పేరు మీద ఒక కోటి రూపాయలు చిల్లర పెట్టారు. ఎందుకు యింత బాధ పడతారు? ఎప్పుడైనా కమిటీలకు వెడితే మనం చూస్తున్నాము. ముక్కిపోయిన యిడ్లీ ముక్కిపోయిన రవ్వ ఉప్మా పడేస్తారు. కోటి చిల్లర పెట్టే బదులు రెండు కోట్ల రూపాయలు లెజిస్లేచర్ మీద పెడితే ఏమి పోయింది? సభ్యులను గౌరవించేదానికి, సభ్యులు ఎక్కడికైనా వెళ్లినప్పుడు కాస్త మర్యాద జరిగేదానికి 10 రూపాయలు గవర్నమెంటు నుంచి ఖర్చు అయితే ఏమియున్నది? మేము ఈ మధ్య బొంబాయి వెళ్లినప్పుడు బ్రహ్మాండమైన సత్కారం జరిగింది. స్టేషన్‌కు వచ్చేవరకు, యిన్ని రూపాయలు అయినాయి. భోజనానికి యివ్వవలసిందని స్టేషన్‌కు బిల్సు పంపించారు. మమ్ములను తీసుకువెళ్లిన సెక్రటరీలు మాకు చేసిన మర్యాద యిది. స్టేషన్‌నుంచి రూపాయలు పంపించాము. లెజిస్లేటర్స్ యొక్క గౌరవాన్ని కాపాడడం కొరకు గట్టి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఆర్థిక శాఖ మంత్రిగారు నిర్వహిస్తున్న సమాచార శాఖ చూస్తే డైరెక్టరుగారు డిక్టేటర్‌గా చేసి పెట్టారేమో తెలియదు గాని పత్రికలలో ఏ మాత్రం శాసన సభలో జరిగిన కొద్దిగా కూడా రావడానికి వీలు లేకుండా పోతుంది. మంత్రులు చెప్పిన మాటలు కొద్దిగా చెప్పినా బ్రహ్మాండంగా పేపరులో వస్తున్నాయి. ప్రతిపక్షం వారు, స్వతంత్ర వారు కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించిన సమస్యలు చెప్పుకొన్నా, నిర్మాణాత్మకమైన సూచనలు చేసినా రావు. శ్రీ రాములుగారు ఎంత చక్కగా చెప్పారు. మీకు తెలుసు. దానిని గురించి ఈనాడు పత్రిక వ్రాస్తున్నది. దేశంలో సత్వర సాంఘిక ఆర్థిక అభ్యున్నతి సాధించేందుకు వీలుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాలి అని వారు చెప్పారు. శ్రీ [illegible]

చీకటి పరశురామానాయుడుగారు, సయద్ హాసన్, సి.వి.కె. రావు ప్రభృతులు కూడ మాట్లాడారు అని వ్రాశారు. ఒక్కొక్కరు 50 నిముషాలు మాట్లాడితే అంతా క్రిటిసిజం లేదుగదా? ఏమైనా ప్రభుత్వ లోపాలు ఎత్తి చూపించవచ్చు. సూచనలు చేసి ఉండవచ్చు. కాన్‌స్టిట్యుయన్సీలో యివి కావాలని చెప్పి ఉండవచ్చు అదైనా వేసే పాపాన లేదు.. వీరికి యిన్ని అధికారాలు యిచ్చివేస్తే, పత్రికలను వీరే అణచి పెట్టినట్లా? వీరి దెబ్బకు పత్రికలు భయపడుతున్నట్లా? ఎమర్జెన్సీ ఏర్పాటు చేసిన తరువాత మూరురోజులు అదే గోలగా పేపరులో నూరు దినాలు ప్రభుత్వం సాధించిన మూరు పథకాల గురించి వ్రాశారు. అలా వ్రాసిన దానిలో 37 పథకాలు అబద్ధాలు అని నేను వ్రాసి పంపిస్తే అది ఏ గాలికి పోయిందో భగవంతుడికి తెలుసు. ఏ కారణంచేతనో యివి నూరింటిలో యింప్లిమెంట్ కాలేదని వాటికి సమాధానం యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి యున్నదని వ్రాసి పత్రికకు పంపించాను. అవి మాత్రం రాలేదు. పేపర్ లలో కొన్ని లక్షల రూపాయలు అడ్వర్‌టయిజ్‌మెంట్స్ యిచ్చి, మీ ఫోటోలు, మీ ఉపన్యాసాలు, మీ ఊరేగింపులు వాటికి సంబంధించిన విషయాలు వేస్తారు. సంజయ్‌గాంధీగారు గుంటూరు వచ్చినప్పుడు, మీకు తెలుసు, బ్రహ్మాండమైన సప్లిమెంట్స్ వెళ్లినాయి.

శ్రీ జె. వెంగళరావు:—గవర్నమెంట్‌కు దానికి సంబంధం లేదు. ప్రైవేట్‌గా రిసెప్షన్ కమిటి వారు వేశారు. ఒక సప్లిమెంట్ మీరు కూడా వేయించుకోండి.

శ్రీ కె. రంగదాస్:—మేము డబ్బు యిచ్చినా వేయరు. కనీసం శాసనసభలో ఏ విషయాలు అయితే సభ్యులు ఆదుర్దాతో, తమ జిల్లాలో, తమ నియోజకవర్గమునకు సంబంధించినవి చెపుతూ ఉంటారో వాటిని కూడ పత్రికలలో వేసే పద్ధతిలో లేకుండా యింత సెన్సార్ చేస్తున్నారంటే యిది అసంగతమైన విషయం. పార్లమెంటులో జరుగుతున్న చర్చలు మనం పేపరులో చూస్తున్నాము. బ్రీఫ్‌గా అయినా వారు మాట్లాడిన విషయాలు వస్తున్నాయి. మన శాసనసభ విషయాలు రాకపోవడం మాకు కాదు నష్టం, మాకు కాదు అవమానం, మీకు మీ ప్రభుత్వానికి అవమానం అని మాత్రం మరచిపోవద్దు, ఆకాశవాణి విషయంలో వింటున్నాము. 10.50 a.m
పత్రికలలో ఎట్లా ఉందో అక్కడ కూడా అట్లాగే ఉంది. కొంచెము టైము మిగిలితే బిడ్డలను పుట్టించవద్దు అని కథలు, పురాణాలు, పాటలు వేడతారు, దీనినే చాలా డెవలప్‌మెంటు అవుతుందని రంగారెడ్డి గారు అంటారు.

శ్రీ సి.వి.కె. రావు:—బిడ్డలు వద్దు అంటె రంగదాసు గారికి అభ్యంతరం ఎందుకు?

శ్రీ కె. రంగదాసు:—నాకూ లేదు అభ్యంతరం, ఆయనకూ లేదు. కమ్యూనిటీ రేడియోలు పల్లెలలో పనిచేయటం లేదు. మాకు ఇచ్చిన నోటులో పత్రికలతో సంబంధాలు అనే శీర్షిక క్రింద జాతీయ నిర్మాణ కార్యక్రమాలకే కాక ముఖ్యమైన ప్రభుత్వ నిర్ణయాలకు కూడా విస్తృతమైన ప్రచారాన్ని ఇచ్చే

ఉద్దేశంతో ఈ శాఖ ప్రతి రోజు వార్తా విశేషాలు, పత్రికా ప్రకటనలు, ప్రత్యేక వ్యాసాలు మొదలైన వాటిని పత్రికలలో ప్రచురణార్థం విడుదల చేస్తుంది అన్నారు దీనివల్ల ప్రజలకు ఉపయోగం ఉందా లేదా అనేది చూడడం లేదు. మీరు నన్ను తొందర పెడుతున్నారు కనుక ఈ విషయం వదిలిపెట్టి పర్యటనశాఖకు సంబంధించి కొంచెము చెబుతాను. ఈ శాఖకు సంబంధించి ఇచ్చిన నోటులో "కేంద్ర ప్రభుత్వం వరంగల్లులోను, కర్నూలు జిల్లా మంత్రాలయంలోను నిర్మించేందుకు మంజూరు చేసిన పర్యాటక బంగాళాల నిర్మాణపు పనులు త్వరలోనే పూర్తి కాగలవని ఆశించబడుతున్నది" అన్నారు. మేము ఆశిస్తున్నామని చెప్పవచ్చును కాని మంత్రి గారు కూడా ఆశించడమేనా? ఆయన శాసిస్తున్నామని చెప్పవలసిన వారు.

శ్రీ జె. వెంగళరావు:—కట్టడం మొదలైనది, పూర్తి కాబోతున్నదని అర్థం.

శ్రీ కె. రంగదాసు:—నాకు విషయం అర్థమైనది. ఆశిస్తున్నాం అంటే అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆశించడం ఎందుకు? నిర్మాణం చేయిస్తాం అనవచ్చు. మంత్రులు అఫీషియల్స్‌కు పైవారు కదా, ఆ మాత్రం అనవచ్చు కదా. ఒక ముక్క చెప్పి ముగిస్తాను. "రాష్ట్ర పర్యటన శాఖ హైదరాబాదులోని మీర్ ఆలం చెరువు ముందర శిబిర స్థలాన్ని నిర్మించడానికి అవసరమైన స్థలం సేకరించింది, ఈ శిబిర స్థలం మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది" అని ఇక్కడ చెప్పారు. ఇండియా గవర్నమెంటు స్థలమా ఇది, లేక రాష్ట్ర ప్రభుత్వానిదా? కనీసం ఈ క్లారిఫికేషను ఐనా వారి జవాబులో చెప్పవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్):—అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు, ఆర్థిక శాఖామాత్యులు, టూరిజం శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. ప్రజాస్వామికంలో అధికారులు, అనధికారులు, ప్రజల బాధ్యత గుర్తెరిగి ప్రవర్తించాలని మనవిచేస్తున్నాను. స్వతంత్రం వచ్చిన తరువాత ప్రజలలో చైతన్యం వచ్చింది. కోరికలు ఎక్కువైనవి. ప్రజలలో విప్లవాత్మకమైన భావాలు కూడా వచ్చాయి. ప్రజా సమస్యలను అనుసరించి నడుచుకునే బాధ్యత ఐ.ఏ.ఎస్. ఐ.పి.ఎస్. అధికారులకు ఉందనిమనవి చేస్తున్నాను. వారి తెలివి తేటలను కాని సామర్థ్యాన్ని కాని నేను శంకించడం లేదు. వారికి అంతగా అనుభవం లేక లౌకిక జ్ఞానం లేక ప్రజా సమస్యలు అర్థం చేసుకోలేక వారు చెప్పినదంతా నిజమని వారు చెప్పిన ప్రకారం అందరూ నడచుకోవాలనే మనోభావం వారిలో ఉంది. అది పోవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. వారికి సహకారం అందచేయాలని ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులకు మనవిచేస్తున్నాను. ఇంజనీరింగు డిపార్టుమెంటు చాలా ముఖ్యమైనది. వారు ప్రజా సమస్యలను స్థానిక పరిస్థితులను బాగా అవగాహన చేసుకుని ప్రాజెక్టులు కట్టడానికి కొన్ని ఎస్టిమేట్సు వేసి పెరడర్లు పంపిస్తే అనవసరంగా పిడబ్ల్యుడి సెక్రటేరియటులోను ఫైనాన్స్ సెక్రటేరియటులోను జాప్యం గుజరుతోంది. ఎన్నో లక్షల కోట్ల రూపాయలు

నష్టం జరుగుతున్నది. ఆ విషయం ముఖ్యమంత్రి గారికి తెలుసు. ఈ జాప్యం నివారించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐనప్పటికి పి.డబ్ల్యు.డి. ఫైనాన్సు డిపార్టుమెంటులలో రంధ్రాన్వేషణ చేయడమే కాని జాప్యం లేకుండా పని జరిపే మార్గాంతరం కనిపెట్టలేకుండా ఉన్నారని మనవిచేస్తున్నాను. దీనివల్ల ఎంతో నష్టం వస్తున్నది. నవంబరునుంచి జూన్ వరకు ప్రాజెక్టులలో పని జరుగుతుంది. ఈ కాలంలో రెండప్లు ఆలస్యం చేస్తే కాలమైపోయి పని జరుగక లక్షలు నష్టం వస్తుంది. విజిలెన్సు కమిషన్ ఉంది. దానికి మొదట హైకోర్టు జడ్జి ఉండేవారు. ఇప్పుడు రిటైర్డ్ ఐసిఎస్ అధికారి ఉంటున్నారు. అందులో కొన్ని లీగల్ మాటర్సు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉంటాయి కనుక హైకోర్టు జడ్జిని పెడితేనే బాగుంటుందని మనవిచేస్తున్నాను. యాంటీ కరప్షన్ బ్యూరో ఉంది. దీనికి డైరెక్టరుగా పోలీసు శాఖనుంచి వచ్చిన అధికారి ఉంటున్నారు. పోలీసు డిమాండు చర్చ సందర్భంలో మనవిచేసాను. యాంటి కరప్షను డిపార్టుమెంటులో డైరక్టుగా లా గ్రాడ్యుయేట్స్ ఐన వారిని రిక్రూట్ చేసి ఎక్స్‌పీరియన్స్ గడించిన తరువాత యంటీ కరప్షన్ డిపార్టుమెంటులోనికి తీసుకుంటే ఆ డిపార్టుమెంటు నైతిక స్థాయి పెరుగుతుందని మనవిచేస్తున్నాను. జిల్లాజడ్జిలు ముఖ్యమైన అధికారులు. వారి హోదాను కలెక్టరు హోదాతో సమానంగా పెంచితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇటీవల రైతులు పెరిగిపోతున్న పన్నులతోను పెనాల్టీలతోను అప్పులతోను వడ్డీలతోను ఎంతో బాధపడిపోతున్నారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర లేక ఆర్థిక సంక్షోభంతో ఎంతో బాధపడుతున్నారు. రైతును రక్షించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసి సహాయం చేయకపోతే తీవ్రపరిణామాలకు గురి అవుతామని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు,2):—అధ్యక్షా, ఇతర డిపార్టుమెంటుల గురించి మాట్లాడే ముందు లెజిస్లేచరు గురించి కొంచెం మాట్లాడుతాను. ఇక్కడ అనేక కమిటీలు వేస్తున్నారు. చాలా ఎఫిషియంట్‌గానే పనిచేస్తున్నాయి. వాటికి తగిన స్టాఫ్ ఇక్కడ లేదు, ఒక బ్రాచ్‌ను ఇచ్చి నాలుగైదు కమిటీలు చూసుకోవాలంటే వర్క్ బర్డెన్ ఎక్కువైపోతున్నది. ఎఫెక్టివ్‌గా పని చేయలేకపోతున్నారు. ఇతర రాష్ట్రాలలో ఒక్కొక్క కమిటీని వేర్వేరు బ్రాచ్ ఇస్తారు. ఆ పద్ధతిని ఇక్కడ కూడా ఎడాప్ట్ చేయడం అవసరమని భావిస్తున్నాను. ఎంతవరకు లేజిస్లేచరు సెక్రటేరియటు అని అనుకోడమే కాని దీనికి ప్రత్యేకమైన రూల్సు ఇంతవరకు లేవు. మిగతా డిపార్టుమెంటులో మినిస్టీరియల్ స్టాఫ్ రూల్సు అప్లయి చేస్తున్నారు తప్ప ప్రత్యేకమైన రూల్సు లేవు. వెంటనే లెజిస్లేచరు సెక్రటేరియటు రూల్సు ఎడాప్ట్ చేయాలని కోరుతున్నాను, లెజిస్లేచరు అనేది ఎగ్జిక్యూటివ్ నుంచి సపరేటుగా ఇండిపెండెంటుగా ఉండవలసిన అవసరం ఉంది, ప్రతి దానికి ఎగ్జిక్యూటివ్ వద్దకు వెళ్లి ఇంత డబ్బు కావాలని అడిగే పరిస్థితి పోవాలి. ఎక్కువ డబ్బు కేటాయించి స్పీకరు గారికి వారి ఇష్టం వచ్చిన పద్ధతులతో ఖర్చు చేసుకునే ఫ్రీడం వారికి ఇవ్వాలి. ఎక్కువ డబ్బు కావాలంటే కన్‌సర్న్డ్ మినిస్టరు వద్దకు పోయి పర్మిషను తీసుకునే పరిస్థితి రాకూడదని మనవి

చేస్తున్నాను. మనకున్న అనవసరమైన డిపార్టుమెంటులలో ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు ఒకటి, దీని ఎగ్జిస్టెన్స్ అవసరం లేనిది. ఇది ఎంత నిరుపయోగమో చెప్పాలంటే ఆంధ్ర ప్రదేశ్ మాగజీన్ చూస్తే ఎంత ఉపయోగమో ఈ డిపార్టుమెంటు కూడా అంతే ఉపయోగం. దీనిపై చాలా డబ్బు వృధాచేస్తున్నారు. ఫీల్డ్ పబ్లిసిటీ ఉండవలసిన అవసరం ఉంది కాని ఇది ఎఫెక్టీవ్ ఏమ్ తో పనిచేసే ఇన్‌స్ట్రూమెంట్‌గా ఉండాలి కాని నిరుపయోగమైన డిపార్టుమెంటుగా ఉండకూడదు. దానిని కొంచెం ఎఫెక్టివ్‌గా ఉండేట్లు చేయాలి. ఇంత కళాకారులు అయినటు

11.00 a.m. వంటిరంగారెడ్డిగారి క్రిందనడవవలసిన పద్ధతిలో ఈ డిపార్టుమెంటు నడవడం లేదు, ఆంధ్రప్రదేశ్ మాగజైను ఏమీ బాగుండడం లేదు. 52 కోట్ల ఆంధ్రులలో ఒక్కరుకూడా పైసలు ఇచ్చి అది తీసుకునేట్లులేదు, ఉపయోగకరమైన విషయాలు ఏవి అందులో ఉండవు, పేపర్లలో వచ్చిన అంశాలే దాంట్లోకూడా వేస్తారుతప్ప కుతూహలం కలిగించే అంశమేది అందులో ఉండదు. కేవలం మంత్రుల పర్యటనలకు ఎమ్.ఎల్.ఏ.ల కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించే మాగజైనుగా దానిని తయారు చేస్తే ఉపయోగం లేదు. అవి కూడా అన్ ఇమేజినేటివ్‌గా ఉంటాయి. మంత్రిగారు ఉపన్యాసం చెబుతున్నారనో ప్రారంభోత్సవం చేస్తున్నారనో దాంట్లో ఫొటోలు వేస్తారు, అవి ఎందుకు? నేను విమర్శగా చెప్పడం కాదు గాని దానిని కొంతవరకు ఉపయోగ పడే మేగజైనుగా తయారు చేయవలసిన అవసరం ఉంది, మనకు ఎకనమిక్ ప్రోగ్రామ్స్ అనేకం ఉన్నాయి, ధరలు పెరగడం, ధరల స్థిరీకరణ, వేజి ఫ్రీజు మొదలైనా వాటికి పనికివచ్చే గట్టిఆర్టికల్ ఒక్కటీ ఉండదు, ప్రజలకు పనికి వచ్చేట్లుగా దానిని రూపొందించాలి, మంచిఏకనామిస్ట్సు దగ్గర నుంచి గాని, మంచి నాలెడ్జి ఉన్న వారి దగ్గరనుంచి గాని ఆర్టికల్స్ గేదర్ చేసి దానిలో పబ్లిష్ చేస్తే చాల ఉపయోగంగా ఉంటుంది,

మనం ఫిలిం డెవలప్‌మెంటు కొరకు చాల శ్రద్ధ చూపిస్తున్నాము. అది మంచిది అయితే కావచ్చుగాని ఈ దశలో మాత్రం అదిమనకు వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచర్. బాగా డబ్బు సంపాదించి స్వంత వ్యాపారాలలో నిల్వ చేసుకొన్న సినిమా ఏక్టర్లకు అసలే బీదదైన మన ప్రభుత్వం డబ్బు సహాయం చేయడం ఈదశలో చేయవలసిన పనికాదు. ఇప్పుడున్న పరిస్థితులలో సినిమా తీయడం గాని, చూడడం గాని ఒక లగ్జరీ అయిటం అవుతుంది. ఇతరులకు సహాయం చేసే బదులు మన ప్రభుత్వమే రాష్ట్రప్రభుత్వం తరపున ఒక ఫిల్మ్ డివిజను ఏర్పాటు చేసుకొని మనముచేస్తున్న కార్యక్రమాలను, మనరైతులకు ఉన్న ప్రాబ్లెమ్స్‌ని ఫోకస్‌చేస్తూ ప్రత్యేకం స్టేటు న్యూస్ రీల్ ఒకటి తయారు చేసుకున్నట్లు అయితే అది సద్వినియోగం అవుతుంది. ఆ డిపార్టుమెంటు అడ్మినిస్ట్రేషన్ కూడా చాల దారుణంగానే ఉంది, ఇన్‌ఫర్మేషన్‌గా ఫీల్డు పబ్లిసిటీవాళ్ళకి వాళ్ళు ఒక చిన్న సమాజాన్ని స్థాపించుకుని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ కొంతమందికి మాత్రమే ఇది పరిమితం. అందులో ఉన్నవార్లు బయటకు పోవడానికి వీలు లేదు. ఇందులో ఉన్న ఆఫీసరుని రెండుసార్లు ఇక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేసి మళ్ళీ వారము రోజులు

తిరగకుండానే తీసుకవచ్చి ఇక్కడ వేసుకున్నారు. అంత ఇండిపెన్‌డెన్స్ ఎబిలిటి ఎట్లా అయిందో నాకు అర్థం కావడంలేదు. దానికి జ్యోతిషం తెలియడమే చాల ముఖ్యమా? అదే ఈ డిపార్టుమెంటులో ఉండడానికి కావలసిన అర్హత అని అనుకున్నట్లయితే పామిస్ట్రి తెలిసిన వాళ్ళు హారోస్కోపు తెలిసిన వాళ్ళు మన దేశంలో ఇంకా చాలామంది ఉన్నారు. వాళ్ళను కూడా వేసుకోవచ్చు. మనలో పామిస్ట్రిమీద మోజు ఒక పెద్ద బలహీనత అయిపోయింది. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నేను ఒకసారి ఒక మినిష్టరుగారి దగ్గరికి వెళ్ళాను. మంత్రిగారిని కలవడానికి నేను బయట వెయిటు చేస్తున్నాను. అప్పుడే ఒక జ్యోతిష్కుడుకూడా అక్కడకు వచ్చాడు. మమ్మందరిని వదిలిపెట్టి వెంటనే అయనను లోపలికి పిలిచి మంత్రిగారి ఐదు వేళ్ళకు ఉన్న 7 ఉంగరాలను తీసి వాటి ముద్రలను వేసి ఆయనకు ఇచ్చి అయనను ముందు చూసి తరువాత మమ్మల్ని చూస్తామన్నారు.......

శ్రీ జె. వెంగళరావు:—మీరు కూడా అక్కడికి చేయి చూపించుకోడానికి వెళ్ళారా?

శ్రీ ఎన్. వెంకటరత్నం:—మేము వేరే పని మీద వెళ్ళాము. సాధారణంగా మేము వెడితే ఒక చీటి పంపించడం వారు రమ్మన్నప్పుడు వెళ్ళడం మొదలైన మర్యాదలు అవీ ఉంటాయి. కాని చేతులు చూసే వాళ్ళు జాతకాలు చెప్పే వాళ్ళు సరాసరి మంత్రులచాంబరులకు వెళ్ళవచ్చు. చేయిచూపించుకోడానికి మంత్రిగారి ఇంటికి వెళ్ళవలసిన అవసరం నాకు లేదు. భవిష్యత్తు గురించి తెలుసుకోవాలని అభిలాష ఉండడం మంచిదే కాని అంత పిచ్చి ఉండడం మాత్రం ప్రజలలో ఒక రకం దురభిప్రాయాన్ని కలగచేస్తుంది.

సమాచార శాఖ డిపార్టుమెంటు మనకు ఎంత సేవ చేస్తోందో తెల్పడానికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఈ మధ్య **Thirty days of national discipline** అని ఒక చిన్న బుక్‌లెట్ వారు ఇంగ్లీషులోనూ తెలుగులోనూ కూడా, ప్రచురించారు. నూతన ధర్మక్షేత్రమును గురించి వ్రాస్తూ, అది యు.పి. మధ్యప్రదేశ్, తమిళనాడులతో పనిచేస్తోందని వ్రాశారు. మన ముఖ్యమంత్రిగారు, తక్కిన మంత్రులందరూ, మొత్తం ఎసెంబ్లీ అందరూ కలిసి [illegible] చాలా తీవ్రంగా కృషి చేస్తున్నాము. అందులో మనం చేస్తున్న కృషిని గురించి గాని మన రాష్ట్రానికి వచ్చే అవకాశాన్ని గురించి గాని ఏమీ లేదు. ఇది మన ఇన్ఫర్మేషన్ వాళ్ళు చేసే పని. ఇక ఆ డిపార్టుమెంటు వల్ల మనకు నష్టమో లాభమో మీరే ఆలోచించండి. లాభము చేయక పోగా నష్టము తెచ్చేట్లుగా మన ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు పని చేస్తోంది. పైగా డైరెక్టరునే [illegible] [illegible] [illegible] సెక్రటరీగా [illegible] [illegible] అక్కడ ఎఫిషియెన్సీలో చాలా ఇబ్బంది [illegible] [illegible] [illegible] [illegible] పోతున్నది. ఒకే వ్యక్తి చేత రెండు పనులు చేయించే అవసరం [illegible] [illegible] నాకు అర్థం కావడం లేదు. [illegible] సవరించాలి. [illegible]

మంత్రులకు ఎంత జీతం ఇచ్చినా ఫరవాలేదని నా నిజమైన అభిప్రాయం. ఐ. ఎ. ఎస్. అఫీసర్స్ 5 గురు చేసే పనిని ఒక్క మినిష్టరు చేస్తున్నారు. మంత్రులు నిజంగా చాల కష్టపడుతున్నారు. కాని కొన్ని లోపాలు మాత్రం ఉన్నవి. వారి పర్యటనలలో ఒక ఫేజ్‌డ్ ప్రోగ్రాము పెట్టుకోవడం గాని, వెళ్లిన చోట ప్రజా ప్రతినిధులను కలుసుకొని అక్కడ ఉన్న సమస్యలను తెలిసికొని అవి తీర్చడానికి ఒక క్రమ పద్ధతిలో ప్రయత్నం చేయడము గాని జరగడం లేదు. ముఖ్యమంత్రిగారు క్రొత్తగా వచ్చినప్పుడు మంత్రులకు అటువంటి ఆదేశాలు ఇచ్చారు. పర్యటనలకు వెళ్లినప్పుడు అనవసర పనులలో జోక్యము చేసుకోకుండా అక్కడ ఉన్న ప్రాబ్లమ్స్ ఏమిటో తెలుసుకొని వాటికి అక్కడికక్కడే రిలీఫ్ మెజర్స్‌కి ఆర్డర్స్ ఇవ్వమని చెప్పారు. ఒకరిద్దరు మినిష్టర్ల దగ్గరికి పోతే వారు ఆ సర్లను వెనకేసుకొని రావడము, వాళ్ల బంధువులు ఎవరైనా ఆఫీసర్లుగా ఉన్నట్లయితే వాళ్లని షీల్డ్ చేయడం జరుగుతోంది. అటువంటివి జరగకుండా చూడాలి. రాష్ట్రమంతటికీ మినిష్టరుగాని ఒక ప్రాంతానికిగాని ఒక బంధువుకుగాని మినిష్టరు కాదు. కాబట్టి మంత్రులు సంకుచిత దృష్టి వదలి పెట్టి విశాల దృష్టి ఏర్పరుచుకోవాలి. మేము ఏమైనా కంప్లయింటు ఇస్తే ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు వెంటనే ఎక్‌నాలెడ్జి చేస్తారు. కాని మిగతా మంత్రులకు ఎవరికి వ్రాసినా కనీసం ఎక్‌నాలేడ్జిమెంటు అయినా రాదు. అది ఏ దశలో ఉందో మేము వ్రాసింది నిజ మనుకుంటున్నారో అబద్ధము అనుకుంటున్నారో దాని మీద చర్య తీసుకుంటున్నారో తీసుకోవడం లేదో మాకు తెలియదు. లక్ష మంది చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి ఒక కాగితము వ్రాసినప్పుడు దానికి గౌరవం ఇవ్వాలి అనే కాన్షస్ రావడం చాలా మంచిది. ఇప్పుడు మన ముందు కూర్చున్న గౌరవనీయ మంత్రులు అంతా ముందు ప్రజల చేత ఎన్నుకొనబడిన తరువాతనే మంత్రులు అయ్యారు. అసలు ఏదైనా కంప్లయింటు కనుక వస్తే వారు దానిని ముందు డిఫెండు చేయడానికే పూనుకుంటారు. సాధ్యమైనంతవరకు వారు వ్రాసింది అబద్ధమని ఎట్లా ప్రూవ్ చేయాలి అనే ప్రయత్నం చేస్తుండటం కనబడుతుంది తప్ప అందులోని నిజానిజాలు తెలుసుకోడానికి నిష్పక్షపాతంగా ప్రయత్నం చేయడం జరగడం లేదు. ఏమైనా కంప్లయింటు చేసినట్లయితే దానిని విచారణ చేసే నిమిత్తం పంపిస్తారో అతడు కరప్టు కాకుండా ఉండాలి. కరప్టు ఆఫీసరు మీద కంప్లయింటు యిస్తే అంతకంటే ఎక్కువ కరప్టయిన ఆఫీసరుకి అది విచారణ నిమిత్తం పంపిస్తే దాని గతి ఏమి అవుతుందో మనకు తెలుసు. పెద్ద కరప్టు ఆఫీసరు చిన్న కరప్టు ఆఫీసరుని తప్పక షీల్డ్ చేస్తాడు. అందుచేత దానితో సంబధంలేని ఒక హానెస్టు ఆఫీసరుకి అది పంపాలి.

ఈ మధ్యనే వీడింగ్ ఔట్ ప్రోగ్రామ్ వచ్చినది. రెవ్యూ కమిటీలుగాని, అప్పీల్ కమిటీలు పెట్టి ఏద్దోరకమైన మార్గము చూపించాలని అంటే ఏ పద్ధతిలో అయినా సరే రెవ్యూ చేయడానికి వీలులేదని మొదట్లో చెప్పారు. కాని ఈ మధ్య రెవ్యూ కమిటీలను వేస్తున్నట్లుగా ప్రకటించారు. ఏ డిపార్టుమెంటుకి సంబధించిన కేసులు రెవ్యూ చేస్తున్నారో ఆ డిపార్టుమెంటుకి సంబంధించిన

అధికారులను ఆ రెవ్యూ కమిటీలో వేయకూడదు. ఆ డిపార్టుమెంటు అధికారులే వుంటే ప్రిజుడిసెస్ వుంటాయి. రే డిపార్టుమెంటు అధికారులు వుండి రెవ్యూ చేస్తే న్యాయము జరుగుతుంది. దీనిని ప్రతి డిపార్టుమెంటుకి వర్తింప చేయాలని కోరుతున్నాను. కొంత మంది అధికారులు ఎమర్జెన్సీని ఆసరాగా తీసికొని వారికి వున్న పవర్స్‌ని మిస్‌యూజ్ చేశారు. మిస్‌యూజ్ చేసిన వారి మీద కఠిన చర్య తీసుకోవాలని ప్రధానమంత్రిగారు అనేక సార్లు ఉపన్యాసలలో చెప్పారు. మిస్‌యూజ్ చేసిన అనేకమంది ఆఫీసర్స్ వున్నారని వ్రాస్తే ఒక్క అఫీసరు మీద చర్య తీసికున్నట్లు కన్పించడం లేదు. ఈ విషయాలన్ని మనస్సులో పెట్టుకొని సాధ్యమైనంత వరకు గ్రీవాన్సెస్‌ని పోగొట్టడానికి ప్రయత్నము చేయాలనిచెబుతూ విరమిస్తున్నాను.

*Sri M. Yellappa (Madakasira): – Mr. Speaker Sir, I support the Demand sponsored by the Minister and would like to make few observations. 11-10 a. m.

The allotment under the Plan is Rs. 5 lakhs and under non-plan is Rs. 12 lakhs and odd. More funds should have been allotted to this Department. In the demands, I find, so many spill over works and some other schemes are being completed. But it does not give a list of all performances made by the Tourism Department.

Anantapur District is stated to be with full of forts and temples. Gooty fort, is an historical fort where Marata cheftain Murhari Rao ruled for some time. It was battle field between Marata Chief and Hyder Ali and Tippu Sultan. There is a fort on the hillock which is worth seeing.

Penukonda was associated with the rulers of Vijayanagar Empire. After the fall of the capital of Humpi, Vijayanagar, the capital was shifted to Penukonda after the battle of Talikota in the year 1865. The king was killed and his head was exhibited in the battle field. Here there is a monument called Gaganmahal built by Vijayanagar emperor and was mostly used as summer resort. Not a single beam is used for this monument. It is full of arches.

Madakasira is again associated with the marata cheif called Murahari Rao. Hiudupur was also built by his father Hindu Rao. Here there is a more impregnable fort than the one at Gooty.

Ratnagiri fort is also an impregnable fort constructed on a single rock. It is surrounded by some other forts round about Ratnagiri. It is also worthy of being visited by tourists, There are two temples at Tadparthy built of stone. It is very famous for its sculpture and for architecture. In Chintalarayani Devalayam

the entrance gate as well as the gate that leads to the river Penna are full of sculpturt and figures. It is very noteworthy and the tourist should be encouraged to visit these two temples.

Lepakshi:—This is an architectual institution by itself which exhibits sculptural life; and the Mukhamandapom is par excellance; this is to be seen more than to be heard. It is a monument, a jewel of the district which is to be seen and enjoyed. This is associated with the early rulers of Vijayanagar empire.

Hemavathi, another Siva Temple, built long back is full of Lingams and Nandies. The Siva, here is called Enjerappa. There were hundreds and thousands of Lingams and Nandies round about this Temple Now we find very few nandies that too in a mutilated condition.

I want to ask the concerned Minister what are the measures and amenities he took for Anantapur District in this regard? Except one rest house at Lepakshi there is nothing; and I do not know whether this rest house was built in the present Ministers regime or his predecessor? Practically no amenities were provided by this Department viz. Tourism Department. In Penukonda the climate is very good. In Penukonda, at the foot of the mountains, it is to be enjoyed-it is just like Horsely Hills. Why cannot be built a summer resort on these mountains or on any other hillock round about these mountains. This town is situated on the National Highway No.7 from Banaras to Cape Comarin; and it is the sub-divisional head-quarters. There is also a Railway Station. There is a Muslim Shrine in Penul konda where every year, both Muslims and Hindus visit the festival called Urs.

Puttaparthy:—Here Swami Sri Satya Sai Baba resides and it is 25 miles from Penukonda. Why can't the Minister for Tourism take up providing some more amenities like Rest Houses at Penukonda. Why don't the Government think of starting a Public School with English Medium in one of the valleys here by which the people of Madakasira Hindupur, Penukonda, Kadiri and Dharmavaram (5 taluks) will be benefited. These five taluks are at the southern strip of the State which are backward and if a Public School with English Medium is established the people of these five taluks will be benefited to a great extent. The rules regarding the market values for the purpose of stamp duty etc., are not only draconian but also aggressive. The values are arbitrarily enhanced 4 to 5 times and parties are required to have their transactions entered into based on these market values. There are other simple methods by which equal revenues without resorting to such draconian methods could be achieved.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి (వాయిల్పాడు):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, 11-20 a. m. సమాచారశాఖామంత్రిగారు, టూరిజం మంత్రిగారు, రెవెన్యూమంత్రిగారు ప్రవేశ పెట్టినడిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఆంధ్ర ప్రదేశ్ సమైక్యతకు చిహ్నంగా వెంగళరావుగారు నాయకత్వం వహించి గణనీయమైన కార్యక్రమాలు చేపట్టటం, తరతరాల నుండి అపరిష్కృతంగా వున్న నదీ జలాల సమస్యను పరిష్కరించడం, అత్యవసర పరిస్థితి వచ్చిన తరువాత ప్రధానమంత్రి 20 సూత్రాల కార్యక్రమాలను అమలు చెయటానికి చిత్తశుద్ధితో పని చేయటం, అవినీతికరమైన ఉద్యోగులను, ఇన్ఎఫిషియంట్ ఉద్యోగులను తొలగించడంలో ఎలాంటి వత్తిడులకు లొంగకుండా పరిపాలన చేయడం ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధికి నాందిగా, శుభసూచకంగా కన్పిస్తున్నది. కేవలం నాయకత్వం సుస్థిరంగా వున్నంత మాత్రాన సరిపోదు. అధికారులు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే సక్రమంగా కార్యక్రమాలు అమలు జరుగుతాయని మనవిచేస్తున్నాను. సెక్రటేరియట్కు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. హెడ్స్ఆఫ్ డిపార్టుమెంట్స్ను ఎక్స్ అఫిషియో సెక్రటరీలుగా చేయాలని కొందరు సభ్యులు చేసిన సూచనతో నేను ఏకీభవిస్తున్నాను. ఇది చాలా అవసరం. ఇంతకుముందు సివిల్ సప్లయిస్ కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ అఫిషియో సెక్రటరీలుగా వున్నారు. ఇలాగే అన్ని డిపార్టుమెంటుల హెడ్స్ను సెక్రటేరియట్ లెవెల్లో ఎక్స్ అఫిషియో సెక్రటరీలుగా చేస్తే జాప్యం లేకుండా సులభంగా ఫయిల్స్ కదిలి పనులు జరుగుతాయని మనవిచేస్తున్నాను. ఐ. ఏ. ఎస్. ఆఫీసర్స్లో చాలామంది సమర్థులు వుండవచ్చు కాని మన విధానం వారిని అసమర్థులుగా చేస్తున్నదని మనవిచేస్తున్నాను. కార్పొరేషన్స్కు, పబ్లిక్ అండర్ టేకింగ్స్కు వీరిని డైరెక్టర్లుగా, చైర్మెన్గా వేస్తున్నారు. నాలుగైదు కార్పొరేషన్స్కు డైరెక్టరుగా వుండటం, నాలుగైదు కార్పొరేషన్స్కు చైర్మన్గా వుండటం వల్ల ఎక్కువ బాధ్యతలు కలిగి చిత్తశుద్ధితో సక్రమంగా పని చేయలేకుండా వున్నారు. కనుక వారిని అలా నాలుగైదు కార్పొరేషన్స్కు డైరెక్టరుగా, చైర్మన్గా వేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. అప్పుడే పాస్ అయి వచ్చిన ఫ్రెష్ కాండిడేట్స్ను సబ్ కలెక్టర్లుగా మూడు సంవత్సరాలు పని చేయించి తరువాత కలెక్టర్లుగా వేస్తున్నారు. వారికి ప్రజలలో ఎం. ఎల్. ఏ. లతో మెలిగే పద్ధతి తెలియదు. కనీసం మంత్రులు వచ్చినప్పుడు కర్టెసిగా కలవాలనే ఆలోచన కూడా వారికి లేదు. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తే తప్ప ఇంకొకరిమాట వినే పరిస్థితిలో కలెక్టరు లేరు. పది సంవత్సరాలు అనుభవం వచ్చిన తరువాత వారిని కలెక్టర్లుగా వేస్తే తప్ప లేకపోతే ఎడ్మినిస్ట్రేషన్ సరిగా జరగదని మనవి చేస్తున్నాను. ఎప్పుడో బ్రిటిష్వారి కాలంలో వున్న పద్ధతులే ఈనాటికీ అనుసరించడం జరుగుతున్నది. టిన్. షి. అ. కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్స్ కలెక్టర్స్ వ్రాస్తున్నారు. కలెక్టర్లకు పబ్లిక్తో ఎక్కువ సంబంధం వుండేటట్లుగా వుండాలి

కొందరు కలెక్టర్లు తెలుగురాని వారు వున్నారు. తెలుగురానివారు ఎలా పని చేయగలరు? కలెక్టర్లు విధిగా తెలుగు నేర్చుకోవాలనే నిబంధన వుండాలని మనవి చేస్తున్నాను. యాంటీకరప్షన్ బ్యూరోలో తీసు డిపార్టుమెంటు నుండి, ఇన్స్పెక్టర్లు, డి. ఎస్. పి. లను తీసుకుంటున్నారు. డైరెక్టు రిక్రూట్‌మెంట్‌లో గెజిటెడ్ ఆఫీసర్స్‌ను ఎ. సి. బి. లో ఎప్పాయింట్ చేస్తే బాగుంటుంది. ట్రాప్ సిస్టమ్ కూడా ఎప్పటిదో పాత పద్ధతిదే వుంది. క్రొత్త మార్గాలను అన్వేషించి ట్రాప్ చేయాలని కోరుతున్నాను. జిల్లాలలో ఎంక్వయిరి చేయటానికి ఇన్స్పెక్టర్స్ వున్నారు. వారు పెద్ద ఉద్యోగులను ఎంక్వయిరి చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు. కనుక ప్రతి జిల్లాలో డి. ఎస్. పి. కేడర్‌లో వారిని వేస్తే తప్ప విచారణ సక్రమంగా నడవదు కనుక అటువంటివారిని వేయాలని కోరుతున్నాను. విజిలెన్స్ కమీషనర్‌కు ఏదైనా అప్లికేషన్ పెడితే వారు ఎ. సి. బి. కి ఫార్వార్డ్ చేస్తున్నారు. వారు కొన్ని డైరెక్టుగా చూస్తున్నారు. అలా కాకుండా ఈ రెంటిని మెర్జ్ చేసి ఒకే డైరెక్టరేట్ చేస్తే బాగుంటుంది.

ఆంధ్రప్రదేశ్ కార్యాలయం ఒకటి ఢిల్లీలో వుంది. అక్కడ సమర్థత గల అధికారి లేడు. మన రాష్ట్రాభివృద్ధికి, మన ప్రజాభివృద్ధికి పాటుపడుతూ మన అవసరాలు కేంద్రానికి తెల్పుతూ అక్కడి విషయాలను మనకు తెలియ చేసే ఆఫీసర్ అక్కడ వుండాలి. అటువంటి ఆఫీసర్ అక్కడ వుంటే మనకు చాలా ఉపయోగంగా వుంటుంది కనుక సమర్థుడైన ఆఫీసర్‌ను అక్కడ వేయాలి. ఇక మన ఆంధ్రప్రదేశ్ అతిథిగృహము విషయము ఉన్నది. అక్కడ మన ఆంధ్రప్రదేశ్ కల్చర్ ఎక్కడా లేదు. ఎక్కడకు పోయినా హిందీ మాట్లాడేవారే కాని మన భాష మాట్లాడే వారు అక్కడ లేరు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కల్చర్, వంటకాలు, నాగరికత ఇనుమడింపజేసే మనుషులు ఆంధ్రప్రదేశ్ గెస్ట్‌హావుస్‌లో తయారుచేయాలి. అదికూడా సమగ్రముగా ఆలోచనచేసి సరి చేస్తారని మనవి చేస్తున్నాను. ఈ అవకాశము నాకు కలుగజేసినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—డిప్యూటీ స్పీకర్ సార్, యిపుడు మనము డిమాండ్సులో ఆఖరి డిమాండ్సుకు వచ్చాము. ఇది మన జనరల్ ఎడ్మినిస్ట్రేషన్,

1-30 a. m. ఇన్‌ఫర్‌మేషన్, పబ్లిసిటీ, టూరిజమ్ ఇవన్నీ కూడా యిందులో ఇన్‌క్లూడ్ అయి ఉన్నాయి. ముఖ్యముగా మనము యీ డిపార్టుమెంటులు ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటుగాని, జనరల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి కాని అలాగే కెబినెట్ గవర్నరు యివన్నీ కూడా ఇన్‌క్లూడ్ అయి ఉన్నప్పుడు మనం నిర్ణయించుకునే పాలసీస్ ప్రోగ్రామ్స్, వాటి ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించిన డిమాండ్లు యివి అన్నీ ఉన్నాయి. ఈ పై వాటి విషయములో నాకు ఉన్న అభిప్రాయాలు ఫ్రాంకుగా చెవుతాను అది బహుశా ఉపయోగపడితే ప్రభుత్వము కేబినెట్,

వాటిని పరిశీలించి తీసుకోవలసిన విషయాలు చాలావరకు ఉంటాయి. మొట్ట మొదటిసారిగా ఇది ఏమయినా యింప్లిమెంటేషన్ చేయాలి అంటే స్టార్ట్ కావలసి 11-30 a. m. నటువంటి మొట్టమొదటి మెట్టు ఎక్కడ ఉంటుందీ అంటే దీనిని నిర్వహించవలసిన, స్టేట్ లెజిస్లేచర్ కు రెస్పాన్సిబుల్ గా ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ కేబినెట్ రెస్పాన్సిబుల్ కావాలి. అక్కడ నుంచి యీ మన ప్రోగ్రాముల ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ కావాలి. నేను యివన్నీ ఎందుకు చెబుతున్నానంటే కేబినెట్ లో ఉన్నటువంటి మినిష్టర్లు అందరూ కూడా కలెక్టివ్ గా, ఒక టీమ్ గా దీనిని ఇంప్లిమెంటు చేయడానికి వారి యొక్క మనస్సులు డివోట్ అయి ఉండాలి. ఈ కేబినెట్ నుండే ఇంటెగ్రిటీ, ఇంటరెస్టు యిక్కడనుంచే క్రియేట్ కావాలి. వారియొక్క ఎఫిషయన్సీ కూడా యిక్కడినుంచే స్టార్ట్ కావాలి. ఇక్కడ కనుక ఏ కేమనయినా సరిచేసుకుంటూ వెళ్లినట్లయితే ఇక్కడ నుంచే స్ట్రీమ్ లైన్ చేసుకొని ముందుకు వెళ్లినట్లయితే, మనం అనుకున్నటువంటి ఆబ్జెక్టివ్స్ నెరవేర్చుకోవడానికి వీలు కలుగుతుంది. మొట్టమొదట ఏమయినా లోపాలు ఎగ్జంప్లరీ బిహేవియర్ ఉంటే అధికముగ పీపుల్ దృష్టిలోనూ, ఎడ్మినిస్ట్రేషన్ దృష్టిలోను దానియొక్క ఇంపాక్టు పీపుల్ మీద పడుతుంది. ఏమయినా లోపాలు, షార్ట్ కమింగ్స్ ఉంటే యివి పర్క్యులేట్ అయితే మాత్రం క్రిందవారి మనస్సులు కలుషితము అయి తీరుతుంది. ఇవి కొంచెము కాంప్లిసెన్సీ లేకుండా జాగ్రత్త వహించడానికి నేను చెబుతున్నాను. కొన్ని విషయాలు తరువాత చెబుతాను. ముఖ్యముగా ఇక్కడ కేబినెట్ ఫంక్షనింగ్ విషయము మనము తీసుకుంటే అది కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీతో ఫంక్షన్ చేయాలి. మేము యిక్కడ రైజ్ చేసిన ప్రోబ్లెమ్స్ను థరోగా డిస్కస్ చేసుకోవాలి. ఇక్కడనుంచే వచ్చిన విషయాలే కాకుండా బయట వారంతట వారే ఎనలైజ్ చేసుకున్న పబ్లిక్ కు సంబంధించి కొన్ని, స్టేట్ కు సంబంధిన విషయాలు కాని యీ కాబినెట్ కలెక్టివ్ గా టీమ్ గా డిస్కస్ చేసుకుంటూ, యిక్కడ మినిష్టర్లు ఎవరు ఉన్నా లేకపోయినా వారి పోర్టుఫోలియోలకు సంబంధించి ఒకరు చెప్పేదానికి మరొకరు వైరుధ్యము లేకుండా సక్రమంగా చేస్తే పోలసీ మాకు రిఫ్లెక్ట్ అవుతుంది. ఎందుకంటే ఒక మినిష్టరుగారు దేవస్థానాల మీద ఒకమాట చెబితే దేవస్థానాల మంత్రిగారు దానిని సరిచేయవలసిన పరిస్థితి వస్తోంది. ఇది జనరల్ గా ఏమి ఇంప్రెషన్ కలుగ చేస్తున్నదంటే కేబినెట్ గాని, మినిష్టర్స్ గాని కలెక్టివ్ గా రెస్పాన్సిబిలిటీగా ఉండడము లేదనేది స్పష్టము అవుతున్నది. కాబట్టి మొట్టమొదట మన పాలసీలు, ప్రోగ్రాములు కలెక్టివ్ గా అందరూ కలిసి థరోగా డిస్కస్ చేసుకొని అందరూ కూడా ఒక టీమ్ గా వ్యవహరించే పద్ధతి కేబినెట్ లో రావాలని చెప్పి మొదట నేను మనవి చేయదలచుకున్నాను. తరువాత ముఖ్యమంత్రిగారు కొంత ఓవర్ బర్డెన్ కాకూడదు. చిన్న చిన్న విషయాల మీద వారి దృష్టి మరల్చే విధముగా ఉండకూడదు, ఎక్కువగా వారు జనరల్ ప్రోబ్లెమ్స్, మేజర్ ప్రోబ్లెమ్స్ మీద కాన్సన్ట్రేట్ చేయాలి. As a leader of the Team, as a Leader of the House, and as a Chief Minister of the State

ఎక్కువగా యీ మేజర్ ప్రోబ్లమ్స్ మీద కాన్‌సన్‌ట్రేట్ చేసి వాటి ఇంప్లిమెన్‌టేషన్ విషయములో యింకా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇపుడు ఉన్న ఇంటీరియర్ ఎరెంజ్‌మెంట్సు ఏమో నాకు తెలియదు. కాని కొంచెం నా అభిప్రాయం మాత్రము చెప్పాలని అనుకుంటున్నాను. ఈ బ్యూరోక్రసీ పైచేయి కాకూడదు. 10, 11 సంవత్సరాలనుండి ఒక మార్పు చూస్తున్నాను. ఛీఫ్ సెక్రటరీ మినిష్టరు కంటే పైచేయిగా వ్యవహరిస్తున్నట్లు ఉండకూడదు. డైరక్ట్‌గా ఛీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు ఫయిల్స్ తెప్పించుకునే అవకాశము కలుగజేస్తే మినిష్టర్ల యొక్క ప్రామినెన్స్ తగ్గుతుంది. 10, 11 సంవత్సరాలనుంచి ఒక సాంప్రదాయము ఎట్లా వచ్చిందో వచ్చింది. అది రెక్టిఫయి కావాలి. దానిని కరెక్టు చేసుకోవాలి. కాబినెట్‌లో ఏదయినా కలెక్టివ్‌గా తీసుకున్న నిర్ణయానికి భిన్నముగా వెడితే ఆయన మీద కంప్లయింట్ వెడితే లీడర్ ఆఫ్ ది టీమ్‌గా ఛీఫ్ మినిష్టరుగారు ఆ మినిష్టరును పిలిపించి దానిని సరిచేసేట్లు చూడాలి. లేకపోతే కాబినెట్‌లో డిస్కస్ చేసుకోవచ్చు. సెక్రటరీస్ కనుక మినిష్టరుకు వ్యతిరేకముగా చేసి ఫయిలు మీద అడ్డము కొట్టే అవకాశము లేకుండా సి. ఎస్‌కు డైరెక్టుగా పెట్టే అవకాశము మనము కలుగజేస్తే కొంచము బ్యూరోక్రసీ పైచేయి అయ్యే అవకాశము ఉంది. ఈ సెక్రటరీలు మన మీద అహంకారంతో వ్యవహరించే అవకాశము, ప్రమాదము ఉందని నేను మనవి చేస్తున్నాను. ఒక మినిష్టరు ఫయిలు పంపుతుంటే ఫయిలు కాల్ ఫర్ చేస్తారు అనుకోండి. దానిని అట్లాగే పెట్టుకొని కూర్చున్నాడు అనుకోండి ఇక మినిష్టరు ఆ [illegible] ఫాలోఅప్ చేయించి నిర్వహించలేడు నేను ఎందుకు చెబుతున్నానంటే మినిష్టరు విషయములో అట్లాంటిది జరగకుండా ఏదయినా అటువంటిది వచ్చినప్పుడు, కాబినెట్‌లో డిస్కస్ చేసుకుంటే మంచిది. ఫయిల్స్ నడుస్తాయి. ఎప్పుడయినా యిటువంటి కాన్‌ఫ్లిక్టింగ్ ఇంటరెస్ట్సు ఉంటే అవి అడ్డుపడి పనిచేయకుండా చేస్తాయి. ఈ విషయములో కోఆర్డినేషన్ అనేది కావాలి. నాకు ఉన్న యీ 10, 11 సంవత్సరముల అనుభవముతో నేను చెబుతున్నాను. ఈ కోఆర్డినేషన్ అనేది ఈ 10, 11 సంవత్సరములనుంచి చాలా తప్పుగా వస్తున్నది. దానిని రెక్టిఫయి [illegible] ఎవరు ఏ ప్రయత్నము చేస్తారో చూడవలసి ఉంది. ఈ విషయములో [illegible] జాగ్రత్తగా ఉండమని కోరుతున్నాను. తరువాత ఛీఫ్ సెక్రటరీ [illegible] మినిష్టర్లను కాదని బైపాస్ చేసి తెప్పించుకొనే ప్రయత్నము [illegible] అవుతాడు. ఒక బ్యూరోక్రాట్ మొత్తం [illegible] సిద్ధము అవుతాడు. అసలు పాలసీ మేకింగ్ [illegible] కాబినెట్, [illegible] పాలసీలను ఇంప్లిమెంటు చేసేది పార్మ్యులర్ [illegible] రెస్పాన్సిబుల్ బాడీ, కలెక్టివ్ బాడీ, కాబినెట్, అక్కడ మినిష్టర్ల [illegible] ఒక బ్యూరోక్రేటిక్‌కి అటువంటి అవకాశము యిస్తే [illegible] ఛీఫ్ సెక్రటరీ ఉన్నారంటే ఆయన యొక్క అభిప్రాయాలు [illegible] డైరెక్టుగా మినిష్టరును కలిసి సంప్రదించే [illegible] మైనారిటీ [illegible] విషయములో

ఇక మినిస్ట్రరీస్ కొచ్చేసరికి కన్సల్టేటివ్ కమిటీలు ఉన్నాయి. అన్ని డిపార్ట్మెంట్సుకు కన్సల్టేటివ్ కమిటీలు వున్నాయి. కాని యీ డిపార్టుమెంట్సు యీ కన్సల్టేటివ్ కమిటీస్‌ను పనిచేయించే తీరుమాత్రము చాలా అధ్వాన్నముగా ఉంది. కొందరు ఎక్కువ మీటింగులు వేసి డిస్కషన్స్ చేసి డిపార్టుమెంటల్ వయిస్ చేస్తున్నారు. కొందరు మీటింగులు అసలే వేయరు. కొందరు మీటింగులు వేసినా అవి జిల్లాపరిషత్ మీటింగులు అవుతున్నాయి. ఎజెండా పంపించి థరోగా ప్రాబ్లమ్స్ డిస్కస్ చేసి లెజిస్‌లేచర్ ఒక్కొక్కడిపార్టుమెంటు ముందుకు పోయి వారికి సలహా ఇస్తాము యివ్వడానికి ఉన్నాము అంటే యీ కన్సల్టేటివ్ కమిటీలు సరిగా ఫంక్షన్ చేయించక పోతే ఏమి పని జరుగుతుంది. కాబట్టి ఈ కన్సల్టేటివ్ కమిటీలు బాగా పనిచేయించేట్లుచూడాలి. అపుడే మనకు హెల్ప్‌ఫుల్‌గా వుంటుంది. చక్కని నిర్ణయాలు వస్తాయి. ఇక్కడికి వచ్చే డిస్కషన్స్ చాలా తగ్గుతాయని నేను మనవి చేస్తున్నాను. ఇక మినిష్టర్సు టూర్స్‌మీద నాకొక అభిప్రాయము ఉన్నది. మినిష్టర్సు టూర్ చేయాలి. చేయకుండా ఇక్కడ కూర్చోమని నేను చెప్పను. ఆఫీసు ఫంక్షనింగు అఫీసు రెస్పాన్సిబిలిటీ మీద వారు టూర్లకు వెళ్లవలసిందే. కాని టూర్స్ పెట్టుకొనే పద్ధతి మాత్రము మారాలి. ఏదో ఎవరో ఒకరు ఒకచోట ఓపెనింగు పెట్టుకుంటే దానికి వెళ్లకూడదని నేను మనవి చేస్తున్నాను. అవన్నీ అనవసరమని నేను చెబుతున్నాను. ఈ విషయంలో కొన్ని ఉదాహరణలు చెబుతాను. ఒక మంచి టూర్‌కు ఒక్క ఉదాహరణ మొన్ననే జరిగింది చెబుతాను. ఏమయినా ఒక టూర్ ప్రోగ్రాము వేసుకుంటే పీపుల్‌తో సంబంధం ఉండాలి. ఏదయినా ఒక కాంపయిన్ ఉంటే నేషనల్ ఎమర్జన్సీకి సంబంధించినవి ఉంటే మినిష్టర్ల హోదాతో వాళ్ళు పోవచ్చు పొలిటికల్ కాంపెయిన్ విషయములో వారు టూర్స్ వేసుకుంటే నాకు ఏవిధమయిన బేదాభిప్రాయం లేదు. కానిఇతరులు పిలిచినపుడు మాత్రము మెథడ్స్ కొన్ని ప్రత్యేకముగా ఏర్పరచుకొంటే బాగుంటుంది. అవి చేస్తే ఎక్కువ విలుగా ఉంటుంది. ఈ విషయములో ఉదాహరణ చెబుతాను. గుంటూరులో తాలూకా ఇరిగేషన్ కాన్ఫరెన్స్ పెట్టారు. ఆ మీటింగుకు యిద్దరు మినిష్టర్లు వచ్చారు. మీడియమ్ ఇరిగేషన్ మినిష్టరు, మైనరు ఇరిగేషన్ మినిష్టరు గారు. డైరెక్టుగా మినిష్టర్లకు విలేజర్సు మెమొరాండమ్ ద్వారా వారి ప్రాబ్లమ్స్ ప్రెజెంటు చేసారు. అఫీషియల్స్. ఛీఫ్ ఇంజనీర్, లోకల్ ఆఫీసర్సు కూడా అక్కడే ఉన్నారు. ప్రాబ్లమ్స్ అక్కడికక్కడే కొన్ని టాకిల్ చేయగలిగినవి అవుతున్నాయి. కొన్ని ప్రాబ్లమ్స్ ఉండిపోయినవి. అక్కడ కరప్ట్ ఆఫీసర్లు, బ్యూరోక్రెట్స్ అంటే అక్కడికక్కడే వారు ఎక్స్‌పోజ్ అవుతున్నారు. ఉదాహరణకు కొన్ని టెంపరరీ తూములు పెర్మనెంటు చేయాలంటే 4,000 రూపాయలు యిస్తేనేగాని పెర్మనెంటు చేయడము జరగడములేదు. అటువంటి అభిప్రాయము మీద ఇమిడియట్‌గా అక్కడికక్కడే ఆ ఆఫీసర్లమీద, సూపర్‌వైజర్సుమీద ఎంక్వయిరీ చేయడానికి మంచి అవకాశము కలిగింది. అపుడు వెంటనే అక్కడ తూములు రావడానికి, కరప్షన్ తగ్గించడానికి కొంతమాత్రమయినా అవకాశము కలిగింది

11-40. a.m. అలాగే కొన్ని ప్రోబ్లమ్స్ షుగర్ కేన్ రైతులకు కలిగాయి. ఆ ప్రోబ్లమ్సును షుగర్ కేన్ రైతుల రాష్ట్ర కాన్ఫరెన్సులో పెట్టాము, అక్కడకు ఫైనాన్సు మినిస్టరుగారు వచ్చారు. అన్ని పార్టీలవారు వచ్చారు. అక్కడికి ఆ డిపార్టుమెంటు అంతా వచ్చింది. అక్కడ ఆ రైతుల డిఫికల్టీసు అన్నీ చెప్పారు. డిపార్టుమెంటువారు వాటిని అర్థం చేసుకున్నారు. వెంటనే వాటిని రెక్టిఫై చేసుకోడానికి అవకాశం కలిగింది. అవసరమైతే లెజిస్లేషనుకు అమెండుమెంటు తీసుకొని రావడానికి అవకాశం కలిగింది. అలాగె టీచర్స్ ప్రోబ్లమ్సు ఉన్నాయి. అవి వారి కాన్ఫరెన్సులో చెప్పడం జరిగింది. అక్కడికి ఎడ్యుకేషను మినిష్టరుగారు పోతే అందులో కూర్చుంటే ఆ ప్రోబ్లమ్సు అర్థం అవుతాయి. అలాగ వాటిని టాకిల్ చేసుకోడానికి అవకాశం కలుగుతుంది. ఈ పద్ధతులలో మినిస్టర్సు వెళితే ఏమైనా తప్పులుంటే సరి చేసుకోడానికి అవకాశం ఉంటుంది. అవి పరిష్కరించడానికి కొంత టైం డివోట్ చేసి అన్ని పార్టీలవారిని పిలిచి డిస్కస్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మనం రీజియన్ వైజు ప్లానింగు బోర్డ్సు పెట్టాము. వాటికి చైర్మన్సు ఉన్నారు. అందులో మేమంతా సూపర్ న్యూమరేటివ్ పోస్టుల క్రింద కనిపిస్తున్నామని ఒక చైర్మన్ అన్నాడు. అలాగ అనడానికి ఇంప్లిమెంటేషనులోకి వచ్చేప్పటికి డిపార్టెమెంటల్ గా డిఫికల్టీసు ఏమైనా ఉన్నాయేమో నాకు తెలియదు. వారు పెట్టుకునేటటువంటి మీటింగులు మొక్కుబడి మీటింగులులాగ ఉండకూడదు, వాటికి ఎజెండా ఉండాలి. వాటికి సరిపడు డిస్కషన్సు జరగాలి. దానిమీద డీసెంటు ఉంటే ఉండాలి. మొత్తం డిస్కషన్సు అన్నీ అయిన తరువాత అవి జరిగేటటువంటి పని చేయాలి, చైర్మన్ తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించకూడదు. ఫండ్సును కోఆర్డినేట్ చేసుకొని ఇంప్లిమెంటు చేయడానికి వీలుగా ఉండేటు..ఆ ప్లానింగు బోర్డ్సు ఫంక్షను చేసే దానిలో లోపాలుంటే సరిచేయాలి. అందుచేత వీటి విషయంలో కొంచెము రెవ్యూ చేయమని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇంతవరకు అందులో జరిగిన వర్కును పరిశీలించి ఎట్లాగ జరగాలో ఆలోచించాలని కోరుతున్నాను. ఫెడరేషన్, కార్పొరేషన్సు ఉన్నాయి, వారు మంత్రులకు మించిన ఘరానా పెద్దలు అవుతున్నారు, కంట్రోలు లేదు, కంట్రోలు లేకపోతే క్వాజి గవర్నమెంటు బాడీసు వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి అవకాశం ఉంది. అవసరమైతే కాబినెట్ లెవల్ లో డిస్కస్ చేయండి. వీటిని జాగ్రత్తలో పెట్టాలి. వీటిలో ఇప్పటికైనా సింగిల్ పెర్సన్ ఇన్‌చార్జిని వేయడం ఆపివేసి కొంచెము వైడన్ చేసి చేయమని కోరుతున్నాను, ఈ విషయంలో చీఫ్ మినిస్టరుగారు అంగీకరిస్తారని అనుకుంటాను. మనకు ఢిల్లీలో స్పెషల్ కమీషనర్ ఉన్నాడు. ఆయన బాగా నిర్వహిస్తున్నారని అనుకుంటాను, బాగా చేస్తే మంచిదే, ఆయన ఎప్పుడూ మన ఎమ్.పి.లతో కాన్‌టాక్టులో ఉండి ప్రతి విషయాన్ని వారికి బ్రీఫ్ చేసి చేస్తున్నాడో లేదో చూడాలి, అలాగే మన రాష్ట్రం నుంచి సెంట్రల్ గవర్నమెంటులో మినిస్టర్సుగా ఉన్నటువంటివారిని కలసి పార్లమెంటులో వారు చేసేటటువంటి పని చేస్తున్నాడో లేదో చూడాలి, ఆయనకు ఇచ్చినటువంటి రెస్పాన్సిబిలిటీసు సక్రమంగా

డిస్‌ఛార్జి చేస్తున్నాడో లేదో చూడాలి. అతను కీ పర్సన్, మన స్టేట్‌కు కావలసిన ఇంట్రెస్టును సెంట్రల్ గవర్నమెంటు సేఫ్‌గార్డు చేయడానికి ఒక వాచ్‌డాగ్‌గా పెట్టినటువంటి పర్సన్ కాబట్టి అతను సక్రమంగా నిర్వహిస్తున్నాడా లేదా అని అబ్జర్వు చేయడం మంచిది. అతను అతని డ్యూటీస్ సక్రమంగా పెర్‌ఫారం చేస్తున్నాడో లేదో రెవ్యూ ఉండాలని మనవి చేస్తున్నాను. కరప్షనును ఫైట్ చేయడానికి మనకు ఎ.సి.బి., విజిలెన్సు కమిషను ఉంది, ట్రిబ్యూనల్సు ఉన్నాయి, స్ట్రింజెంట్ చేయడానికి యంత్రాంగం ఉంది. వీరు సోమోటీవ్‌గా తీసుకుంటారో లేక కంప్లయింటు వస్తే తీసుకుంటారో అనే విషయాలు ఒకటి ఉంది. గ్లేరింగుగా ఉన్నవి వారి దృష్టికి ఎందుకు రావు. నేను కొన్ని విషయాలు చెబుతాను. ఇవి ఎవరు చేయాలి? నూతకీలో విలేజి ఆఫీసర్సు గవర్నమెంటుకు వసూలు చేసిన డబ్బు కాస్త దిగమ్రింగారు. ఆ డబ్బును జమకట్టకుండ దిగమింగారు. రసీదులతో సహా దానిలో ఎంత తిన్నదీ, డిప్యూటీ తహశీల్దారుకు ఇచ్చారు. తహశీల్దారుకు ఇచ్చారు-బేస్ట్ ఆన్ ది ఇన్‌ఫర్మేషన్ ఎవైలబుల్ వారిని సస్పెండు చేసారు. ఛాదాపు 1972 చివరలో తహశీల్దారు దగ్గరనుంచి తీసుకున్నటువంటి లిస్టు, ఆ డాక్యుమెంట్సు అన్నీ సెక్రటేరియట్‌లో ఇచ్చాను. ఆల్ ఆఫ్ ఎ సడన్ వారు రీ ఇన్‌స్టేటు అయ్యారు. ఎట్లాగ రీ ఇన్‌స్టేటు అయ్యారు అని ప్రశ్న వేస్తే రెవిన్యూ బోర్డు ఎంక్వయిరీకి వెళ్లింది, ఫైలు మిసింగ్ అన్నారు. అటువంటప్పును ఎక్కడ మిస్ అయినాయో అని మనము ఆలోచించాలికదా. ఇవి మిస్ కావడానికి ఎవరు బాధ్యులో చూడాలి. సస్పెన్సనులో ఉన్నవారు ఎట్లాగ రీఇన్‌స్టేటుఅయ్యారు అనే స్థితి డిపార్టుమెంటులో లేకపోతే ఎలాగ? ఇప్పుడు వారు విజృంభించి సంతకాలు చేసినవారి మీద, పిటిషన్సు పెట్టినవారి మీద ఈవేళచేస్తూ ఉంటే వారికి ప్రొటెక్షను లేదు. ఏ విలేజి ఆఫీసరు అయినా దానిని గురించే భయపడతాడు. నిజామాబాద్ విలేజి మునసబు సెలక్షను ఉంది. కాంపిటిషను వచ్చింది. 8 ఛార్జీలు రికార్డెడ్‌గా ప్రూవ్ అయినాయి. డిపార్టుమెంటల్‌గా డబ్బు తిన్నాడని ఉంది. ఇట్లాగ చేసాడని ముందు పడి ఉన్నాయి. అతను కూడా సిఫార్సు మీద వచ్చాడు. ఎవరు ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు అని అడగడానికి గవర్నమెంటు ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా? సంగుపాలెం కోడూరు ఉంది. అక్కడ బి.డి.ఒ సంతకం ఫోర్జరీ చేసి బ్యాంకులో డబ్బు తీసుకొని రాబోయాడు. సంవత్సరం అయింది. పట్టుకున్నారు. ఇంకా 3 ఫోర్జరీ చెక్‌లు జరిగాయి. పంచాయతీలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసరును ఫోర్జరీ చేసి 22 వేల రు. లు తీసుకున్నాడు. మొత్తం ఒక లక్ష రూపాయలు వరకు తీసుకున్నాడు. ఆ బి. డి. ఓను ఏమి చేసారు? అక్కడున్నటువంటి పోలీసు డిపార్టుమెంటు ఏమి చెసింది? దీనికి బాధ్యుడు ఎవరు? చేసింది ఎవరు అని ఒక ఎంక్వయిరి వేస్తే ఎంతెంత పెద్ద మనుష్యులు ఇందులో ఉన్నారో బయట పడుతుంది. తిన్నవాడు బాగా తిరుగుతున్నాడు. దానిని బయట పెట్టినవాడు శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ అయినాడు. ఇవన్నీ ఎవరు చేయాలనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. వీటికి ఒక రకమైన వారమ్ను

పెట్టి స్ట్రిక్టులైను చేయడానికి ఏమి చేయాలో ఆలోచించాలి. ఎ.సి.బి. కాని విజిలెన్సు కాని ట్రిబ్యునలు ఆన్ డిసిప్లినరీ వీటిని ఎట్లాగ కోఆర్డినేట్ చేస కోవాలి, వారంతట వారు ఎట్లాగ ఇన్వెస్టిగేషనుకు పోవాలి ఇటువంటి వాటిమీద ఫ్రెష్‌గా రెవ్యూ చేసుకోని వాటికి కావలసిన సూచనలు ఇవ్వడం అవసరమని మనవి చేస్తున్నాను. భీమవరం మునిసిపాలిటీ ఉంది. ఇదివరకే పిటిషన్సు వచ్చాయి వాటిలో నాతో సహా సంతకం చేసి పంపించాము. మునిసిపాలిటీ పన్నులు సరిగ వేస్తే 30 లక్షల రూపాయలఆదాయం రావాలి. 24 లక్షల రు.లు మాత్రమే వస్తున్నది. 6 లక్షల రు.లు నష్టం మునిసిపాలిటీకి జరుగుతున్నది. ఇందులో లక 40 వేల రు.లు భోజనం చేసాడు. ఆయన ఇక్కడ ఇంజినీరు. ఆయన పేర సత్యన్నారాయణ. ఆయన ఇన్‌ఛార్జి స్పెషల్ ఆఫీసరుగా ఉన్నాడు. నేన ఉదాహరణకు చెబుతాను. 10 వేల యాన్యువల్ రెంటు కిమ్మత్తు చేసే దాని 558 రూ. లు ఒక చోట, 1431 రు. ఇంకోచోట టాక్స్ వేశాడు. అదే 10 వే రూ.లకు ఇంకొక అసెస్‌మెంటు నెంబరులో 842 రు.లు చేసాడు. 18 వేల రు. ఉన్నచోట ఇదే 1400 రు.లు వేసాడు. 19 వేలు ఉన్న చోట 1200 రు. వేసాడు. 10 వేల రెంటల్ వాల్యూకు 1400 రు.లు, 19 వేల రెంటల్ వాల్యూకు 1200 రు.లు వేసాడు. ఎక్కడ డబ్బు ఇస్తే అక్కడ ఎసెస్‌మెంటు మార్చడం ఒక మునిసిపాలిటీలో జరిగితే, 6 లక్షల రు. లు మునిసిపాలిటీ దండుగ జరుగుతూ ఉంటే మునిసిపల్ మినిస్టరుగారు ఏమి చేస్తున్నారు? ఎ.సి. వారు ఏమి చేస్తున్నారు? ఆ ఆఫీసరు అక్కడే ఉన్నాడు, అక్కడ చెలామ అవుతున్నాడు. ఈ మధ్యన దీనిని బయట పెట్టినవానియొక్క భార్య దూషించడం జరిగింది. ఇవి ఎందుకు జరుగుతున్నాయో అనేది దృష్టిలో పెట్టుకొ వాటిని బయట పెట్టడానికి ప్రయత్నం చేయాలి. ఇక మిస్ ఎప్రోప్రియేష కేసులు ఉంటున్నాయి. గవర్నమెంటు ప్లీడర్సు గవర్నమెంటు కేసులలో—మి ఎప్రోప్రియేషను కేసులలో సరిగా రిప్రజెంటు చేయక, హాజరుకాక, ఆర్గు మెంటులో వీక్ ఆర్గ్యుమెంట్సు పెట్టి అవాయిడ్ చేసిన కేసులు చాల ఉన్నాయి. పబ్లిక్ అకౌంట్సు కమిటీనుంచి వచ్చినవి ఉన్నాయి. అవి కూడ జాగ్రత్తగా చూడాలి. అతను ఏ గవర్నమెంటు ప్లీడరు అయినా అతని పె ఫార్మెన్సు రెవ్యూ చేయకుండా రీఅప్పాయింటు చేయకూడదు. అట్లాగ చేస్తామ ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసారు. కాబట్టి అలాగ చేయాలని మనవిచేస్తున్నాన పోలీసు డిపార్టుమెంటు ఉంది, కలెక్టర్సు ఉన్నారు. మిస్ అప్రోప్రియేష కేసులలో కలెక్టర్సు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటులకు, సెక్రటేరియట్‌లకు ప్రొ రెండు సంవత్సరాలవరకు రిప్లయి రానటువంటి పరిస్థితులున్నాయి. పోలీ డిపార్టుమెంటులో అన్నీ అన్‌డిటెక్టెడ్, నాన్ ట్రేసబుల్. 3, 4 సంవత్సరా అలాగే ఉంచివేస్తున్నారు. ఎన్నో లక్షల రు.లు తినివేసి బయటకు తప్పించుకొ పోతున్నారు. ఎక్కడ కొల్యూజన్ ఉందో అక్కడ డిటెక్టు చేసి బయట పెడి బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇక తెలుగు లాంగ్వేజి విషయంలో చెప్పాల

తెలుగు ఆఫీసర్సుకు తెలుగు డ్రాఫ్టింగు నేర్పవలసిన గతి పట్టింది. అటువంటి పరిస్థితి ఉంటే మనం తొందరగా మార్పులు తీసుకొని రావాలి. తెలుగు పద జాలాన్ని కొంచెము జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. అక్కడ ఎఫిషియంటు పర్సన్సును వేయండి. మేము న్యూ ఎమ్. ఎల్. ఎ. క్వార్టర్సుకు వెళుతూ ఉంటే రాజ్య భీమా పథకం అని ఉంది. రాజ్య భీమా పథకం అంటే మేము ఆలోచించుకోవలసి వస్తున్నది. కాబట్టి అలాగ కాకుండా సామాన్య జనానికి త్వరగా తెలిసేవిధంగా పెడితే బాగుంటుంది. ఇక మన లెజిస్‌లేచర్ విషయం ఉంది. ఈ లెజిస్లేచరు డిపార్టుమెంటులో ఎడెక్వేట్ స్టాఫ్ ఉండాలి. తమిళనాడులో ట్రాన్స్‌క్రిప్టు కాపీను సెకండు డేకు వస్తాయి. ఇదివరకు మనకు 15 రోజులకు వచ్చేవి. ఇప్పుడు కాస్త మెరుగు. తమిళ నాడులో అసెంబ్లికి సెపరేటు స్టాఫ్, కౌన్సిలుకు సెపెరేటు స్టాఫ్ ఉంది. ఇంత వరకు మనకు అంతా కలసి ఉండేది. మనకు చాలా కమిటీలు ఉన్నాయి. ఈ 11.50 a. m. కమిటీలలో వారికి ఓవర్ వర్కు అయినా చేయలేనటువంటి పరిస్థితి ఉంటుంది. మేము పి. ఎ. సిలో ఏదైనా మాట్లాడి ఎగ్జామిన్ చేయిస్తే మా మినిట్సు రెండు నెలలకు వస్తే మేము వాటిని ఎట్లాగ రెవ్యూ చేసుకుంటాము, ఎట్లాగ, చూస్తామో ఆలోచించండి. రిపోర్టు తయారుచేయడానికి, ఐడియాస్ ఫారమ్యులేట్ చేసుకో డానికి ఎట్లాగ అవకాశం ఉంటుందో ఆలోచించండి. ఫంక్షనింగు ఆఫ్ ది కమిటీలో ఫంక్షనింగు ఆఫ్ ది లెజిస్లేచర్ కూడా ఒక ఇంపిడిమెంటుగా ఉంది. అవ సరమైన స్టాఫ్ ను ఇచ్చి దీని ఫంక్షనింగు బాగా ఉంటేట్లు చేయాలని చెబుతున్నాను. ముఖ్యమైన కమిటీలకు ఆఫీసుకు తగిన స్టాఫ్ లేదు. ప్రతి కమిటీకి ఒక ఇన్ ఫర్మేషన్ సెల్ ఉండాలి. వాళ్లు సమాచారం సేకరించగలిగి ఉండాలి. ఎక్స్ పర్ట్సు అయి ఉండాలి. ఇంటిలిజన్స్ సెల్ ఉండాలి. ట్రైయిను ట్రస్టుగా ఉండాలి. వాళ్లు ఎగ్జామిన్ చేసి స్టడీ చేయడానికి ఉపయోగంగా ఉండాలి. ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుని తీసుకువచ్చి పి. ఏ. సీ లో సెక్రటరీగా కూర్చోబెడితే వారికి కష్టము అవుతుంది కనుక అవసరమైతే ఏ. జి. ఆఫీసునుంచి తీసుకువచ్చి బడ్జెటింగు మీద ఆడిటింగుమీద అనుభవం ఉన్నవారిని పి. ఏ. సి. లో పెడితే ఉపయోగకరంగా ఉంటుంది.

మేము ఇచ్చే ప్రశ్నలకు జవాబులు చాల ఆలస్యంగా వస్తున్నాయి. అది సీరి యస్‌గా తీసుకోవాలి. గోదావరి వాటర్ డిస్ప్యూటు ఏమైంది ఏ స్టేజి లో ఉంది అని ఆరు నెలల క్రితం ప్రశ్న వేస్తే డిస్ప్యూటు అంతా అయిపోయి అది టేబిల్ మీద ప్లేస్ చేసిన తరువాత దానికి జవాబు ఇప్పుడు వచ్చింది. హెడ్ క్వార్టర్స్‌లో ఉండే సమాచారం కూడా వెంటనే ఇవ్వలేక నెలల తరబడి ఎందుకు ఆలస్యం అవుతోందో తెలియడం లేదు. పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి రికమెండేషను ఒక సారి చదివితే డిపార్టుమెంటులు ఎట్లా ఉన్నవో తెలుస్తుంది.

"The Committee, therefore, recommends to Government to take serious note of these recurring lapses despite repeated recommendations in the past and to issue suitable instructions to the Departments of the Secretariat to prepare authoritative notes on the points commented in the Report of the Comptroller and Auditor-General of India, Appropriation Accounts and Finance Accounts and send fifty copies of the same to the Committee atleast fifteen days in advance before the Report and the Appropriation Accounts are taken up for consideration. The Committee notes with regret that this sort of indifference towards the Audit Department and also towards the Committee by various departments which is chronic should be put an end to and for that purpose, the Government will have to take stern action against the concerned.' పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి మెటీరియల్ 15 రోజులు ముందు ఇస్తే చదువుకోడానికి వీలుంటుంది. కాని సరిగా అదే రోజు తీసుకువచ్చి మాముందు పెడతారు. ఆ రోజు ఆమీటింగు ఎడ్జారన్ చేయవలసి వస్తుంది. ఆ మీటింగుకు ఖర్చు అయిన డబ్బు ఆ రోజు వృధా అవుతుంది. డిపార్టుమెంటులమీద ఇటువంటివి చాలాసీరియస్ లాప్సెస్ ఉన్నాయి. అవి అన్నీ జాగ్రత్తగా పరిశీలించాలి. మేము ఇక్కడ మా ఉపన్యాసాలలో డిపార్టుమెంటుల మీద అనేక పాయింట్స్ రైజు చేస్తూఉంటాము. వాటికి వెంటనే డిపార్టుమెంటులన్నీ రెస్పాండు కావాలి. వాటి మీద ఏమి ఏక్షన్ తీసుకున్నారో చెప్పాలి. లేక పోతే మాకట్ మోషన్స్‌కి విలువ ఉండదు.

ఇప్పుడు ఎడల్టుఫ్రాన్‌చైజ్ వచ్చిన తరువాత హరిజనులనుంచీ బేక్‌వరు క్లాసెస్ నుంచి అనేక మంది చదువు సరిగ్గా రాని వాళ్ళు ఎలక్షన్స్‌లో వస్తూ ఉన్నారు. వారు ఏదైనా ఒక సబ్జెక్టు మీద మాట్లాడాలి అన్నా వారికి ఏదైనా సమాచారం కావాలన్నా అందుబాటులో ఉండాలి. పార్లమెంటులో దీనికి ఒక సిస్టమ్ ఏడాప్టు అయివుంది. అక్కడున్న లైబ్రరీలో ఒక రిసెర్చి వింగు కావలసిన ఇన్‌ఫర్మేషను, సబ్జెకు కావలసిన పుస్తకాలు అన్నీ రెడీగా ఉంటాయి. ఎవరైనా మెంబరు అడిగినప్పుడు ఆ సాయంకాలానికో ఆ మరునాడు పొద్దునకో ఇవ్వ గలుగుతారు. అలాంటిది ఒకటి మనం ఇక్కడ తయారు చేసి రిసెర్చి వింగు ఒకటి మనలై బ్రరీలో కూడా పెట్టి ఎస్టాబ్లిష్ చేయాలి. పార్లమెంటుకి వెళ్ళి స్టడీ చేసివస్తే మంచిదని సూచిస్తున్నాను.

ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ చాలా అవసరం. ఒక మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టడానికి లాండు ఎంక్వైరు చేయాలి అంటే అది రెవిన్యూ డిపార్టుమెంటు చేయాలి లేదా సిటీస్‌లో హౌసింగు కన్‌స్ట్రక్షన్ జరగాలి అంటే లాండు ఎక్విజిషన్ ఆఫీసరు టౌను ప్లానింగు ఆఫీసరు తొలుక్కా అభిప్రాయం కావాలి. తరువాత కన్‌స్ట్రక్షన్ జరగాలి. ఈ ముగ్గిరి కోఆర్డినేషను కావడానికి 3 ఏళ్ళు పడుతుంది. ఒక్కొక్కసారి దానివల్ల కేంద్ర ప్రభుత్వ నుంచి

వచ్చిన లోన్స్ గాని ఇతర సహాయాలు గాని లేప్స్ అయిపోయిన సంఘటనలు అనేకం ఉంటాయి. ఈ మూడు డిపార్టుమెంటుల వాళ్ళు మీటింగులో కూర్చొని వెంటనే డిసైడ్ చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకు జరగాలి. ఫైల్స్ ఎందుకు అంత కాలం తిరగాలి. వాళ్ళలో కోఆర్డినేషను ఎందుకు ఉండదు? పంచాయితీ సమితులలోను అక్కడా యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఉంటాయి. వాటికి డిస్‌బర్స్‌మెంట్ అథారిటీ అగ్రికల్చర్ డిపార్టుమెంటు. దానికి అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు. యుటిలైజేషన్ సర్టిఫికెటు పంపించకపోతే బి. డి. ఓ. మీద చర్య తీసుకోవాలి అంటే అగ్రికల్చర్ డిపార్టుమెంటుకి అవకాశం లేదు. పంచాయితీరాజ్ డిపార్టుమెంటు దగ్గర ఎక్కౌంట్స్ ఉండవు. కోఆర్డినేషన్ లేక సంవత్సరాల తరబడి అది జరగదు. ఇది ఆడిట్ ఎట్లా జరుగుతుంది? మిస్ ఎప్రొప్రియేషన్ ఉంటే డిటెక్టు చేయడం ఎట్లాగ? ఫండ్స్ డైవర్టు చేయడం జరిగితే ఎట్లా డిటెక్టు చేస్తారు; అందుచేత ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ ఉండాలి. డైరక్టరేటు నుంచి సెక్రిటేరియట్‌కి ఏదైనా ప్రపోజల్ పోతే డైరక్టరు వ్రాసినదాని మీద సెక్రిటేరియట్‌లో ఎల్. డి. సి స్క్రూటిని నైజ్ చేసి మార్కు చేయాలి. అది అట్లా ఎందుకు? సెక్రిటరీ డైరక్టుగా డైరక్టరుతో ఎందుకు మాట్లాడకూడదు. అది డైరక్టుగా డీలు చేసి ఎందుకు వెంటనే డిస్‌పోజు చేయకూడదు. డైరక్టరు పంపించిన ప్రపోజలుకి సెక్రటరీ కన్విన్స్ అయితే అవుతాడు లేకపోతే లేదు. అది వెంటనే డిస్‌పోజు చేయవచ్చు కదా. అట్లాంటి పద్ధతి ఏర్పాటు చేస్తేమంచిది. పబ్లిక్ హెల్తులో క్లాస్ 4 ఎంప్లాయీస్ కావాలనిప్రపోజలు పెట్టి 2, 3, ఏళ్ళు అయింది. ఫైలు క్రిందకు పైకి తిరుగుతోంది. కష్టపడి ఫైనాన్సు డిపార్టుమెంటుకి పంపిస్తే అది అక్కడ సెక్రిటరీకి రాకుండా ఫైనాన్సు డిపార్టుమెంటులో డిప్యూటీ సెక్రిటరీ 2, 3 ఏళ్ళు అయిన తరువాతఇప్పుడు క్వెరీ వేసి పంపించాడు. ఇది అంతా ఎందుకు చెప్పండి. ఫైనాన్సు డిపార్టుమెంటు మున్సిపల్ హెల్తు డిపార్టుమెంటు కావలసిన మిగతా డిపార్టుమెంటు కలిసి కూర్చుని డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషనను పిలిచి 5, 10 నిమిషాలలో చేయాలంటే అది చేయవచ్చు కదా. కాగితాల మీద తిరగడం ఎందుకు? అది ఎందుకు డిలే అవ్వాలి? అలాగే 1-1-72 నాటికి రెండు సంవత్సరాల సర్వీస్ ఉంటే వాళ్ళకి సర్వీస్ కమీషను అవసరం లేకుండా డిపార్టుమెంటల్ టెస్టు పెట్టి వాళ్ళను రెగ్యులరుగా తీసుకోవాలని ఒక పద్ధతి సెక్రటేరియట్‌లో అమలు జరుగుతోంది. ఆ విషయంలో ఇతర డిపార్టుమెంట్లు ఎవరు అప్లయి చేస్తే వారికి ఆ కన్సెషన్ ఎక్స్‌టెండు చేయడం జరుగుతోంది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు అప్లై చేస్తే వారికి, సివిల్ అసిస్టెంట్స్ సర్జన్ అప్లయిచేస్తే వారికి కన్సెషన్ ఇచ్చి మైనింగు అండ్ జియాలజి డిపార్టుమెంటు వాళ్ళు రిక్రూటు చేయడం ఆలస్యమైందని వాళ్ళు వెనుక బడడం జరిగింది. ఇదంతా ఎందుకు? యూనిఫారమ్‌గా అందరికీ అది అప్లయిచేసే అవకాశం ఉండవచ్చు కదా. ఇట్లాంటివి అన్నీ మనం సరి చేసుకోవలసిన అవసరం ఉంది. మనం

రాశెన్ మెషనరీని దగ్గర పెట్టుకొన్నాము. దానిని స్ట్రీమ్ లైను చేయాలి తుప్పు వదిలించాలి. బాపట్ల సమితి ప్రెసిడెంటుకి, బి. డి. ఓ కి వారు చేసిన ట్రాన్స్‌ఫర్స్ తప్పు వాటిని రిడ్రాప్టు చేయాలి. అని ఇక్కడినుంచి టెలిగ్రాఫిక్ ఆర్డర్స్ పోతే 5 నెలలు ఇంప్లిమెంటు చేయక పోతే సబ్ కలెక్టరు రాంగు ఇంటర్‌ప్రిటేషను ఇచ్చుకుంటె కలెక్టరుని, జిల్లాపరిషత్తు సెక్రటరీని పిలిచి డైరెక్టుగా మినిష్టరుగారు మాట్లాడితే 5 నెలలు అయినా అది అమలు జరగ లేదు. నిన్న నీ ఉద్యోగం తీసేస్తాము ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వమని వ్రాస్తే 5 నిమి షాలలో జరిగింది. నిన్న అమలు జరిగింది. 5 నెలలు ఎందుకు పట్టింది? దాంట్లో ఎంతమంది టీచర్స్ లైఫ్‌తో చెలగాటం ఆడాడో చూడండి? అటు వంటి ఆఫీసరును డిస్‌మిస్ చేసి మళ్లీ ఎక్కడా ఉద్యోగం ఇవ్వకుండా చేయాలి. గవర్నమెంటు ఆర్డరుని ఇంప్లిమెంటు చేయకుండా 5 నెలలు త్రొక్కిపెట్టి అట్లా రాజ్యపరిపాలన చేస్తున్న వ్యక్తిని ఏమి చేయాలి. అలాగే వేట పాలెం బి.డి.ఒ భార్యాభర్తలను చెరో చోటా వేస్తే గవర్నమెంటు 5 ఉత్తరాలు వ్రాసినా ఇంప్లి మెంటు చేయలేదు. ఎమ్.ఎల్.ఏ రిప్రజంటు చేశాడు, డిపార్టుమెంటు సెక్రటరీస్ వ్రాశారు. మినిష్టరు వ్రాశారు. అయినా ఇంప్లిమెంటు చేయలేదు. అటు వంటివాడిని వదిలిపెట్టితే ఇక అతని రాజ్యానికి హద్దు ఏమి ఉంటుంది?

12-00 noon మేము కొన్ని రిప్రజెంటేషన్స్ ఇస్తూ ఉంటాము. వాటికి వెంటనే ఎక్‌నా లెడ్జిమెంటు రావాలి. తరువాత వారము, 10 రోజులలో అది ఏ స్టేజిలో ఉందో తెలియజేస్తూ జవాబు రావాలి. నాకు మొన్న మీ ఉత్తరం అందింది, వానిని మేము క్రిందికి పంపించాము అని నేను వ్రాసిన 6 మాసాల తరువాత ఒక జవాబు వచ్చింది. కొంతమంది ప్రామ్‌టుగా రెస్పాన్స్ ఇస్తున్నారు. కొంత ఇంప్రూవ్ మెంటు ఉంది, నేను కాదనడంలేదు. మంత్రులలో కూడా జవాబు ఇచ్చే అల వాటు కొంత వచ్చింది. కాని ఇంకా క్రింద డిపార్టుమెంటులో చేయవలసింది చాల ఉంది. అది ఒక ఇంపెడిమెంటుగా ఉంది. దానిని స్ట్రీమ్‌లైన్ చేయవలసి ఉంది. కొంతమంది ఇక్కడ నేను ఉపన్యాసం ఇస్తే అది పట్టుకొని పని చేసి నాకు జవాబు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. జీలాజికల్ సర్వే వాటర్ రిసో ర్సెస్ వాళ్లు నా ఉపన్యాసం ఆధారంగా సర్వే చేసేసి మళ్లీ నాకు రిప్లైకూడా ఇచ్చారు. మీరు మీ ఉపన్యాసంలో చెప్పారు, మేము సర్వే చేశాము, ఫలానా చోట మేము వాటర్ డిటెక్టు చేశాము అని వ్రాశారు. ఇట్లా చేస్తే మనకు ఎంతో హాయిగా ఉంటుంది. ఇంకొక కొంతమంది మాత్రం మీరు ఆరునెలల క్రితం ఎవరో సబ్ ఇన్స్‌పెక్టరుని గురించి మీ ఉపన్యాసంలో చెప్పారట, ఆ సబ్ ఇన్‌స్పెక్టరు ఎవరు అని ఆరునెలల తరువాత మళ్లీ అడుగుతారు. ఇటువంటివి చాల సీరియస్ విషయాలు. వీటన్నిటినీ మనం చాల జాగ్రత్తగా ఆలోచించాలి.

ఆరు సూత్రాల పథకానికి సంబంధించి ఒక విషయం చెప్పాలి. దీనిలో ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యేర్పాటు చేయడానికి వీలుగా ఆర్టికలు 32 వ సవరణను 1973 లో యిన్‌కార్పొరేట్ చేశాము. మన రాష్ట్రంలో ట్రిబ్యునల్,

[illegible] లో ఆర్డరు చేశాము. 1973 లో రాజ్యాంగ సవరణ వస్తే 1975 మే లో మనము ఆర్డరు యిష్యూ చేశాము. ఇంతవరకు ఆ ఆర్డరు యింప్లిమెంటు కాలేదు. ట్రిబ్యునల్ ఏర్పడలేదు. లోకల్ కేండిడేట్స్‌కు ప్రిఫరెన్స్ యివ్వాలని పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డరు 18-5-1975 లో వేశారు. రూల్స్ కూడా ఫ్రేమ్ చేశారు. వాటిని యిక్కడ టేబుల్ మీద పెట్టలేదు. రూల్స్ ఫ్రేమ్ అయినప్పటికి చాలా దూర ప్రాంతాలకు యిప్పుడు కూడా ఉద్యోగులను బదిలీ చేస్తున్నారు. ఈ ఆర్డరు వచ్చిన తర్వాత లోకల్ కేండిడేట్స్‌గా తీసుకొని రెండు జిల్లాలలోనో ముందున్న వారిని ఎడ్జస్ట్ చేయడానికి అవకాశం ఉన్నప్పుడు గిరిత్రిప్పుకెతూ యీ రకంగా బదిలీలు చేయడం మంచిది కాదు. మధ్యప్రదేశ్ ఔట్ సైడ్‌లో కూడా ఉంది. ఈ కన్‌ఫ్యూజన్ వల్ల రిప్రజంటేషన్స్ యెక్కువవుతున్నాయి. లిటిగేషన్స్ యెక్కువవుతున్నాయి. అందుచేత అనవసరంగా యిబ్బంది కల్గించకుండా యీ లోకల్ కేండిడేట్స్ విషయంలో మీరు వెంటనే యెందుకు చేయరో? దానిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఆ ట్రాన్స్‌ఫర్ యిప్పటికీ కూడా రూల్స్‌కు భిన్నంగా జరుగుతున్నాయనేది దృష్టిలో పెట్టుకోవాలి. ఆ రూల్స్ వెంటనే టేబుల్ మీద పెట్టాలి. రెండవ విషయం సమాచారశాఖ డిపార్టుమెంటు గురించి చెప్పాలి. దీనిలో యింప్రూవ్‌మెంట్ ఉంది. పబ్లిసిటీలో జర్నల్ పద్ధతిలో చక్కని లాంగ్వేజి, చక్కని ప్రజంటేషన్ యిచ్చి మంచి పద్ధతిలో చేస్తున్నారు. చాలా సంతోషం. ఫొటోస్ విషయంలో మాత్రం కొంత బేలన్స్ చేయండి. వాటిని యెన్నాళ్ళ నుంచో చూస్తున్నాము. అందుచేత ఫొటోస్ విషయంలో వెరైటీ మార్చాలి, జనరల్స్ లాంగ్వేజి విషయంలో టూ మచ్ ఎడ్యుకేషన్ పనికిరాదు. ఇక సెన్సార్ విషయం ఉంది, ఈ సెన్సార్‌షిప్ డిజరప్టివ్ ఫోర్సెస్‌కు వ్యతిరేకం. ఈ సెన్సార్‌షిప్ పాపులర్ మాసెస్ యొక్క డెమాక్రటిక్ లిబర్టీని కర్‌టైల్ చేసే సెన్సార్‌షిప్‌గా ఎమర్జ్ అయితే మాత్రం అది తప్పనిసరిగా రిబౌండు అవుతుంది. ఇక్కడ నుంచి వెడుతున్నాయి. మేము క్రిటిసిజం చేస్తున్నాము. క్రిటిసిజం గల్వనైజ్ చేస్తుందని దృష్టిలో పెట్టుకుంటే సిక్రిటిజం కర్‌టైల్ చేస్తే అది చాలా నష్టం జరుగుతుంది. అది పబ్లిక్‌కు, డిపార్టుమెంటుకు తెలియాలి, మంత్రులకు తెలియాలి. అలా చేస్తేనే యేదైనా యిచ్చినటువంటి సజెషన్ క్రిటిసిజమ్ గేల్వనైజ్ చేస్తుంది. అటువంటి క్రిటిసిజంను, జెన్యూయిన్, హానస్ట్ సరియైన క్రిటిసిజంను దానిని ఆపటం వల్ల మన ప్రాసెస్ గేల్వనైజ్ కాదు ఇది స్టోర్ అవుతుంది. చివరకు మన ప్రోగ్రెస్ కూడా రిటార్డ్ అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని చేయాలని కోరుతున్నాను. ఉదాహరణ చెబుతాను ఐదుగురు కంటె యెక్కువమంది మాట్లాడడానికి పేర్లు యివ్వలేదు. యింట్రస్ట్ యెక్కడ వుంది? యేమీ లేదు. నేను మాట్లాడేది నా నియోజకవర్గంలో యెవరికీ తెలియదు. ఉరికే సోది చెప్పుకోవాలి. ఇక్కడ యెంతమంది వుంటారో తెలియదు. కోరం వుందో లేదో తెలియదు. ఇదివరకు మాట్లాడడానికి పేర్లు క్రిక్కిరిసి వచ్చేవి. మొన్న పేర్లు లేకుండా ఎడ్జర్న్ చేశారు.

ఈ స్థితి యెందుకు వచ్చింది? అనేది ఆలోచించాలి. ఆఖరుకు ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లో పాపులర్ ఎలిమెంట్స్‌ను పెట్టి ఆ రకంగా ఆఫీసర్స్ తోనే ఫిలిండెవలప్ మెంట్ కార్పొరేషన్ రాకుండా దానిని మరొక రూపంలో దీసుకురావాలి. దీనిని యెప్పుడు తీసుకువస్తారో తెలియదు. ఇన్షియల్‌గా చేసి నప్పటికి కూడా అనేక బర్డెన్స్ వున్నటువంటి ముఖ్యమంత్రిగారు, చీఫ్ సెక్రటరీ దీనిని కూడా నిర్వహించాలంటే చాలా బర్డెన్‌సమ్ అవుతుంది. కాబట్టి దీనిని మరొక రూపంలో తీసుకువస్తే మంచిది. ఎలక్షన్స్‌లో 89 పర్సంటు వోటింగ్ ప్రపోర్షన్ రిప్రజంటేషన్ యే పద్ధతిలో జరిగితే యీ మనీ పవర్‌ను తగ్గించే పద్ధతి అవుతుంది. దీనిని మనము సెంట్రల్ గవర్నమెంటుకు రికమెండ్ చేసి ఆ రకమైనటువంటి మార్పు యెన్నికలలో తెచ్చే ప్రయత్నం చేయాలి. అది ఒకటి మాత్రం ముఖ్యమైనది. మనీపవర్ అంటే రాజ్య సభ నుంచి రావాలంటే మనం 2 లక్షల రూపాయలు యిచ్చి యెవరినైనా వెతుక్కోవాలి. ఎం. ఎల్. ఎస్. నుంచి ఎలక్ట్ అయ్యేవారికి ఖర్మ ఆటా పట్టింది.

శ్రీ జె వెంగళరావు:—ఈసారి కాఫీ ఖర్చు లేకుండా కూడా ఎలక్ట్ అయ్యారు,

శ్రీ వి, శ్రీకృష్ణ:—వచ్చారు, అందుకనే ఎంతమంది యెంత బాధపడు తున్నారో కొంతవరకు మీకు తెలిసి ఉండవచ్చును. అక్కడ మంచి చాన్స్ పోయింది. ఎందుకంటె అది జరుగుతోంది. దీనిని యెక్కడ ఆపగలుగుతున్నాము? దానిని దృష్టిలో పెట్టుకోవాలి, అందుకనే యీ టూరిజంలో యీ స్టార్ హోటల్సుకు మీరు డబ్బు యిచ్చే పని చేయకుండా టూరిస్ట్ సెంటర్స్ డెవలప్ చేయండి. ఈరోజు తుంగభద్ర వైపు, మైసూరు వైపున జపాన్ మోడల్‌లో హెచ్చుతగ్గులు లేని భూమిలో ఒక మంచి పార్కును నిర్మించారు. దానిని మేము చూసి వచ్చాము, ఇటువంటిది నాగార్జునసాగర్ వైపుగాని, మరొకచోట గాని నిర్మించకూడదా అని అడుగుతున్నాను, ఆ విధంగా డెవలప్ చేయాలని కోరు తున్నాను. ఇటువంటి చక్కని టూరిస్ట్ సెంటర్స్‌ను నిర్మించి వచ్చే ప్రజలను ఆకర్షించే మంచి పబ్లిసిటీ యివ్వాలి. ఇప్పుడు హరియానా యిస్తోంది, రాజస్థాన్ యిస్తోంది చూడండి. దీనికి ఖర్చుపెట్టాలిగాని, 5 స్టార్స్, 6 స్టార్స్, 7 స్టార్స్ కు యిచ్చే డబ్బును దీనికి ఉపయోగించాలని చెబుతున్నాను. ఆఖరి విషయం ఏమి టంటే క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ కావాలి. మోడస్ ఆపరెండి గురించి మీకు తెలుసు, మాకు తెలుసు, అందరికీ తెలుసు. కొంతమంది టౌట్స్ యేర్పడి హోటల్స్‌తో మకాం పెట్టి జనాన్ని పంపించి ఆ మినిస్టరు చేత పని చేయిస్తాను. యీ మినిస్టరు చే పనిచేయిస్తానని డబ్బులుకొట్టె మోడస్ ఆపరెండై కొన్ని సంవత్సరాలు నుంచి జరుగుతోంది. దానిని పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తే వాళ్ళ మనుష్యులను పట్టుకొని చేస్తున్నవి అన్నీ బయటపడతాయి. ఇప్పుడు అథారిటేటివ్‌గా చెప్పను గానీ, చెప్పాలనుకుంటే ఆ ప్రాపర్ పర్సన్ యెవరో కన్వే చేసి చెబుతాను. యీ మోడస్ ఆపరెండి ఎం.ఎల్.ఏ ద్వారా జరుగుతున్నాయి. ఒకాయన [illegible]

వసూలు చేసి, నీళ్ళు అమ్ముతాడు. ఈ పని చేస్తానని ఒక్కడ పట్టుకు వస్తాడు. అందుచేత యీ రిజిస్ట్రేషన్ దగ్గర నుంచి కేబినెట్ దగ్గర నుంచి మంత్రుల దగ్గర నుంచి క్రింద వరకు ముందు యిక్కడేమైనా చూస్తే యీ క్రింద యేమైనా చేయ గలుగుతాము. ఇటువంటి మోడస్ ఆపరెండీ యెక్కడ ఉంటే అక్కడ దానిని జాగ్రత్తగా పట్టుకోకపోతే యిది ఆగదని చెబుతున్నాను. సెక్రటేరియట్ లెవెల్‌లో చాలా జాగ్రత్తగా స్ట్రీంలైన్ చేయాలి. ఏ ఆఫీసరు మీద కంప్లయింట్ వచ్చినా వెంటనే విచారణ చేయాలి. వెంటనే చర్య తీసుకుంటేనే అది సరి అవుతుంది. దానిలో హానస్టు, ఎఫిషియన్సీని తప్పితే ఫేవరిటిజం చూపకుండా అన్ని పరిస్థితులలో, అన్ని లెవల్స్‌లో చూస్తే చాలా బాగుంటుంది. ఆఖరికి పవర్‌ఫుల్ వెస్టెడ్ యింట్రెస్ట్సును అణగద్రొక్కకుండా మనము యేమీ చేయలేము. వీరిలో హేమాహేమీలున్నారు. నీవు ఆ పని చేయకపోతే నీ ఉద్యోగం ఉండదని మంత్రులను బెదిరించే హేమాహేమీలున్నారు. ఇటువంటి పవర్‌ఫుల్ ఎలిమెంట్సు రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. అటువంటి వారిని హద్దులలో పెట్టకపోతే చాలా కష్టం. అటువంటి పవర్‌ఫుల్ వెస్టెడ్ ఇంట్రెస్ట్సును క్రుంగ పెట్టడానికి మనం అనుకున్న రిఫారమ్స్ పెట్టి వారికి ఉన్నటువంటి ఎకనమిక్ పవర్‌ను తగ్గించకపోతే కరప్షన్ పోతుందనుకోవడం పొరపాటు. వారే దేశాన్ని కరప్టు చేశారు. కొంత వరకు కరప్టు చేసేవారు టాటా బిర్లా వారంతా దేశాన్ని కరప్టు చేస్తారు. పత్రికలను చేతులలో పెట్టుకుంటారు. ఈ నాడు పత్రికలకు రామనాథగోయింకా, కె.కె. బిర్లా ఛైర్మన్ అయ్యాడు. పత్రికలను ప్రచార సాధనాలను చేతిలో పెట్టుకొని మంత్రులను, ఎం.ఎల్.ఏలను ఎడ్మినిస్ట్రేషన్‌ను కూడగట్టుకొని యీ వెస్టెడ్ యింట్రెస్ట్సు స్ట్రీమ్‌లైన్ అయి ఉన్నాయి. దీనిని క్రుంగబెట్టకుండా యీ కరప్షన్ పోతుందనుకోవడం చాలా పొరపాటని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—అధ్యక్షా, నిన్న యీ రోజున గవర్నరు, మినిస్టరు, లెజిస్లేచర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, యిన్ఫర్మేషన్, డిపార్టుమెంటు వీటన్నింటి మీద గౌరవసభ్యులు కొంతమంది మాట్లాడారు. శ్రీ రాములుగారు, శ్రీ కృష్ణగారు కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేశారు. కొంతమంది అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నటువంటి లోపాలను, కరప్షన్ ఆఫీసర్స్ యొక్క యాటిట్యూడ్ వీటన్నింటి గురించి కూడా మాట్లాడారు. యివన్నీ నాకు తెలియని విషయాలు కావు. నేను కూడా మామూలుగా అధికారంలో ఉన్నంత కాలం కన్నా అధికారంలో లేకుండా ఉన్న యెక్కువ కాలం కాంగ్రెసులో కార్యకర్తగా పనిచేశాను. నాకు బాగా తెలుసు. ఎందుచేతనంటే ప్రజల యిబ్బందులు ఆఫీసరు యాటిట్యూడ్ యెట్లా ఉంటాయి, నాన్ అఫిషియల్స్ అంటే యెట్లా ఉంటారు, యిప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యీ అడ్మినిస్ట్రేషన్ దీనికి తగినటువంటి పని యెట్లా చేయాలి అనేది నేను 33 సంవత్సరాలుగా ప్రజా రంగంలో పని చేశాను. కనుక నాకు కూడా యీ కష్టాలు తెలుసు. ఇదివరకు ఉన్నటువంటి

డిపార్టుమెంట్, యిదివరకు ఉన్నటువంటి సెక్రిటరీస్, కలెకర్స్. యీటి ట్యూడ్ వేరుగా ఉండాలి. ఇప్పుడున్న పరిస్థితులు వేరు. వెనుకటి రోజులలో బ్రిటీష్ గవర్నమెంటువారి టైములో వారి దృక్పథం వేరుగా ఉండేవి. ఈనాడు ఆ దృక్పదం పనికిరాదు. ఆ విధంగా ఉండడానికి వీలులేదు. అప్పుడు ఆ బ్రిటీష్ గవర్నమెంటు రోజులలో లాండ్ రెవెన్యూ కలక్షన్, లా అండ్ ఆర్డర్ తప్ప ప్రజాక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలపట్ల కాని, బలహీనవర్గాల క్షేమంకోసం కాని, యే పనికి అవకాశం లేదు. ఈ నాటి పరిస్థితులు వేరు ఇప్పుడు దేశంలో అత్యవసర పరిస్థితులు కల్పించినతర్వాత ప్రధానమంత్రి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని కల్పించిన తర్వాత ప్రజలు అనేక ఆశలు పెట్టుకొని యీ కార్యక్రమాలు పట్ల చూస్తున్నప్పుడు యిప్పుడు ప్రభుత్వం యంత్రాంగం దీనికి తగినట్లుగా పెట్టలేకపోతే దీనికి అలవాలం కాదని చెబుతున్నాను. మొట్టమొదటిగా ప్రభుత్వోద్యోగులను విమర్శించే దానికి ముందు ముఖ్యమంత్రి, మంత్రులు అయిన మనం, మన డ్యూటీని మనము బాగా చేయాలి. మనం, ఆదర్శంగా ఉండి చేస్తే తప్పకుండా ప్రభుత్వోద్యోగులు 50 సరిఅవుతారు. మనమే రోజూ తప్పుడు రికమెండేషన్ చేసి, కరప్ట్ ఆఫీసర్స్‌ను సపోర్ట్ చేసి ఎవరైనా

12-10 p.m. పని చేయకపోతే వారి విమర్శలు మొదలు పెట్టినా, దానికి వాల్యు ఉండదు. ముఖ్యమంత్రిగా ఉండి నేను నా దగ్గరకు వచ్చిన ఫైల్ సంతకం పెట్టకుండా నా తల క్రింద ఫైల్స్ సంవత్సరాల తరబడి ఫైల్స్ పెట్టుకుంటూ, నిజంగా నేను డ్యూటి చేస్తాను అని చెపితే ఎవరు నమ్ముతారు. ముఖ్యమంత్రిగాని, మంత్రిగాని తన దగ్గరకు వచ్చిన ఫైల్ గంట కూడ ఆలస్యం కాకుండా డిస్‌పోజ్ ఆఫ్ చేసి ఆ ఫైల్ ఆలస్యం అయితే సెక్రిటేరియట్‌లో ఆ నాడు వారిని మనం శిక్షించడానికి అధికారం ఉంటుంది. వారు కూడ పరుగెత్తుతారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి ఫైల్ సాయంత్రానికి సంతకం పెట్టి సెక్రిటేరియట్‌కు వెడితే సెక్రిటరికి ఎన్ని గుండెలు ఉంటాయి ఫైల్ నాలుగు రోజులు పెట్టుకోడానికి. మన మీద చాల ఎక్కువ ఆధారపడి యున్నది. మినిస్టర్స్ మీద, కాబినెట్ మీద చాల ఎక్కువ ఆధారపడి యున్నది. మినిష్టర్స్ మీద, కాబినెట్ మీద, లెజిస్లేటర్స్ మీద చాల పెద్ద బాధ్యత యున్నది. మనం ఆదర్శంగా ఉన్నప్పుడు తప్పకుండా గవర్నమెంట్ ఆఫీసర్స్ ఫాలో అవకపోతే పీకి అవతల పారేస్తారు. దానిలో ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ రోజులు పోయినాయి. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ మేము దేవుడి కొడుకులము, మమ్మల్ని ఎవరూ అనడానికిఅనే రోజులు పోయినాయి. అవసరం అయితే తీసివేయడానికి గవర్నమెంట్ వెనకాడదని మనవి చేస్తున్నాను. మెషినరిని కదపడంలో ఈ గవర్నమెంట్ ఎప్పుడూ వెనకాడదు. కదిపి తీరుతుంది. కదపకుండా ఊరుకోమనే మాట మనవి చేస్తున్నాను. ఈ సంఘంలో అందరిని ఒక సారి మరమ్మతు చేయలేము. చాలమంది కరప్షన్ గురించి చెప్పారు. ఒకేసారి దీనినంతా మరమ్మతు చేసి దేవుడి కొడుకులను, దేవతలను తీసుకువచ్చి పెడుతున్నామని చెప్పడం లేదు. మార్పు మనలో రావాలి. మనకు తగినట్లుగా వాళ్లలో రావాలి అని మనవి చేస్తున్నాను. నిన్న శ్రీరాములుగారు మాట్లాడారు.

ఎంతమంది ఎమ్.ఎల్.ఎ. లు సమస్యల మీద చదివి చక్కగా మాట్లాడేవారు ఉన్నారు ? ఎంతమంది లైబ్రరిలో కాలుపెట్టి చదివేవారు ఉన్నారని మనవి చేస్తున్నాను. అసెంబ్లి మెంబర్స్‌కు యిప్పుడు యిచ్చిన సౌకర్యాలు ఎప్పుడూ యివ్వలేదు. నేను గర్వంగా చెప్పడం కాదు. నేను నిన్ననే శ్రీ కృష్ణగారికి, శ్రీ రాములుగారికి చెప్పాను. అవసరం అయితే రెవెన్యూ మినిష్టర్ గారు స్పీకర్ గారితో మాట్లాడి ఒక కమిటి వేసి లైబ్రరిని ఫూలుఎక్విప్‌డ్‌గా చేయడానికి నాకు అభ్యంతరం లేదు. రిసర్చి అండ్ రిఫరెన్సు వింగ్ పెట్టడానికి నేను వెనకాడనని చెప్పాను: మనం థరోగా స్టడి చేయాలి. సబ్జక్ట్ మీద మాట్లాడాలి. సబ్జక్టు వదలిపెట్టి ఎవరి మీదో కోపం ఉంటే, కోపం ఉన్న వాడు తీసుకువచ్చి ప్రశ్న యిస్తే ఆ ప్రశ్న వేయడం. లేనిపోని అబద్ధాలన్నీ యిక్కడ చెప్పడానికి, ఈ కార్యక్రమానికి మనం అవకాశం యివ్వద్దు. మనం ఒక లెవెల్‌కు, స్టాండర్డ్‌కు రెయిజ్ కావాలని మనవి చేస్తున్నాను. అట్లా స్టాండర్డ్ రెయిజ్ అయి మన తరువాత వచ్చిన వారికి మార్గదర్శకులుగా ఉండాలి. మనం ఎప్పుడూ శాశ్వతంగా యిక్కడ ఉండము. ఈ నాడు మనం చేస్తున్న పని, మనం మాట్లాడిన మాటలు యివన్నీ పర్మనెంట్ గా ప్రొసీడింగ్స్‌గా ఉంటాయి. మన కన్న ముందు ఉన్న మహానుభావులు ఏట్లా మాట్లాడారు ఏమి, వారు ఎట్లా ఉపన్యాసాలు చెప్పారు. వారు ఎట్లా క్వశ్చన్సు వేశారు అని చదువుతారు. మన తరువాత వచ్చే తరం వారికి మనం ఆదర్శంగా ఉండాలని మనవి చేస్తున్నాను. ఆ రకంగా చేయడానికి ప్రయత్నం చేయండి. నేను ఒక్క మాట అడుగుతున్నాను. కోపపడబోకండి. ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్ హాస్టలులో ఒకసారి చూడండి. ఎన్ని గాంబ్లింగ్ డెన్సుగా నడుస్తున్నాయి అని అడుగుతున్నాను. ఫెయిర్ ప్రూఫ్ యిన్నది. ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సులో పోలీసులు ఎంటర్ కానక్కర లేదని యున్నది. ముందు మన యిల్లు చక్కబెట్టుకోడానికి ప్రయత్నం చేయండని మనవి చేస్తున్నాను. నేను ఆర్డర్సు ఇవ్వబోతున్నాను. అవసరం అయితే రెయిడ్ చేయమని కమిషనర్‌కు ఆర్డర్స్ యివ్వబోతున్నాము. ఎమ్.ఎల్.ఎస్. కొంత మంది క్వార్టర్స్ తీసుకొని రెంట్స్‌కు యిచ్చుకొని గాంబ్లింగ్ డెన్సు చేస్తున్నారు. ముందు మన యిల్లు సరిచేసుకోవాలి. మన యిల్లు సరిచేసుకోకుండా యితరుల మీద రాళ్లు వేయడానికి మనకు హక్కు ఎక్కడ నుంచి వచ్చింది? అట్లాంటి వారే గట్టిగా ఉపన్యాసాలు చెబుతారు కరప్షన్ గురించి. ఇవన్ని సరిచేసి ఆదర్శంగా మనం ఉండనంత కాలం మన మాటకు విలువ ఎక్కడ వస్తుంది? ఎవరిని విమర్శిస్తున్నానని అనుకోబోకండి. ముందు మన యిల్లు సరిచేసుకోవాలి. ఇప్పుడే శ్రీ కృష్ణ గారు చెప్పారు. ఎంతో మంది ఫ్యాన్స్ వీరంతా ఉన్నారని. వీరంతా ఎమ్.ఎల్.ఎ. హాస్టల్‌లో తిరుగు తున్నారని చెబుతున్నాను. ఇవన్ని సరిచేసి మార్గదర్శకంగా ఉన్నప్పుడే ఆఫీసర్స్ తప్పకుండా తీసుకువస్తాను. శ్రీ రాములుగారు అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో చక్కని సూచనలు చేశారు. నేను కూడా ఆదే లైన్సులో థింక్ చేస్తున్నాను. వారు చెప్పిన లైన్స్‌లో మూడు కమిటీలు వేశాము. ఆ రికమండేషన్సు వచ్చిన తరువాత రెండు నెలలలో ఆ ఓవర్ ఆల్ చేసి కంప్లీట్ గా అమలు చేస్తాను అని

మనవి చేస్తున్నాను. జి.ఎ.డి. మీద గతసారి రిప్లయి చేసినప్పుడు రెవిన్యూ బోర్డు అబాలిష్ చేస్తాను అని చెప్పాను. రిపోర్టు వచ్చినది. రెవిన్యూ మినిష్టరుగారు దానిని చూస్తున్నారు. రిపోర్టు సబ్ మిట్ అయి 15, 20 రోజులు అయింది. గవర్నమెంట్ కు త్వరలో వస్తుంది. రెవిన్యూ బోర్డు తీసివేసి ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలి? విలేజి అడ్మినిస్ట్రేషన్ కంప్లీట్ గా ఓవరాల్ చేయకపోతే మనం ఏమి చేసినా లాభం లేదు, పటేల్ పట్వారీలు ఉన్నారు. దానిని ఎట్లు రిఫారమ్ చేయాలి. సెక్రటేరియేట్ లో ఉన్న దానిని ఎట్లా చేయాలి. సెక్రటేరియేట్ ను ఎట్లా కదపాలి. డిపార్టుమెంటు హెడ్స్ ను, సెక్రటేరియేట్ ను మెర్జి చేయాలనే ఆలోచిస్తున్నాము. వయబుల్ యూనిట్స్ గా అడ్మినిస్ట్రేషన్ తీసుకురావడానికి పంచాయతీ సమితి, తాలూకా ఆఫీసులను కోటర్మినస్ చేయాలని ఆల్ మోస్టు ఆల్ డెసిషన్ తీసుకొని రెవిన్యూ మినిష్టరుగారు వర్క్ అవుట్ చేస్తున్నారు. జూన్ సమావేశంలో మనం కూర్చున్నప్పుడు ఫైనల్ షేప్ యివ్వగలుగుతామనే నమ్మకం యున్నది. మన మీద రాష్ట్ర ప్రజలు ఆశ పెట్టుకొని ఎన్నో కార్యక్రమాలు స్తున్నారు. దానికి తగినట్లుగా నడవవలసిన బాధ్యత మినిష్టర్స్ మీద యున్నది. గవర్నమెంటు మెషినరీ మీద యున్నది. డిలేస్ వల్ల ఎంత నష్టం వస్తున్నదో నేను చెబుతాను. 25 లక్షల రూపాయలతో కట్టవలసిన ప్రాజెక్టు మన క్వారీస్ రెస్పాన్సిబిలిటీ తీసుకోకుండా పోవడం వల్ల, డిలేస్ అవడం వల్ల కోటి రూపాయలదాకా పెరిగిపోతున్నది. కాస్ట్ ఎస్కలేషన్ వల్ల. నిన్న శ్రీరాములు గారు చెప్పారు. నాకు తెలుసు. ఏ ఆఫీసర్ కూడా రెస్పాన్సిబిలిటీ సుకొని డెసిషన్ తీసుకొనే దశలో ఉన్నారా అని. డెసిషన్ మేకింగ్ చాల లోపంగా యున్నది. అందుకోసమే చెప్పాను. ఫైల్ మీద నోటింగ్ పనికిరాదు. ఏదైనా సరే యిద్దరు సెక్రటరీస్ కూర్చుని మాట్లాడుకోవాలి. అవసరం అయితే ఫోన్ లో మాట్లాడుకోవాలి. తీసుకోకపోతే వీలు లేదు అని. ఇదివరకే సెక్రటరీస్ మీటింగు అని పిలిచి చెప్పడం జరిగింది. ప్రతినెల ఒకసారి చీఫ్ సెక్రటరి, సెక్రటరీస్ ను పిలిచి కూర్చోబెట్టి ఈ ప్రాబ్లెమ్స్ అన్నీ తీసుకొని వెంటనే డెసిషన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకొన్నాము. ఆ ప్రకారంగా జరుగుతుంది. నాకు తీరికగా ఉన్న టైమ్ లో డెవలప్ మెంట్ డిపార్టుమెంట్స్ కొన్ని ఉన్నాయి. నేను ఒక్కొక్కరిని పిలుస్తాను. ఇరిగేషన్ డిపార్టుమెంట్, పవర్, రోడ్స్ అండు బిల్డింగ్స్, అగ్రికల్చర్ డిపార్టుమెంట్, రూరల్ డెవలప్ మెంట్, స్మాల్ ఫార్మర్ నిట్లాంటివి కొన్ని డిపార్టుమెంట్స్ మీద అప్పుడప్పుడు నేను సెక్రటరీస్ ను పిలిచి, ఏమిటి మీ డిఫికల్టీస్, ఎక్కడెక్కడ బాటిల్ నెక్స్ ఉన్నాయి. మీకు డబ్బు ఉన్నదా లేదా మీ ఎస్టిమేట్స్ శాంక్షన్ అవుతున్నాయా లేదా, ఎక్కడ ఆగిపోయినాయి అని తెలుసుకొని అవసరం అయితే తొందరగా ఆర్డర్సు యిచ్చి తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సిస్టమేటిక్ గా స్ట్రీమ్ లైన్ చేయాలని మూడు కమిటీలు వేశాము. ఫైనాన్స్ డిపార్టుమెంట్ ఆటంకం లేకుండా, ఎస్టిమేట్స్ అన్నీ పెరగకుండా చూడాలని. ఉదాహరణ చెపుతాను మొట్టమొదటి కమిటీ. Rationalisation of Andhra Pradesh Public works Code to ensure

quicker execution of works. పాత పి. డబ్లు. డి. కోడ్ యున్నది. దానిని మార్చి సింప్లిఫై చేసేందుకు ఆర్డర్స్ కూడా యిచ్చాను. చీఫ్ ఇంజనీర్స్ సూపరింటెండింగ్ యింజనీర్స్ ఎగ్జిక్యూటివ్ యింజనీర్స్‌కు యిదివరకు ఉన్న పవర్స్ రెట్టింపు చేస్తూ ఆర్డర్స్ యివ్వడం జరిగింది. ఆ ఫైల్స్ మాటిమాటికి సెక్రటేరియేట్‌కు వచ్చి వర్క్ శాంక్షన్ కాకుండా ఆగిపోయే యిబ్బంది యున్నది. అది లేకుండా ఆర్డర్స్ యివ్వడం జరిగింది. కోడ్ కూడా సింప్లిఫై చేయడానికి కమిటి వేయడం జరిగింది. To examine the present financial procedures and delegation of more financial powers and to make recommendations for toning up the administration.—వీళ్లు కమిటి మీట్ అయ్యారు. కొన్ని రికమండేషన్సు కూడ యిచ్చారు. కొన్ని అవుతున్నాయి. రెండు మాసాలలో ఫైనలైజ్ చేసి కంప్లీట్‌గా టోన్ అప్ చేయాలి. సింప్లిఫై చేయాలి. మాటిమాటికి కాగితాలు క్రిందకి తిరిగి ఊరికే ఫైల్స్ పెరిగిపోకుండా నోట్‌లో చూడాలనే ఉద్దేశ్యంతో, నోటింగ్ కూడా అసిస్టెంటు సెక్రటరి లెవెల్‌లోనే తీసుకోవాలి, నిన్న వారు చెప్పిన సూచన యిదివరకే ఆలోచించాము. ఆ కార్యక్రమం జరుగుతుంది.కొంత వెనుకటి కన్న కొంత మార్పు ప్రభుత్వ యంత్రాగంలో ఉన్న మాట నిజం కొంత పని జరుగుచున్నది. డిస్ట్రిక్టు లెవెల్స్‌లో కలెక్టర్స్ చూస్తున్నారు. కొంతమంది చెప్పారు. కలెక్టర్స్‌గా కుర్రవాళ్ళను వేస్తే యిన్ఎక్స్‌పీరియన్స్‌డ్‌గా ఉన్నారు. బ్రిటిష్ గవర్నమెంట్ టైమ్‌లో 10 సంవత్సరాలు అయినా లేనిదే కలెక్టరుగా వేయలేదు. ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్స్‌ను వేయాలని చెప్పారు. నా అనుభవంలో మనవి చేస్తున్నాను. కొంతమంది కుర్రవాళ్లే ఐనప్పటికి బాగా పనిచేసే వారున్నారు. కొంతమంది పది సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికి మొద్దులు ఉన్నారు, ఎవరిని విమర్శిస్తున్నాను అనుకోవద్దు. ఆ యా పర్సన్స్‌పై ఆధారపడి ఉంది. కొంతమందికుర్రవాళ్లను మొదటిసారి కలెక్టర్లుగా వేస్తే బాగా పనిచేసినవారున్నారు. మనుష్యులలో ఉండే లోపాలు కొన్నిచోట్ల ఉన్నాయి. వారిలో కొంతమంది బాగా ఆనెస్ట్ పీపుల్, సర్వీస్ చేసేవారు ఉన్నారు. ఐతే నాన్ అఫీషియల్సును చూసేసరికి ఎలర్జిక్‌గా ఉంటారు. నాన్‌అఫీషియల్స్ చెప్పేది వింటేనే తమ గౌరవానికి భంగం శాసనసభ్యుల ప్రభావానికి లోబడినట్లు అవుతుంది అనుకునేవారు. అటువంటి అభిప్రాయం మంచిది కాదని చెబుతున్నాను. కాలం మారింది, పబ్లిక్ రిలేషన్స్ బాగా పెట్టుకోండి. వారుచెప్పింది వినండి. కాన్‌షెన్స్‌కు తోచింది చేయండి అని చెబుతున్నాం. రిప్రజెంటేషన్స్ వినము. నాన్‌అఫీషియల్ దొంగలు, చెడ్డవారు అనే అభిప్రాయం మంచిది కాదు. ఈ కాలానికి అటువంటి వారు పనికిరారని చెబుతున్నాను. వారు మారకపోతే మారేటట్లు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఎమర్జెన్సీ వచ్చిన తరువాత ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు చేయడంలో చాలామ ది జిల్లా కలెక్టర్లు బాగా పని చేసారు. మెషినరీ బాగా టుప్ ఐనది. కొద్ది చోట్ల కొన్ని లోపాలు ఉన్నప్పటికి బాగా ఎఫిషియంట్‌గా చేసారని చెప్పడానికి సంతోషంగా ఉంది. వారుకూడా 12-20 p.m

మన కుటుంబాల నుంచి వచ్చినవారే. వనుష్యులో ఉండే లోపాలు వారిలో కూడా ఉన్నాయి. కొంతమంది బాగా పని చేస్తున్నారు. ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు పేదవారికి, బలహీన వర్గాలకు అందచేయాలని అహోరాత్రములు పనిచేసి చక్కగా చేసిన వారున్నారు. అనధికారులు, అధికారులు అనే తేడా లేకుండా అందరిని కలిపి కార్యక్రమం చేయించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెడుతున్నాం. ఎక్కడ లోపాలున్నాయో వాటిని తొలగించటానికి కాని ప్రొసీజర్సు సింప్లిఫై చేసి యంత్రాంగాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రత్యేకించి సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పనిచేస్తుంది. మన పై కూడా పెద్ద బాధ్యత ఉంది. మంచిపని చేయడానికి ఒక రోజు ఆలస్యమైనప్పటికి ఎంతో నష్టం వస్తుంది. మంచి పని చేసేటప్పుడు తొందరగా చేస్తే పేదవారికి లాభం కలుగుతుంది. మూడు సంవత్సరాల క్రితం రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక మీద 90 కోట్లు ఖర్చు చేస్తుంటే ఈ నాడు 300 కోట్లు ఖర్చు చేస్తున్నాము. దీనికి తగినట్లు యంత్రాంగం మువ్ కావాలి. ప్రొసీజరు సింప్లిఫై చేయాలి. ఎగ్జిక్యూషన్‌లో బాగా డైనమిక్‌గా పనిచేయాలి. యంత్రాంగాన్ని ముందుకు తీసుకువెడతామనే మాట మనవిచేస్తున్నాను. సెక్రటరీలు కాని చీఫ్ సెక్రటరీ కాని ప్రొసీజరు ప్రకారం బిజినెస్ రూల్సు ప్రకారం వారిష్టం వచ్చినట్లు ఒపీనియను వ్రాయవచ్చు. కాని వారు మినిష్టరును కాని చీఫ్ మినిష్టరును కాని ఓవరూలుచేయడానికి వీనులేదు. నేను ఏదైనా ఇరెగ్యులర్ ఆర్డరు వేయవచ్చును. దానికి వారు నా దృష్టికి తీసుకురావచ్చును. ఔట్ ఆఫ్ ది వేగా వేసినట్లు ఉంది, రీకన్సిడర్ చేయాలని చెప్పవచ్చు. కాని ఫైనల్ ఆర్డరు అనేది వేసిన తరువాత ఇంప్లిమెంట్ చేసి తీరవలసిందే. అట్లా ప్రతి ఆర్డరు ఇన్ని రోజుల లోపల ఇంప్లిమెంట్ కాకపోతే యాక్షన్ తీసుకోవాలని ఆర్డర్లు ఇచ్చాము. చీఫ్ సెక్రటరీ దీనిని రివ్యూ చేయాలి. అవసరమైన చోట్ల సెక్రటరీలను పనిష్ చేయాలని కూడా ఆర్డర్లు ఇచ్చాము. వారికి ఓవర్‌రూల్ చేసే అధికారం లేదు. ఇండిపెండెంటుగా వారి అభిప్రాయం వ్రాయవచ్చును. మంత్రులు కాని ముఖ్యమంత్రి కాని ఒక్కొక్కప్పుడు ప్రెషర్స్‌లో తప్పుడు ఆర్డరు వేసే ప్రమాదం వుంది. రాజకీయంగా ఎవరైనా చెప్పినప్పుడు స్టే ఇవ్వవచ్చును. అది ఇరెగ్యులర్ కావచ్చు. ఒకప్పుడు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కూడా కావచ్చు. అటువంటి సందర్భాలలో తప్పకుండా ఎడ్వైజ్ చేయాలి. నేను ఎప్పుడైనా ఆర్డరు వేసినప్పుడు ఏదైనా ఇరెగ్యులారిటీ అందులో ఉంటే అది నాదృష్టికి తెచ్చినప్పుడు ఆర్డరు రెక్టిఫై చేసుకుంటాను. అటువంటి ఎడ్వైజ్ ఎవరు ఇచ్చినా సంతోషిస్తాను. ఫైనల్‌గా ఆర్డరు వేసిన తరువాత దానిని ఇంప్లిమెంట్ చేయాలి. దానిని ఆపే అధికారం ఎవరికి లేదు. ఒకవేళ అది తప్పుడు ఆర్డరైతే దానివల్ల వచ్చే కష్టనష్టాలను నేనే ఫేస్ చేయాలి. ఇప్పుడు సెక్రటేరియటు లెవెలులో అట్లాగే జరుగుతోంది. ప్రతి నెల రివ్యూ చేసుకుని బాగా కార్యక్రమాలు చేసుకుంటున్నామని మనవి చేస్తున్నాను. ఆర్డరు వేయాలి, సబ్‌మిటెడ్, ఫార్వార్డెడ్ అనే వ్రాతలు మానివేయాలని శ్రీ రాములు గారు చెప్పారు. ఈ విషయమై నిర్ణయం తీసుకున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీరాములు గారు ఒక ముఖ్యమైన సూచన చేసారు. కొత్తగా రిక్రూటయ్యే వారికి ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకమైన ప్రీ-సర్వీసు ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పారు. డెవలప్‌మెంటు ఓరియంటేషనుతో బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసే సందర్భంలో సర్వీసులో ఉండేవారికి సరైన ట్రైనింగ్ ఇవ్వడానికి ఒక ఇనిస్టిట్యూట్ పెట్టాం. ఆ కార్యక్రమం కూడా జరుగుతోందనే మాట చెబుతున్నాను. పర్సనల్ ఫైల్సు గురించి చెప్పారు. నేను వారు చెప్పిన దానితో పూర్తిగా ఎగ్రీ అవుతున్నాను. నిజంగా వీటిని తీసివేయాలి. ఆల్టర్నేటుగా ఇవాల్యుయేషన్ ఎట్లా చేయాలి? డైరక్టుగా అప్పాయింటింగ్ అథార్టీ చేత చేయించాలా, లేక కమిటీని వేసి చేయించాలా అనేది ఆలోచిస్తున్నాము. నేను కూడా చూస్తున్నాను. ఈ పర్సనల్ ఫైల్స్ అనేవి వ్రాసేవారి లైక్స్ డిజ్‌లైక్స్ బట్టి ఉంటాయి. చెడ్డ ఆఫీసరు పర్సనల్ ఫైలు బాగా ఉంటుంది. ఆనెస్టు ఆఫీసరు పర్సనలు ఫైలు హి ఈజ్ ఎరోగంట్, కేర్‌లెస్ అంటూ ఇటువంటి రికార్డులలో వ్రాసే అలవాటు పదాలు వాడుతూంటారు. వంగి వంగి దొంగ సలాములు కొట్టాలి. వానికి పర్సనల్ ఫైలు బాగుంటుంది. ఆనెస్టు ఆఫీసరు సప్లయిసు ఇవ్వడు, కొంత ఎరోగెంట్‌గానే ఉంటాడు. ఆనెస్టుగా ఉండేవాడు తల ఎందుకు వంచాలి? డిజ్‌ఆనెస్టు ఆఫీసరు వంగి వంగి సలాములు కొట్టి పర్సనల్ ఫైలు బాగా వ్రాయించుకొంటాడు. దీనిని మార్పు చేయవలసి ఉంది. నా దృష్టికి అటువంటివి వచ్చినప్పుడు ఎక్స్‌పంజ్ చేయిస్తూంటాను. వారి కెరీర్ పాడు చేయకూడదు. ఐ. ఏ.ఎస్. వారు, యంగ్ ఆఫీసర్స్, కొత్తగా రిక్రూటైనింగై వచ్చి జాయనైన వాడు. ఇంకా 30 సంవత్సరాలు సర్వీసు చేయవలసినవాడు. ఇప్పుడే కండమ్న్ చేస్తే ఫ్రస్టరేటు ఐపోతాడు. ఏదైనా తప్పు చేస్తే పిలిచి ఇది తప్పు, ఇట్లా చేయవద్దు, కాలం మారింది, బాగాచెయ్యి, నీవు అభివృద్ధిలోకి రావాలి పిలిచి చెప్పాలి. మొదటి దశలోనే దెబ్బ కొట్టారంటే జీవితం అంతా ఫ్రస్టరైటైపోయి పనిచేయకుండా పాడైపోతారు. నిజంగా దుర్మార్గుడైతే పనికి రాని కరప్టు ఫెలో అయితే తప్ప మిగతా వారిని రెక్టిఫై చేయాలి తప్ప పొట్టపై కొట్టకూడదు. ఇది నా అభిప్రాయం. శ్రీరాములు గారి సలహాను బాగా ఆలోచిస్తానని చెబుతున్నాను. ఈ మధ్యనే సర్వీస్ ఎసోసియేషన్ వారితో కూడా మాట్లాడి లోయర్ లెవల్సులోని అనుభవం కూడా కావాలని అడిగాను. ఎట్లా సింప్లిఫై చేయాలని అడిగాను. ఇట్లా ఐతే స్పీడ్ అప్ అవుతుందా మీ అభిప్రాయాలు ఇవ్వాలని అడిగాను. ఇస్తామని అన్నారు. ఇక మినిష్టర్ల టూర్సు గురించి చెప్పారు. మినిష్టర్ల టూర్సు అనేవి శాసన సభ్యులపై 75 శాతం ఆధారపడి ఉంటుంది. నిజంగా మా ప్రాణాలు తీసేస్తారు. దీనిని ఓపెన్ చేయడానికి రండి, దానికి పునాది రాయి వేయడానికి రండి అంటూ దయచేసి అడగవద్దు. దండలు వద్దు, ఊరేగింపులు వద్దు, శాలువాలు కొట్టించవద్దు. ఏజిల్లాకైనా వెడితే రెండు మూడు రోజులు కూర్చుని అక్కడి సమస్యలు సాల్వ్ చేసి రావా[illegible]

ప్లాట్ ఏమైనా చేయగలిగితే బాగుంటుంది. సినిమా హాలు పునాదిరాయి వేయడానికి మంత్రి ఎందుకు? ఈ సారి మంత్రులకు కోపం వచ్చినా సరే అని స్ట్రిక్టుగా చెప్పడం జరిగింది— శాసన సభ జరుగుతుండగా నా పర్మిషన్ లేకుండా బైటకు వెళ్ళడానికి వీలు లేదని, ఫలానా మంత్రి గారికి పర్మిషన్ ఇవ్వండి. ఆయన తెనాలిలో పునాది రాయి వేయాలి అని నా దగ్గరకు వచ్చారు. దీనిని ఎంకరేజి చేయవద్దు అంటున్నాను. దండలు, ఊరేగింపులు, అధికారంలో ఉండగా వచ్చేవే తప్ప అధికారంలో నుండి దిగిన తరువాత ఎవరూ దండలు వేయరు, ఊరేగింపులు జరపరు.

శ్రీ సి. వి. కె. రావు:—వారి పక్షం వారికి ఆ విషయం చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :— నాకు తెలుసు. ఎమ్. ఎల్. ఏ. ల మంత్రులను ఊరేగింపులకు వాటికి ఆహ్వానించకుండా నాతో సహకరించి. నేను మంత్రులకు ఒకసారి చెబుతాను, నేను కూడా అమలు చేస్తాను. సాధ్యమైనంత వరకు వృధాగా టూర్స్ చేయకుండాను, ఒక వేళ టూర్ చేస్తే అక్కడ ఆ జిల్లాకు కొంత మేలు చేసి కొన్ని ప్రాబ్లమ్స్ వారు స్టడీ చేసేట్లు నేను ఏర్పాటు చేస్తాను. శ్రీ రాములు గారు అంతా బాగానే చెప్పారు గాని చివరికి సంజయ గాంధి గారి టూరును గురించి ఒక మాట చెప్పారు. దానికి నా సమాధానం ఏమిటంటే నేను మొదట కాంగ్రెసు వాడిని తరువాత చీఫ్ మినిష్టరుని. అది బాగా గుర్తుంచుకోవాలి. కాంగ్రెసు ఆర్గనైజేషను తరుఫున గుంటూరులో ఒక మహాసభ జరిగితే దానికి నేను ఆయనా కలిసి వెళ్ళాము. నేను ఆయనతో వెళ్ళడం కాదు. మేమిద్దరము అక్కడకు కలిసి వెళ్ళాము. ఎయిర్ కండీషను కోచి గవర్నమెంటు వేయలేదు ప్రయివేటుగా రిసిప్షను కమిటీ వారు ఆయన కోసం కోరారు. అందుకని వేశారు అంతేకాదు. జనం ఉంటే స్పెషల్ ట్రైను కూడా నడిపి ఉండే వాళ్ళం దీనికి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అది ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. అవసరమైతే చార్టర్డు ప్లెయిను వేయడానికి కూడా వారు సిద్ధపడ్డారు. కాని అది అక్కర లేదని చెప్పటం జరిగింది. డబ్బు ఖర్చు అంతా వాళ్ళే భరించారు. అక్కడ కాంగ్రెసు మహాసభలు జరపడం సంజయ గాంధి గారిని ఆహ్వానించడం మీకు తెలుసు. నేను అధ్యక్షత వహించాను. మేము అంతా కాంగ్రెసు పార్టి హోదాతో అక్కడకు వెళ్ళాము. దాని కోసం టి. ఏ. కూడా డ్రా చేయలేదు. మీరు ఆ అనుమానం ఏమీ పెట్టుకోవద్దు. మేము ఇండిపెండెంటుగా ముఖ్య మంత్రులము అయిన వాళ్ళము కాము. మాకు ఆ హక్కు లేదు. కాంగ్రెసు ఆర్గనైజేషను ద్వారానే మేమంతా ఎమ్. ఎల్. ఏ. లు అయ్యాము. ఆ పార్టీ ఉన్న మీదటనే మేము చీఫ్ మినిష్టర్స్ అయ్యాము పార్టీ ఆర్గనైజేషన్ తరపున సభకు వెళ్ళే అధికారం మాకు ఉంది, దానిని మీరంతా విమర్శించ వలసిన అవసరం లేదు. విమర్శించే అవకాశం కూడా దేవుడు మీకు ఇవ్వలేదు. మేమెవ్వరమూ దాని కొరకు టి. ఏ. డ్రా చేయలేదు,

Sri A. Sriramulu:—Two Ministers sat there. In what capacity did they sit there. Because they told the Press that they had made elaborate arrangements, thousand lorries were requisitioned—if they had gone in their individual capacity and not in the capacity of the Ministers using their official position, it amounts to misuse of power.

శ్రీ జె. వెంగళరావు:—అఫిషియల్ పొజిషన్ ఎందుకు వస్తుంది. అఫిషియల్ పదవి ఎక్కడ దాచుకోవాలి. నేను అక్కడ కాంగ్రెసు పార్టీ సభ్యుడిగా ఉపన్యాసం ఇచ్చేప్పుడు నా ముఖ్యమంత్రి పదవిని ఎక్కడ నిపెట్టి పోవాలి? అది ఇంట్లో తగిలించి రావాలా? ఆ పదవి నా వెంటే వస్తుంది. దానిని ఎట్లా తీసేయమంటారు? దానిని కారులో పెట్టి నేను మీటింగుకు వెళ్ళనా? అట్లా వెళ్ళడానికి వీలు లేదు.

శ్రీ సి. వి. కె. రావు:—శాసన సభ సమావేశం జరుగుతూ వుండగా వెళ్ళడం మంచది కాదు. మీరు స్వామ్యంగా ఒప్పుకోవలసింది. మీరు హెల్ప్లెస్ అంటే నేను ఒప్పుకునేవాడిని. ఇటువంటి విషయం ఒకప్పుడు ప్రకాశం పంతులు గారు ఉన్నప్పుడు ఆయనను ప్రశ్నిస్తే ఆయన ఒప్పుకున్నాడు..........

శ్రీ జె. వెంగళరావు:—మీకు అడిగే హక్కు ఉంది. నాకు జవాబు చెప్పే హక్కు కూడా ఉంది. నేను సామాన్యంగా ఎసెంబ్లీ జరిగేప్పుడు మీకన్నా ముందు ఎసెంబ్లీకి వస్తాను. మీకన్నా వెనక ఇంటికి వెడతాను. నాకు ఎసెంబ్లీ అంటే మంచి రెస్పెక్టు వుంది. Assembly is the highest body. నేను దానికి ఎప్పుడూ డిస్‌రెస్పెక్టు ఇచ్చే మనిషిని కాను. మా మంత్రులను పంచువల్‌గా ఎటెండ్ అవమంటున్నాను. నేను పంచువల్‌గా ఎటెండు అవుతాను. నేను రిప్లైస్ తృప్తికరంగా చెప్పకపోతే అసలు నేనే తృప్తి పడను. స్పీకరుగారి పర్మిషన్ తీసుకొని వెళ్ళే హక్కు నాకు ఉంది. నేను అట్లా పర్మిషన్ తీసుకునే వెళ్ళాను. దానిని గురించి ప్రశ్నించ వలసిన అవసరం లేదు. అది మీరు రేజ్ చేసినప్పుడు స్పీకరుగారు మీకు జవాబు చెప్పారు.........

మనం యిప్పుడు తెలుగు భాషను అధికార భాషగా పెట్టుకున్నాము. తెలుగు టైపు రైటర్లు లేకపోవడం వల్ల ఇబ్బంది వచ్చింది. సుమారు 10 వేల టైపురైటర్లు కావలసివచ్చింది. ఇప్పటికి 600 టైపురైటర్లు పెట్టాము. ఈ సంవత్సరం 2000 దాకా దొరుకుతున్నాయి. జిల్లా స్థాయిదాకా పెట్టాలను కుంటున్నాము. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా ట్రాన్స్‌లేషను చాద స్తంగా ఉండ కూడదు. రోడ్డు అంటే రోడ్డు అని రైలు అంటే రైలు అని వ్రాయవచ్చు. చాదస్తం ఏమీ లేదు. కొంత మంది సభ్యులు ఏ.సి.బి. ఫంక్షన్స్ గూర్చి గూడ మాట్లాడారు. ఏ.సి.బి.లో ఉన్న వేకెన్సీస్ అన్నీ కంప్లీటుగా ఫిలప్ అయినాయి. త్వరం అభ్యాగానే పని చేస్తూ ఉంది. ఇది వరకు వాళ్ళకు ఒక యిబ్బంది ఉండేది. ప్రభు అది పర్మిషన్ ఉంటేనేగాని సెర్చ్ చేయడానికిగాని సీజ్ చేయడానికిగాని వీలుండేది

కాదు. ఇప్పుడు ప్రభుత్వం ఆ రెస్ట్రిక్షన్ తీసివేసి సు ఓ మోటో మీద వారు ఎన్‌క్వయిరీ చేసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. సి.వి.కె.రావు గారు చాల మాట్లాడారు. మన రాష్ట్రంలో ఎమర్జన్సీని నేను ఎక్కడా దుర్వినియోగం చేయ లేదని నేను మీకు హామి ఇస్తున్నాను. ఎక్కడైనా ఎమర్జన్సీని మిస్‌యూజ్ చేసినట్లు ఒక్క ఇన్సిడెంటు చెప్పండి నేను రెక్టిఫై చేసుకుంటాను. సి. వి. కె. రావు గారు ఎప్పుడు వస్తే నేను కాదన్నాను. ఈ వేళ వారు పెరోలు ఇమ్మని కాగితం తెచ్చి యిచ్చారు. నేను ఇచ్చాను. నేను వారంటే చాల రెస్పెక్టు నిస్తాను. వారు అక్కడ కూర్చున్నప్పుడే కా స్త అన్నీ మరిచిపోతూ ఉంటారు. ఎమర్జన్సీవల్ల ఈ నాడు దేశానికి మేలే జరిగింది గాని అపకారం జరుగలేదు. దాని వల్ల కా స్త క్రమశిక్షణ ఏర్పడింది. డిపార్టుమెంట్స్‌లో కొంత బాధ్యతతో పని చేయడం అది జరుగుతోంది. దేశం ముందుకు వెళ్లడానికి ఎమర్జన్సీ బాగా పనికి వచ్చింది. దాని వల్ల మనకు ఎక్కడా నష్టం కలగలేదు. లేకపోతే దానివల్ల మనకున్న హక్కు లన్నీ పాడైపోవు. దీనివల్ల ఎవరికి ఇబ్బంది కలగదు. రంగదాసుగారు గాని సి.వి.కె. రావుగారు గాని యిక్కడ చాల గట్టిగా మాట్లాడుతారు. వాళ్లని మేము ఎప్పుడైనా ఏమైనా అన్నామా?

శ్రీ సి.వి.కె.రావు:—మీరు ఏమి చేస్తాను. మమ్మల్ని కూడా జైలులో పెడతారు. అంతేకదా.

శ్రీ జె. వెంగళరావు:—మిమ్మల్ని ఎందుకు పెడతాను. తిండి దండగ. మిమ్మల్ని రంగదాసు గారిని జైలులో పెట్టి నేను బియ్యం దండగ ఎందుకు పెట్ట కుంటాను. నేను ఆ పొరపాటు చేయను. మీ ఇద్దరూ కూడా తెలివైన వాళ్ళే. ఇక్కడ మాట్లాడుతారుగాని బయట మట్లాడారు. నాకు అది కూడా తెలుసు. లాండు రిఫారమ్స్ విషయంలో హాసన్‌గారు ఒకమాట చెప్పారు. ముస్లిమ్స్‌కి దానివల్ల ఇబ్బంది కలిగిన మాట నిజమే. రేపు 27వ తారీకు నాడు లాండు రిఫామ్స్ మీద డిస్కషన్ వస్తుంది. అప్పుడు ఈ పాయింటు కూడా డిస్కషన్‌కి వస్తుంది. దానికి నేను తుణ్ణంగా స్టడీ చేసి రిప్లయి ఇస్తాను. పెర్సనల్ లా లో ముస్లిమ్స్‌కి కొంత ఇబ్బంది కలిగింది. నాకు తెలుసు. మేజర్ సన్స్‌కి మిగితా వాళ్లతోబాటు షేర్ దొరకని మాట నిజమే. నాకు తెలుసు అప్పటికి ఏక్టు పాస్ అయిపోయింది. నేను ఈ వేళ ఒక్క సెక్షన్‌గూడా ఎమెండు చేసే అవకాశం లేదు. 27న శ్రీరాములుగారు, పరశురామ నాయుడుగారు, అంతా డిస్కస్ చేస్తారు. అవసరం అయితే కేంద్రప్రభుత్వానికి వ్రాసి వాళ్ల పర్మిషన్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాను. సాధ్యమైనంతవరకు హిందూ ముస్లిమ్ అనేటటువంటి యిబ్బంది లేకుండా ఈ కార్యక్రమములో నిష్పక్షపాతంగా చూస్తాను.

పీడింగ్ బోట్ ఆఫీసర్ల గురించి మాట్లాడినారు. ఇదివరకే చెప్పాను. దాని మీద కమిటీలు వేశాము. త్వరలోగా ఆలోచించి న్యాయము చేస్తాము. దానిలో వేరే యిబ్బంది ఏమీ లేదు. ఉస్మానియా యూనివర్శిటీగురించి చెప్పారు. రీకన్సిడర్

చేయాలని వైస్ ఛాన్సలర్ గారిని రిక్వెస్ట్ చేయగలను. అంతకంటె దానిలో ఏమీ చేయడానికి లేదు. ఆంధ్రప్రదేశ్ గెస్ట్‌హౌస్ గురించి చాలమంది మాట్లాడినారు. హైదరాబాదు గెస్ట్ హౌస్‌ని కేంద్రప్రభుత్వము తీసుకొన్నది. ధర యింకా కుదర లేదు. మనము ఒక కోటి యాభై లక్షలు అడిగితే వారు 60 లక్షలు యిస్తామంటున్నారు. ఒక కోటి వరకు వస్తుందనుకొంటున్నాము. ఇప్పుడున్న గెస్ట్ హౌస్ మనకు చాలదు. మినిస్టర్స్ బ్లాక్‌లో కొద్ది రూమ్స్ వున్నాయి. మిగతాది పాత బ్లాక్. సౌకర్యాలు లేవు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వము అశోకా రోడ్ నంబరు 3 లో 5 ఎకరాల భూమిని యిచ్చారు. తిరుపతి దేవస్థానము, మనము, స్టేటు సెక్టారులో వున్న పరిశ్రమలు కలిసి ఒక కోటి రూపాయల ఖర్చుతో గెస్ట్ హౌస్ నిర్మించాలని, అక్కడ ఆంధ్రఫుడ్ యివ్వాలని ప్రయత్నముతో వున్నాము. వర్క్ ఏప్రిల్, మే నెలల్లో స్టార్ట్ అవుతుంది. మన రాష్ట్రముతరఫున వున్న స్పెషల్ కమీషనర్ గురించి చెప్పారు. అయన యిక్కడ వుండగా ఛార్జెస్ వున్నాయని అక్కడకు పంపించారు. అక్కడ బాగానే పని చేస్తున్నారు. మన పనులన్నీ అవుతున్నవి. మన ఆఫీసర్లను ఎక్కడకు పంపించినా అక్కడ ఎట్లా పనులు అవుతున్నవి రెవ్యూ చేస్తున్నాము. ప్రతి పార్లమెంటు సెషన్‌ముందు ఒక నోట్‌ని సర్క్యులేట్ చేసి మన పార్లమెంటు మెంబర్లను బ్రీఫ్ చేయాలని శ్రీకృష్ణ గారుచెప్పారు. అట్లాగే బ్రీఫ్ చేస్తున్నాము. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు కూడ వారిని పిలుస్తున్నాను. పార్లమెంటు మెంబర్లనే కాకుండా మన ఆంధ్ర ఐ. ఏ. యస్. ఆఫీసర్స్ సెక్రటేరియట్‌లో ఎవరైతే పని చేస్తున్నారో వారినందరిని భోజానానికి పిలిచి మన ఆంధ్ర ఇంటరెస్ట్స్ కాపాడాలని చెప్పి వారితో ఎక్కువ సంబంధము పెట్టుకొంటున్నామని మనవిచేస్తున్నాను. కరప్షన్‌గురించి మాట్లాడినారు. కరప్షన్ లేదనడము లేదు. ఒక్కసారి తగ్గించడము సాధ్యం కాదు. ఎంత తక్కువ చేయడానికి వీలు వుందో అంత తక్కువ చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. సభ్యులు కూడ కరప్షన్‌ని తక్కువ చేయడమ్లో సహకరిస్తారని అనుకొంటున్నాను. 6 పాయింట్ ఫార్ములా గురించి చెప్పారు. అన్ని అమలు అయినవి. అమలు కానివి ఎక్కడా లేదు. ట్రిబ్యునల్ అప్పాయింట్‌మెంటును గవర్నమెంటు ఆఫ్ ఇండియా, చీఫ్ జస్టిస్ ఆఫ్ సుప్రీమ్ కోర్టు చేయాలి. తొందరగా అవుతుందనే మాట చెబుతున్నాను. దానికి సంబంధించిన రూల్స్ టేబుల్ మీద పెట్టలేదని అన్నారు. దానికిరూల్స్ లేవు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు టేబుల్‌పైన పెట్టాము. దాని ప్రకారమే జరుగుతున్నది. సర్వీసెస్‌లో ఏమీ యిబ్బంది లేకుండా తెలంగాణా, ఆంధ్ర ఎంప్లాయీస్‌కి తృప్తి కలిగే విధంగా చేశాము. 1, 2 లోపాలు వుంటే మా దృష్టికి తీసుకురండి. నేను పెర్సనల్‌గా చూస్తున్నాను. 7, 8 సం. రాలుగా స్టాగ్నేట్ అయివున్న కేసులలో కూడ ఇప్పుడు ప్రమోషన్స్ దొరికాయి. రెండు అసోసియేషన్స్ లీడర్సుతో మాట్లాడు తున్నాను. వారు చాలా తృప్తిగా వున్నారు. 6 పాయింట్ ఫార్ములా డబ్బు గురించి చెప్పారు. ఇంతవరకు ప్రతి సంవత్సరం డెవలప్‌మెంట్ బోర్డ్ మీట్

అయి స్కీములను తయారుచేసి ప్రతి ఐటమ్‌కి ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ తీసుకొనవలసి వచ్చేది. రెగ్యులర్‌గా చేసుకొనే స్కీములను మీరే చేసుకోండి. ఏదైనా డీవియేషను వుంటే పంపించండి అని ఈ మధ్య హాక్సర్‌గారితో మాట్లాడితే చెప్పారు. ఇర్రిగేషను వర్క్‌కి శాంక్షన్ లేక ఆగిపోయిన వాటన్నింటికి ఇప్పుడు శాంక్షన్ దొరకినది. డబ్బు ఖర్చు అవుతున్నది. డెవలప్‌మెంటు కమీటీల చైర్మన్లు బాగానే పని చేస్తున్నారు. 6 పాయింట్ ఫార్ములా క్రింద వచ్చిన డబ్బునంతా ఖర్చు పెడుతున్నాను. ఎక్కడా యిబ్బంది లేదు. బాగా లాభము పొందడానికే ప్రయత్నము చేస్తున్నాము. లా డిపార్టుమెంటు గూర్చి శ్రీ రాములు గారు రంగదాసుగారు చెప్పారు. డిపార్టుమెంటును స్ట్రెన్‌థెన్ చేయాలనే ఆలోచిస్తున్నాము. ఎ.సి.బి.కి పోలీసు డిపార్టుమెంటు నుంచి కాకుండా డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పెడితే బాగుంటుందని శ్రీ అమరనాథ రెడ్డిగారు చెప్పారు. నేను హోమ్ మినిష్టరుగా ఉన్నప్పటి నుంచి ఆలోచిస్తున్నాను. ఎ.సి.బి. చాల చిన్న డిపార్టుమెంటు. డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకుంటే 10 మంది డి.యస్.పి.లలో 5 మంది చెడ్డవారు అయితే వారు రిటైర్ అయ్యేవరకు వారు అక్కడే వుంటారు. వారిని ఎక్కడకు పంపించడానికి వీలు వుండదు. ఇబ్బంది అవుతుంది. డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ద్వారా కాకుండా పోలీసు డిపార్టుమెంటులో, ఆనెస్ట్ ఆఫీసర్లను తీసుకోవాలని డెసిషన్ తీసుకున్నాము. యస్.బి.సి.ఐ.డి. కి ఇంటెలిజెన్స్‌కి, విజిలెన్స్ వింగ్‌కి వెళ్లడానికి ఇదివరకు భయపడేవారు. ఇప్పుడు అక్కడ పని చేస్తున్న వారికి స్పెషల్ అలవెన్సును గ్రాంటు చేశాము. ఇప్పుడు వాటికి కూడా చాలా మంది వెడుతున్నారు. అందువల్ల ఎ.సి.బి.కి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ మంచిది కాదని మనవిచేస్తున్నాను. కన్సల్టేటివ్‌న్స కమిటీలు ఫంక్షనింగ్‌గూర్చి శ్రీ కృష్ణగారు చెప్పారు. బాగా పని చేయడానికి కృషి చేస్తాము. అసెంబ్లీ రూల్స్ కమిటీవారు చేసిన రూల్స్ అమలులోకి వచ్చినవి. హరిజనులు, ట్రైబల్స్, వెనుకబడిన తరగతులవారి సంక్షేమం కోసము స్పీకరుగారు 3 కమిటీలను నామినేట్ చేసే అవకాశం వుంది. గవర్నమెంటు, కలెక్టర్సు చెబుతున్న దాని ప్రకారం ఏమైనా వారి సంక్షేమం కోసం జరుగుతున్నదా లేక అబద్ధము చెబుతున్నారా అనేది స్పీకరు నామినేట్ చేసిన ఈ 3 కమిటీలు ఆ యా ప్రదేశాలను చూసి పరిశీలించే అధికారము వుంది. పార్లమెంటులో దీనికి ఒకే కమిటీగా వుంది. మనము 3 కమిటీలను వేశాము. అసెంబ్లీ కమిటీ కాబట్టి వారు టూర్ చేసి స్పీకరుగారికి రిపోర్టును యిచ్చే అవకాశము కలిగినది. కన్సల్టేటివ్ కమిటీలు బాగా పని చేస్తాయి. కార్పొరేషన్స్, ఫెడరేషన్స్ గూర్చి చెప్పారు. సింగిల్ మాన్ కమిటీగా కాకుండా ఎక్కువ మందిని వేయాలని చెప్పారు. తప్పకుండా ఎక్కువమందిని వేస్తాము. తప్పకుండా చెక్ చేస్తాము. భీమవరం మునిసిపాలిటీ గురించి చెప్పారు. అక్కడున్న ఇంజనీరును ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆయనే కావాలని కొంతమంది యమ్.యల్.ఏలు రికమెండేషను తీసుకువచ్చారు. కమీషనర్లను వేయాలని రిప్రజెంటేషన్ వచ్చినది. వేశారనుకుంటాను.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఇంజనీరే కమీషనర్ ఇన్‌ఛార్జిగా వున్నారు. ఆయన చేసిన ఫ్రాడ్ పట్టుకొన్నారు.

శ్రీ జె. వెంగళరావు:—ఆయనను ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆయనను అక్కడే వుంచాలని రికమెండేషనుతో వచ్చారు. థరో ఎంక్వయిరీ చేయాలని చెబుతాను. నేను మరచిపోయాను అనుకోకండి. భీమవరం నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడం తెలుసు. రికమండేషన్ వచ్చినది తెలుసు. గవర్నమెంటు ప్లీడర్స్ గవర్నమెంటు ఇంటరెస్ట్స్‌కి దెబ్బకొడుతున్న విషయము వుంది. లాండ్ ఎక్విజేషన్‌కి సంబంధించిన కేసుల విషయములో దెబ్బకొట్టడం జరిగింది. ఇండస్ట్రీకి లాండ్ తీసుకుంటే ఆ కేసు కోర్టుకి వెళ్లినపుడు అవతల పార్టీతో కొల్యూడ్ అయి, 75 లక్షలు ఎక్స్‌ట్రా కాంపెన్సేషన్ ఇవ్వాలని అని కోర్టు తీర్పు యిస్తే గవర్నమెంటు ప్లీడరు ఏమీ మాట్లడలేదు. రూ.75 లక్షల మీద గవర్నమెంటు ప్లీడరుకు కమీషన్ దొరుకుతుంది. గవర్నమెంటు మునిగిపోతుంది. ఈ విషయాన్ని గవర్నమెంటుకి తెలియచేయ లేదు. సుప్రీమ్‌కోర్టుకి అపీల్‌కి వెళ్లే వరకు గవర్నమెంటుకి తెలియచేయలేదు. ఇదివరకు 3 మంది వుండేది 12 మందిని చేసి ప్రతి డిపార్టుమెంటుకి ఒక ప్లీడరును వేయాలని ఆలోచిస్తున్నాము. జిల్లాలో యిబ్బంది వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు గవర్నమెంటు ఇంటరెస్ట్‌కి దెబ్బకొడుతున్న విషయము తెలుసు. దీనిని గురించి ఆలోచిస్తున్నాము. క్వశ్చన్‌కి ఇక్కడ ఆన్సర్స్ రావడము లేదనే విషయాన్ని చెప్పారు. రిప్లయిస్ రావాలి. సభ్యులను రిప్లయిస్ చెప్పి సంతృప్తి పరచకపోతే మేము అసెంబ్లీకి న్యాయము చేసిన వారంకాము. నేను నా సబ్జెక్ట్ మాత్రమే కాకుండా ఇతర మంత్రుల సబ్జెక్ట్స్ కూడ చదువుకొని వస్తాను. ఇక్కడ సభ్యుల ప్రశ్నలకు సంతృప్తికరమైన రిప్లయిస్ చెప్పకుండా వెడితే ఆనాడు నాకు తృప్తిగా వుండదు. బ్యాక్‌గ్రౌండ్ చదువుకొని చేస్తాను, చూస్తాను అని కాకుండా రిప్లయిస్ చెబితే సభ్యులు తృప్తి పడతారు. అదే మనందరికి ఆశయము. గవర్నమెంటు మెషీనరీని బాగా నడిపిస్తూ చక్కటి పరిపాలనను యిచ్చే డిమాండును మనము చర్చించాము. గౌరవ సభ్యులిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. ప్రొసీజరును సింప్లిఫై చేసి అడ్మినిస్ట్రేషను ప్రజలకు అందుబాటులో వుండే విధంగా చూస్తానని మనవి చేస్తూ కట్ మోషన్స్‌ని గౌరవ సభ్యులు విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

Sri Syed Hasan:—I had specicfially given an instance yesterday when I raised the point that in the Review Committee for weeding out, one person not below the rank of a Secretary should be appointed. What is the reply to this?

Sri J. Vengala Rao:—That is not possible. For every case, for every region, how can I appoint? There were Muslim Secretaries also when the weeding out was done.

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, నేను ముఖ్యంగా సమాచార, పౌరసంబంధ శాఖకు సంబంధించిన విషయాల గురించి చెప్పాలన్నప్పుడు అందరనూ ఆతురతతో

ఆందోళనలో వుంచిన సెన్సార్ షిప్ గురించి ప్రస్తావించవలసివుంది. దానిగురించి వివరంగా చెప్పాలనుకున్నప్పుడు నాకు కనీసం అరగంట అయినా సమయం ఇస్తే మంచిదనుకున్నాను. కాని అధ్యక్షా, మీరు నాకు పది నిముషాలే సమయం ఇచ్చారు కనుక ఈ సభ్యులను, ప్రజలను దృష్టిలో పెట్టుకుని తమకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. సెన్సారిషిప్ గురించి, ఎమర్జన్సి గురించి అవి ప్రజలకు ఎలా ఉపయోగపడిన సంగతుల గురించి తమరు అవకాశం చూసుకోని మరొకసారి నాకు సమాధానం చెప్పటానికి అవకాశం ఇస్తే వివరంగా మనవిచేయగలనని ఇప్పుడు విజ్ఞప్తిచేస్తున్నాను.

ఎమర్జన్సీకి, ప్రెస్ సెన్సార్ షిప్‌కు అవినాభావ సంబంధం వుందని వేరే చెప్పనవసరం లేదు. ఎమర్జన్సి ప్రెస్ సెన్సార్ షిప్ వచ్చిన తరువాత మొట్టమొదట సారిగా బడ్జెట్ సెషన్ దాదాపు 70 రోజులుగా జరుగుతున్నప్పుడు గతంలోసభ్యుల ప్రసంగాలు, ప్రవర్తనలు, వారు చెప్పే మాటలు ఎటువంటిశీర్షికలతో పత్రికలలో వచ్చేవో ఇప్పుడు పత్రికలలో వస్తున్న పద్ధతి చూస్తే వారు పడే బాధలో న్యాయం వుందని నేను అనుకుంటున్నాను. ఎమర్జన్సి రాకముందు పత్రికలు ప్రజలకు ఏ విధంగా దోహదం చేసినవి, ఎలా ప్రచురించినవి గౌరవసభ్యులు ఒక్కసారి తెలుసుకోవాలని ప్రార్థిస్తున్నాను. ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధిగారు వచ్చినప్పటి నుండిమొట్టమొదట స్ప్లిట్ ఇన్ కాంగ్రెస్ పార్టికిసంబంధించిన దేశంలోఒకమలువు వచ్చింది. తరువాత 1969 లో బ్యాంక్స్ నేషనలైజేషన్ వ్యవహారం వచ్చింది. బ్యాంక్స్ నేషనలైజేషన్‌ను బలపర్చిన పత్రికలు ఎన్ని వున్నాయో ఆలోచించండి. మన దేశంలో 64 ఇంగ్లీషు పత్రికలు వున్నాయి, వాటిలో నాలుగు పెద్ద పత్రికలు వాటి సర్క్యులేషన్ 48 పర్సంట్, అవి బ్యాంక్స్ నేషనలైజేషన్‌ను ఏవిధంగా బలపరచాయో జ్ఞాపకం చేసుకుంటే వాటి ప్రభావం, వారి ప్రవర్తన ఎలావుందో వేరే చెప్పవలసిన అవసరం లేదు. తరువాత ఎబాలిషన్ ఆఫ్ ప్రివి పర్సెస్ వచ్చింది. ఆనాడు పత్రికల రంగు బయట పడింది. 1971 లో మిడ్ టరమ్ పోల్ జరిగింది. దేశంలో గుత్తాధిపత్యం క్రింద పత్రికలు బిజినెస్ ఎంట్రప్రెనర్స్ చేతులలో వున్న పత్రికలు ఏమి ప్రకటించాయో జ్ఞాపకం చేసుకోండి. జ్యోతిష్యం చెప్పిన మాదిరి కాంగ్రెసు హతమైనది, ప్రజలందరూ కాంగ్రెసుకు వ్యతిరేకం అయ్యారు, ప్రధాన మంత్రి పదవిపోయిందనేవరకూ పత్రికలు ఎలాంటి ప్రకటనలు చేశాయో జ్ఞాపకం చేసుకోండి. అవిధంగా అన్‌రిస్ట్రిక్టెడ్ ఫ్రీడమ్ తీసుకుని గుజరాత్‌లో వచ్చిన సమస్యల గురించి, బీహార్‌లో వచ్చిన సమస్యల గురించి, శాసనసభా కార్యకలాపాలను గురించి, పార్లమెంటు వ్యవహారాలను గురించి ఎలా ఆనాడు ప్రచురించాయో నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీసి.వి.కె. రావు:—అవన్నీ దృష్టిలో వుంచుకొనే ఇప్పుడు కక్ష తీర్చుకుంటున్నారన్నమాట, ఇంకా ఎంత కాలం తీర్చుకుంటారో చెప్పండి.

శ్రీపి. రంగారెడ్డి:—అటువంటివాటికి హద్దుపెట్టడం ప్రజలకు మేలు చేయటమా, కీడు చేయటమా అనేది ఆలోచించండి. 1954 లో ప్రజాస్వామ్యానికి మణిపూస అయిన పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన మాటలు చదివి వినిపిస్తాను.

Addressing the All-India Newspapers Editors he said: "I have often welcomed what exactly is meat by freedom of Press than any body else. The more I have thought about it, the more I hove become convinced that there is no such thing as abstract freedom. Freedom is always accompanied by responsibility." అలాగే మహాత్మా గాంధిగారు చెప్పిన మాటలు కూడా చదివి వినిపిస్తాను. Gandhiji once said: The sole aim of Journalism should be service. The Press has a great power just as torrent water submerges the whole countryside and devastates crops." అవిధంగా ఈ పత్రికలు గతంలో జరిపిన దానివల్ల, దేశంలో వచ్చిన పరిస్థితులవల్ల, ప్రధానమంత్రి ఎమర్జన్సి అమలు జరపడం, దానితోపాటు పత్రికలపైన నిర్బంధాలు అనండి, నిబంధనలు అనండి, హద్దులు అనండి వారిని పెట్టటం ప్రజలకు మంచి చేస్తుందా చెడు చేస్తుందా అనేది ప్రధానంగా ఆలోచించండి. ఆ దృష్టితో చూడవలసిందిగా గౌరవసభ్యులను ఈ కొద్ది సమయంలో కోరుతున్నాను. ఇప్పుడు మన చర్చలకు సంబంధించి పత్రికలు బాగా ప్రచురించడం లేదు, కొంతమంది పేర్లే వేయడం జరుగుతున్నదని సభ్యులు కొందరు చెప్పడం జరిగింది. స్థూలంగా ఒక్క మాట మనవి చేస్తాను. ఇక్కడ జరిగే చర్చలు ప్రకటించకూడదని కాని, లేదా ఫలానావారిని ఎక్కువగా ప్రచురించండి, ఫలానావారిని తక్కువగా ప్రచురించండి అని కాని మాకు సంబంధించినంతవరకూ మేము అటువంటి సూచనలు గతంలో వారికి చేయలేదు, ఇప్పుడు చేయడం లేదు, భవిష్యత్తులోచేయమని చెప్పుతున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన చీఫ్ ప్రెస్ సెన్సార్ ఆఫీసర్ కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చారు. ఆ గైడ్‌లైన్సును దృష్టిలో పెట్టుకొని శాసనసభలో జరిగిన చర్చలు కాని, పార్లమెంటులో జరిగిన చర్చలు కాని మీరు ప్రచురించండి అని వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. పత్రికలవారు, జర్నలిస్ట్స్ సహకరిస్తూ వారు గైడ్‌లైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని, తమకు వున్న స్పేస్‌ను దృష్టిలో పెట్టుకొని స్వేచ్ఛగా ప్రచురిస్తున్నారు. కాని మొదట పార్లమెంటునుండి వచ్చేటటువంటి ప్రకటనలు కానివ్వండి లేదా కొన్ని పత్రికలలో రంగదాసుగారు 'ఈనాడు' అనే పత్రికలో అలుసో రేస్ అనే టటువంటిది వచ్చినదని మాట అన్నారు. ఆ విధముగా కూడా కాకుండా మన ఎసంబ్లీ, కౌన్సిలు సెషన్సు గురించి రిపోర్టింగ్ విషయములో ఏమయినా వ్యత్యాసము, పక్షపాతము జరిగిందా అనేది చూడండి. అటువంటి విషయము ఏదయినా చెబితే తప్పకుండా సవరించడానికి పూనుకుంటామని మనవి చేస్తున్నాను. 1.00 p.m.

శ్రీ కె. రంగదాసు:—అటువంటి పత్రికలు ఏమయినా వ్రాసినవి చూపిస్తే అయిబ్రెరీనుంచి తెప్పించి చూపిస్తాము.

శ్రీ పి. రంగారెడ్డి:—మీరు హిందూ చూడండి, విశాలాంధ్ర చూడండి ఆంధ్రపత్రిక చూడండి, ఆంధ్ర జ్యోతి చూడండి, ఈనాడు కూడా చూడండి. నేటి పత్రికలు కాకుండా గతములో పత్రికలు అన్నింటినీ చూడండి. కొత్త కొత్త

పత్రికలలో వ్రాస్తున్నారు. పత్రికలలో కూడా మార్పు వచ్చింది. సంతోషమే, అంగవైకల్యమునుంచి, ఆర్థిక పరిస్థితుల వరకూ అనుదినము పత్రికలలో వస్తున్నవి చదవండి. చదివి ఎవరికి ఏమి కావాలో నేర్చుకోనండి. నేను చెప్పేది ఏమి టంటే మన అసెంబ్లి ప్రొసీడింగ్స్ విషయమే చూసుకోకండి. ఇక్కడ మీరు మాట్లాడిన 30, 40 రోజుల స్పీచ్ పేపర్లలో రాలేదని బాధపడకండి: మనకు చాలా రోజులు ఉన్నాయి. ఈ ప్రెస్ కరస్పాండెంట్స్‌ని మీ మా ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి ప్రభుత్వము ఏమి చేస్తున్నది, ప్రజలు ఏమి అంటున్నారు అనే విషయాలను వారికి చూపండి. మీ మీ నియోజక వర్గములకు వారిని ఆహ్వానించండి. ఎక్కడ పొరపాటులు జరుగుతున్నవి, ఎక్కడ నష్టము వస్తున్నది అనేది మీరు వారిని ఆహ్వానించి చూపండి. వారికి మనకున్నటువంటి నేషనలైజ్ ట్రాన్స్‌పోర్టులో నెల్లూరు కానివ్వండి, చిత్తూరు కానివ్వండి, అదిలాబాదు కానివ్వండి ఎక్కడికయినా న్యూస్‌పేపర్లు తిరిగే ప్రాంతాలకు వారికి ఫ్రీగా తిరిగేందుకు కూడా సౌకర్యము కల్పగజేసాము, మీరు వారిని ఉపయోగించుకోండి. మీరు వారిచేత మీ మీ నియోజక వర్గములలో ఏమి జరుగుతోంది అన్న యదార్థ విషయములను వ్రాయించుకోండి. అక్కడ యదార్థ విషయములు పత్రికలలో వస్తే మీకు, మాకు, ప్రజకు అందరకూ కూడా చాలా ఉపయోగకరముగా ఉంటుంది.

శ్రీ సి. వి. కె. రావు:—మీరు చెప్పేది ఎట్లా ఉన్నదంటే ముందు పుష్పగుచ్ఛము ఉంచుకొని వెనకాల కత్తి పెట్టుకున్నట్లు ఉన్నది.

Sri P. Ranga Reddy:—My friend Mr. Hasan has said that discrimination has been shown in the release of advertisements to the Press, particularly to the Urdu Press. I will give the figures. During the year 1975-76, while Telugu Dailies got Rs. 6,42,525 Urdu Press got Rs. 2,43,018-43. With reference to the No. of Telugu Dailies-13, Urdu Dailies-7. I would also like to inform the House that the population of Urdu-speaking people comes round about 43 lakhs out of [illegible] crores and the circulation has to be taken into consideration. When all these factors are taken into consideration, whether justice has been done or not, I leave it to my friend.

[illegible] Hasan:—[illegible] referring to the Weeklies.

Sri P. Ranga Reddy:—[illegible] Weeklies of Telugu Periodicals we have given Rs. 3,07,976-86 while we have given to Urdu Weeklies Rs. 3,57,672-62. I have released more advertisements to the Urdu Periodicals and Weeklies. Have I not done justice Sir? I put this question to my friend through you. This is correct [illegible]

అధ్యక్షా డి.పి.ఆర్.ఓ.స్ విషయము అడిగారు. వారిచేత [illegible] [illegible] అడిగారు. ఆ కార్యక్రమము [illegible] [illegible] చెప్పి [illegible] [illegible]

Director of Audio Visual Publications of the Government of India మధి. వారు చదివింది. దాని యొక్క టెల్గు ట్రాన్స్‌లేషన్స్ నేను తెలుగులో పబ్లిష్ చేసాను. అందువల్ల సూపర్ థర్మల్ స్టేషన్స్ విషయములో మన రాష్ట్రము యొక్క అభివృద్ధి విషయంలో ప్రకటించింది. నేను తర్జుమా చేసి వేయించడము జరిగింది. మనకు కావలసిన సూపర్ థర్మల్ స్టేషన్స్ విషయంలో పొజిషన్‌ను ధృడముగానే ఉంచుకోవటము జరిగింది. పోతే శ్రీకృష్ణ గారు, వెంకటరత్నముగారు మన న్యూస్ పేపరు వేసుకోరు. కనీసము మన ఆంధ్ర ప్రదేశ్ జర్నల్‌లో కూడా మా ఫోటోలు రావు అన్నారు. అధ్యక్షా మన జర్నల్స్‌లో ఫోటోగ్రఫి విషయములో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విషయంలో మార్పులు తీసుకురావాలని నేను కూడా అనుకొంటున్నాను. మా ముఖాలు యీ జర్నల్స్‌లో పడాలనే ఆకాంక్ష మాకు లేదు. కీర్తిప్రజలు యీ పత్రికలలో పడి, మేము చేసే మంచిపనులు యీ పత్రికల ద్వారా ప్రజలకు తెలియపరచాలనే మా ఆకాంక్ష. అధ్యక్షులవారు నాకు యిచ్చిన యీ సదవకాశమునకు వారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఇప్పుడు యీ ఈలుసు పత్రికల విషయములో కొన్ని విషయములు చెప్పారు. మన పత్రికల రోలు ఎట్లా ఉన్నదంటే మన పత్రికలన్నీ కూడా సెంట్రల్ గవర్నమెంటు చేతులలో నడుస్తున్నాయి. వారు ఏమి చెబితే అదే వ్రాయించడం జరుగుతోంది. కాబట్టి మనమే యీ పేపర్లు జర్నల్స్‌ను అనుభవము ఉన్న జర్నలిస్టులను పెట్టి ఎందుకు నడిపించకూడదు. అట్లా చేస్తున్నట్లయితే పొలిటికల్‌గా మనకు నచ్చిన రీతిన మన ప్రజలను ఎడ్యుకేట్ చేసినట్లు అవుతుంది కదా? ఆ విషయములో మీరు యిప్పుడు ఆలోచించి గవర్నమెంటు ఆఫ్ యిండియాకు సజెస్ట్ చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి:—మనమే అంటే గవర్నమెంటు తరఫున యీ పత్రికలను నడిపించాలంటారా?

శ్రీ వి. శ్రీకృష్ణ:—గవర్నమెంటు కో-ఆపరేటివ్‌గా అధ్యక్షా చేసి జర్నలిస్టులతో యీ ఆంధ్ర ప్రదేశ్ లాంటి పత్రికను నడిపించాలి [illegible] [illegible] వాటికి డెమొక్రాటిక్ తిరగబడమనేది ఉండదు కదా [illegible]

[illegible]

శ్రీ పి. రంగారెడ్డి:—అధ్యక్షా, [illegible] విషయము [illegible] [illegible] అని నేను మనవి చేస్తున్నాను. [illegible]

[illegible] What is happening in the Press I have said and my opinion [illegible] so far, is that it basically [illegible] Press [illegible] [illegible] through Parliamentary [illegible] [illegible] done through the [illegible] [illegible]

the Press are promoted and harnessed. This is going to be our policy of the Government of India, also. So far as the debates of the Houses are concerned, the future Policy will be as follows: that the guide lines will be enabled hearafter to give objective coverage of proceedings of the Parliament or Legislatures whose sanctity of the Sovereign Body of our Nation should not be impaired. This will be borne in mind by the Censors as well as everybody.

*శ్రీ పి. నర్సారెడ్డి:—అధ్యక్షా, యీ లెజిస్లేచర్ పద్దు గురించి శ్రీరాములు గారు శ్రీ కృష్ణగారు చెప్పారు. మూడు డిప్యూటీ సెక్రటరీలు, 8 రిపోర్టర్లు 1 ట్రాన్స్‌లేటర్ పోస్టు జనవరి నెలలో శాంక్షన్ చేసాము. అయితే యిపుడు సిబ్బంది విషయములో చూసినట్లయితే 3 డిప్యూటీ సెక్రటరీస్ 6 అసిస్టెంటు సెక్రటరీలు, 16 మంది సెక్షను ఆఫీసర్లు ఉన్నారు. ఇంత స్టాఫ్‌ను ఒక్కసారి ఇవ్వడము లెజిస్లేచరు చరిత్రలోనే లేదు. ఇక స్టాఫ్ విషయములో సరిపోవడము లేదని రంగదాసు గారు చెప్పారు. కాని టూర్సుకు వెళ్లినపుడు అన్ని కమిటీలు ఒక్కసారి వెళ్లడము మూలముగా సిబ్బంది సరిపోవడములేదు. అస్యూరెన్సు కమిటీ కూడా టూర్సు వేసి తిరుగుతున్నారు. హౌస్ కమిటీలు తిరుగుతున్నాయి. కాబట్టి యీ టూర్సు విషయములో స్టాఫ్ పొజిషన్ చూసుకొని ఆల్‌టర్‌నేటివ్‌గా యీ టూర్స్ వేసుకుంటే బాగుంటుంది. రూల్సు కమిటీ రూల్సు సవరించినపుడు గౌరవసభ్యులు అనుమతితో గవర్నమెంటు పాలసీ ప్రకారం అదనముగా రెండు మూడు కమిటీలు వచ్చినవి. ఇపుడు అంచనా ప్రకారము అదనముగా 2 అసిస్టెంటు సెక్రటరీలు, 4, 5 సెక్షన్స్ పెంచాలని అనుకుంటున్నాము. ఈ విషయములో ఫైనాన్స్ డిపార్టుమెంటుతో, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి దీని విషయములో నిర్ణయము తీసికుంటాము. హౌస్ కమిటీవారు కూడా దాదాపు 50 సిటింగ్స్ వేసారు. నారాయణరెడ్డిగారి అధ్యక్షతలో కూడా యీ గిరిజన కార్పొరేషన్ కమిటీ టూర్సుమీద వెళ్లినారు. ఒకప్పుడు యీ కమిటీలు ఎపుడూ కూడా ఎక్కువ టూర్సు వేసుకునేవారు కారు. కాని సాధారణముగా మహారాష్ట్రలో గాని, మైసూరులో కాని హౌస్ కమిటీలు వేస్తే అపుడే స్టాఫ్‌కూడా వేస్తారు. మనకు ఆ అలవాటు లేదు. ఆ అలవాటు పెట్టుకోవాలంటే మరి చాలా ఖర్చు కూడా అవుతుంది. తరువాత యీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ హౌస్ కమిటీలు మన రాష్ట్రములో మాదిరిగా మహారాష్ట్రలో లేవు. స్టాఫ్ విషయములో తక్కువ ఉన్నట్లు అనుకుంటే తగిన ప్రయత్నము చేస్తాము. రెండవది శ్రీరాములుగారు, శ్రీకృష్ణగారు లైబ్రరీలో రిసెర్చ్ అండ్ రిఫరెన్సు సెక్షన్ పెట్టాలన్నారు. లోక్‌సభా పేటరన్‌లో పెట్టాలని అన్నారు. దానికి ముఖ్యమంత్రిగారితో సంప్రదించి వీలయినంత త్వరలో లోక్‌సభ పేటరన్‌లో యీ లైబ్రేరిని ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యము ఉన్నది. ఇదివరకు మన సెక్రటరీగారు లోక్‌సభ వెళ్ళి అక్కడ అన్ని చూసి వచ్చారు. కాని రిపోర్టు ఆయన యివ్వలేదు. ఈ విషయములో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి యీ యూనిట్‌ను పెట్టడానికి ప్రయత్నము చేస్తాము. ఇక లైబ్రరీ పుస్తకాలు

జర్నల్స్ గురించి గౌరవసభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. ఈ సంవత్సరము 15 వేల రూపాయలు యీ పుస్తకాలు కొనడానికి కేటాయించడము జరిగింది. అందులో 5 వేలు కొత్త పుస్తకాలు కొనడానికి 10 వేల రూపాయలు పీరియాడికల్స్‌కు కేటాయించడము జరిగింది. ఈ 15 వేల రూపాయలు తక్కువ ఉన్నది, సరిపోదు అనుకుంటే దీనికి అదనంగా కూడా ఖర్చు పెట్టడానికి సిద్ధముగా ఉన్నాము. ఇక లెజిస్లేచరు డిపార్టుమెంటు గురించి గౌరవసభ్యులు సి. వి. కె. రావుగారు అసలు యీ సెక్రటేరియటే బాగా పనిచేయడం లేదన్నారు. It looks as if he is a good Cricket Player Sir, but ఊరికే లెజిస్‌లేచర్ సెక్రటేరియట్ పని చేయడము లేదంటే The Secretariat is to carryout the wishes of the Hon'ble Members and the directions of the Hon'ble Speaker. Government does not interfere in the day to day administration. We only comply with the directions of the Hon'ble Speaker and the intention of the House. If the Members want, we are ready to accept the advice and look in to the matter. ఇక హౌస్ కమిటీకి చైర్‌మెన్‌గా పి. డబ్ల్యు. డి. మినిష్టరు ఉండకుండా ఉంటే బాగుంటుంది అని పరశురామనాయుడుగారు చెప్పారు. నాన్ అఫిషియల్ ఉండాలన్నారు. నాన్ అఫిషియల్ చైర్‌మెన్‌గా ఉంటే ఆ చైర్‌మెన్ ఒక తీర్మానము చేయడము దానిని గవర్నమెంటుకు పంపించడము, గవర్నమెంటు లెజిస్‌లేచరు డిపార్టుమెంటుకు పంపడము, తరువాత డిపార్టుమెంటు పి. డబ్ల్యు. డి. మినిష్టరుగారికి డిపార్టుమెంటుకు పంపడము యిలా చేస్తే పనులు ఆలస్యము అవుతాయని నేరుగా చైర్‌మెన్‌గా మన పి. డబ్ల్యు. డి. మినిష్టరుగారినే పెట్టినాము. If we want to go back, we have to set back the clock again. Then we will be only causing delays and we need not change it. తొందరగా పనులు జరుగుతాయని యిట్లా చేసాము. ఇక రంగదాసుగారు లెజిస్లేచర్ డిపార్టుమెంటుకు ఎలాటుచేసిన ఫండ్స్‌గురించి మాట్లాడుతూ యీ డిపార్టుమెంటుకు కేటాయించిన కోటి రూపాయలు చాలవని అన్నారు. పైగా మహారాష్ట్ర గవర్నమెంటు వారు భోజనము పెట్టినదానికి వసతి కల్పించిన దానికి బిల్లులు పంపించినట్లు వారు అన్నారు. కాని అసలు ఎపుడు వారిని ఆ గవర్నమెంటు వారు ఆహ్వానించారో, ఎవరు వారికి భోజనము పెట్టి బిల్లులు పంపించినారో మాకు తెలియదండి. ప్రభుత్వము తరపున రూల్సు కమిటీతో బెంగుళూరు వెళ్లినపుడు వారు తిరగటానికి, భోజనమునకు అనేక విధాల సౌకర్యాలు చేసాము. మరి అలాంటి అవకాశములు కలుగచే నపుడు వీలయినపుడు యీఅవకాశములు కలుగచేస్తాము. నిత్యము కలుజేయాలంటే ఎట్లాగ సాధ్యము అవుతుంది. ప్రతిసారి యిట్లా చేయడానికి సాధ్యము కాదని తెలుపుచున్నాను.

(శ్రీ) కె. రంగదాసు:—అధ్యక్షా రూల్సు కమిటీలో బెంగుళూరులో మీరు ఏమీ ఏర్పాట్లు చేసారు ? మా డబ్బుతో మేము భోజనము తిన్నాము.

శ్రీ పి. నర్సారెడ్డి:—మహారాష్ట్రలో మీరు పెట్టుకొన్నారండి ఒప్పుకున్నాము. You are getting T.A.D.A. ఇక కోటి రూపాయలు ఖర్చు వస్తాయి. నార్మల్ గా మేము ఎంత పెట్టాలో అంతా ఫ్లా డిపార్టుమెంటుకు ఇచ్చినాము. If there is extra expenditure, Government will not go behind the orders of the Hon'ble Speaker. There shall be no question of inadequacy of funds. ఈ లెజిస్లేచర్ కమిటీల విషయములో శ్రీ కృష్ణ గారు ఏమన్నారంటే ఎక్స్‌పర్టులను వెయ్యాలన్నారు. ఎక్స్‌పర్ట్ అంటే సాధారణముగా మనం ..........................We have to recruit or take such personnel from the concerned Department. We have got Tribal Welfare House Committee and the Estimates Committee. If the Estimates Committee to go into the subject relating to Irrigation Department, then naturally they have to call an expert from the Irrigation Department. We cannot have a particular Section of Officers in the Legislature Secretariat to go into all the matters. That would be another heavy expenditure. Whenever a Committee feels that certain expert assistance is needed, there is no difficulty at all and that arrangement could be done.

శ్రీ వి. శ్రీకృష్ణ:—పబ్లిక్ అకౌంట్సు కమిటీలో ఏమి జరిగిందంటే యూనివర్సిటీ నుంచి రీసెర్చ్ స్కాలర్స్, కొంత మంది లెక్చరర్స్ వారిని పార్ట్‌టైముగా తీసుకుంటే వారు బాగా పని చేస్తారని అభిప్రాయము కలిగింది. అప్పుడు అటువంటి ఎక్స్‌పర్ట్సుతో మన డిపార్టుమెంటులోనే ఒక సెల్ పెట్టుకుంటే బాగుంటుంది అనుకున్నాము.

శ్రీ పి. నర్సారెడ్డి:—అటువంటి సెల్ పెట్టడానికి నాకు అభ్యంతరము లేదు. కాని అందరు ఎక్స్‌పర్టులను యిక్కడ వేసుకుంటే మనకు చాలా డబ్బు ఖర్చు అవుతుంది. అందుకే డిపార్టుమెంట్సు అఫీషియల్స్ ఎక్స్‌పర్ట్సుగా ఉంటారు. ఎలక్షను కమిషన్ గురించి మాట్లాడినారు. దాని గురించి కొన్ని కట్ మోషన్స్ యిచ్చినారు. ఇది ఎలక్షన్స్ కమీషనుకు సంబంధించింది కనుక మేము ఏమి చేయలేము మేము డబ్బు ఖర్చు—సెంట్రల్ గవర్నమెంటు వారితో సమానముగా పెడుతున్నాము. మేము సబబుగానే ఖర్చు పెడుతున్నాము.

శ్రీ కె. [illegible] హోం [illegible] సెక్రటేరియట్ డిపార్టుమెంటు [illegible]

[illegible]

[illegible] డిపార్టుమెంటుకు [illegible]

[illegible] చేయడము జరిగింది.

[illegible]

(శ్రీ) జె. వెంగళరావు:— కొన్ని కొత్తవి కడుతున్నాము. 20, 30 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి క్రొత్తగా కడుతున్నాము.

Dr. Ch. Devananda Rao:—Sir, at the very outset, I would like to express grateful thanks to the Hon'ble Members for various constructive suggestions they have made for the development of Tourism in Andhra Pradesh and I will take them all into consideration. While giving suggestions, it would also be necessary to take into consideration the funds provided for the development of Tourism. After a separate Department has been formed for Tourism, we have taken extra care and steps to strengthen this Department and we would like to provide more facilities to give a brief graphic picture. The State Government has provided proper accommodation and other facilities at Nagarjunasagar, Osmansagar, Dharmapuri, Amaravathi, Srisailam, Mahanandi, Lepakshi, Horsli-Hills, Tirupathi, Simhachalam etc. Besides this, the Department has provided Mini-buses for site-seeing at Warangal, Vijayawada and Vishakhapatnam also. Besides this, we have Tourists Information Bureau at Warangal, Tirupathy, Vijayawada, Nagarjunasagar and Delhi. They are functioning well. We have established one tourist information counter at Hyderabad Air Port to cater to the needs of the tourists coming to the City. We propose to tourists information centres both at Secunderabad and Hyderabad (Nampalli) Railway Stations also. Recently we took a decision to improve the facilities at Nagarjuna Sagar. During the current financial year, the Government have [illegible] amount of Rs. 16 lakhs to the Tourism Department for development of gardens, lawns fountains etc at Nagarjuna Sagar and also at the Guest House transferred by P.W.D. We are purchasing desiel Mini- [illegible] Tourist Guest House which is almost [illegible]

completion. At Mantralayam also a guest house costing about Rs. 8 lakhs will completed very soon. About Tourist Camping Site near Meer Alam Tank, we have acquired 6 acres of land and the Centre has promised to give some financial Aid. When set up it will cater to the needs of the motorists that are coming to the city. Sri Yellappa has given a glorious picture about Penukonda and other places. I have also seen those places. They certainly deserve attention of this Department. As soon as funds are available, we would take care of them.

These are the few points which I would like to mention; and I request the Hon'ble Members to withdraw their cut motions and pass the demand.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—నాగార్జునసాగర్ కు కేటాయించాము అన్నదానిలో నాగార్జున సాగర్ మ్యూజియంకు సంబంధించి ఉందా? నాగార్జునసాగర్ నుంచి సరాసరి కొండకు వెళ్ళడానికి పవర్ బోట్సు ఎరేంజి చేయడం అవసరం.

శ్రీ సి.ఎచ్. దేవానందరావు:—నాగార్జునసాగర్ దగ్గరనుంచి వెళ్ళడానికి మనకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా 2 ఫాస్ట్ మూవింగు బోట్సు కూడా సప్లయి చేస్తున్నారు. Engines have already arrived from Calcutta. We are considering to see whether or not to run one of the two launches. have recently inspected and found that this is possible.

Mr. Speaker: The question is:— To reduce the allotment of Rs. 1,00,91,000/- for State Legislature by Rs. 100/-

For not allowing to give due publicity to the opinions expressed by the Legislators during the debates in the Press Reports.

To reduce the allotment of Rs. 1,00,91,000/- for State Legislature by Rs. 100/-

That the system of providing membership in the Committees and Corporations based on party heirarachy should be done away with and only competent and efficient members representing all be nominated to all such institutions.

To reduce the allotment of Rs. 1,00,91,000/- for State Legislature by Rs. 100/-

For not providing adequate rules and system to ventilate the grievances of the public through the Legislature.

The cut Mootions were negatived.

Mr. Speaker :— The questicns is: —

To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and council of Ministers by Rs. 100/-

For not reorganising and regrouping the portfolio of Ministers on rational and scientfic lines.

To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

అలంకార ప్రాయంగా వుంటూ అనవసర ఖర్చులతో కూడి గవర్నరు పదవి రద్దు చేయనందులకు

To reduce the allotment of Rs. 29,66,000/- Governor and Council of Ministers by Rs. 100/-

మంత్రులకు, ఎం. ఎల్. ఎలు గాని, ప్రజలిచ్చిన మెమోరాండంలకు, పరిశీలించి న్యాయం చేకూర్చనందున

To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and Council of Ministers by Rs. 100-/

లాంఛన ప్రాయంగానున్న గవర్నరు పదవిని రద్దు చేయడం ద్వారా ప్రభుత్వ దూబరా ఖర్చులను తగ్గించుటగురించి

To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and Council of Ministers by Rs. 100

ముఖ్యమంత్రి, మంత్రులు ప్రయాణ ఖర్చుల పేరుతో విపరీతముగా డబ్బు ఖర్చు చేస్తూ ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం జరపనందున

The cut motions were negatived

శ్రీ సి. వి. కె. రావు :— అది ఒప్పుకుంటే నేను ఇది విత్ డ్రా చేసుకుంటాను.

శ్రీ జె. వెంగళ రావు :— తప్పకుండా. మేము వచ్చినప్పుడల్లా మీతో మాట్లాడుతూ ఉన్నాము కదా. వన్ వే ట్రాఫిక్ గురించి రిజాల్ట్ గురించి మాట్లాడుతూనే ఉన్నాము.

Sri C.V.K. Rao .— I beg to move:

"That Leave be granted to withdraw my cutmotion."

Mr. Speaker :— Motion moved.

The question is :

"That Leave be granted to withdrow the following cut motion.

"To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

That a Minister during his tour of a Constituency should first meet the Legislator in the area and discuss work of his Department in the area."

The Motion was adopted and the Cut motion was withdrawn.

Mr. Speaker :– The question is :

To reduce the allotment of Rs. 29,66,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

For not abolishing the post of Governor which is infructous in democratic set up.

The cut motion was negatived.

Mr. Speaker :— The question is :

To reduce the allotment of Rs. 4,15,27,900/– for Election by Rs. 100/–

For not introducing provisions in the election law for curtailing the powers of money during the elections which hinders the democratic excercise of franchise by the free Voters,

To reduce the allotment of Rs. 4,15,27,000/- for Elections by Rs. 100/-

18 సంవత్సరముల వయస్సు కలిగిన స్త్రీ పురుషులందరికీ ఓటింగు హక్కును కల్పించనందులకు.

To reduce the allotment of Rs. 4.15.27, 000/- for Elections by Rs, 100/-

To criticise the Goverment for its dilatory attitude to hold election and bye-election to suit the convinience of the ruling party.

To reduce the allotment of Rs. 4,15,27,000/- for Elections by Rs. 100/-

For postponing all the elections without sufficient cause.

The cut motions were negatived.

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 100/-

For not effecting changes in Rules of procedure for quick disposal of the files and for lack of co-ordination between different Departments in the execution of developmental Schemes.

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 100/-

సాధారణ పరిపాలనలో ప్రబలిన లంచగొండితనాన్ని అరికట్టనందులకు.

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 100/-

జనరల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌లో జరుగుచున్న జాగుమూలాన ప్రజల ఇబ్బందులు పరిష్కారం కానందున

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 200/-

ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ డిపార్టుమెంటులలో వున్న అవినీతి, అధికార దుర్వినియోగాన్ని అరికట్టలేనందుకు.

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 100/-

To criticise the functioning of the General Administration Department as having become buraucratic and out of touch with reality of administrative responsibility

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 100/-

To criticise the Government for not putting down the Smugglers, Black-Money hoarders and ring gamblers in the State.

To reduce the allotment of Rs. 5,51,06,200/- for General Administrative Services by Rs. 200/-

For not providing Review Committee over the cases of compulsory retirement as is done in the Centre and for not weeding out persons who deserve to be removed long back and for not taking action against any body for misuse of power granted to them under Emergency.

The cut motions were negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 2,16,04,400/- for Information and Publicity by Rs. 100/-

For the failure to effectively meet the propoganda of the Anti National and Pro-Facist forces and outside the Country.

To reduce the allotment of Rs. 2,16,04,000 for Information and Publicity by Rs. 100/-

For the failure to provide the necessary inputs at reasonable prices and also to modernise the agriculture.

To reduce the allotment of Rs. 2,16,04,000/- for Information and Publicity by Rs. 100/-

రాజ్యాంగం ప్రకారం మనది సెక్యూలర్ స్టేట్ అయినప్పటికి ప్రతిరోజు రేడియోలో మత ప్రచారములు భక్తి ప్రబోధాలు చేస్తున్నందులకు, సామ్యవాద భావాలను విస్తృత ప్రచారం చేయనందులకు

To reduce the allotment of Rs. 2,16,04.000 for Information and Publicity by Rs. 100/-

రాష్ట్రంలో నాలుగు జిల్లాలలోనే టి.వి. సెట్లు పెట్టి మిగతా జిల్లాలకు టి.వి. సెట్లు పెట్టుటలో అలసత్వం ప్రదర్శించుతున్నందున.

To reduce the allotment of Rs. 2,16,04,000 /- for Information and Publicity by Rs. 100/-

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, డబ్బులు చెల్లించి సంవత్సరాలు గడచినా గ్రామపంచాయతీలకు సామాజిక రేడియో సెట్లు యివ్వని ప్రభుత్వ చర్యకు

To reduce the allotment of Rs. 2,16,04,000 for Information and Publicity by Rs. 100/-

To demand the Government that more facilities for Information and Publicity Department be provided for portrayal correct picture to the people.

To reduce the allotment of Rs. 2,16,04,000/- for Information and Publicity by Rs. 100/-

For Failure to play important role to educate the public.

The cut motions ware negatived.

Mr. Speaker.—The question is:

To reduce the allotment of Rs. 18.50,000/- for Tourism by Rs. 100/-

నాగార్జునసాగర్, ఎత్తిపోతల, నాగార్జునకొండ, అమరావతి తదితర ప్రదేశాలలో టూరిస్టు సెంటర్స్ అభివృద్ధిచేయుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs, 18, 50,000/ for Tourism by Rs. 100/-

For not preparing a comprehensive plan for the development of Tourism in the State taking into consideration the available potentialities.

To reduce the allotment of Rs. 18,50,000 for Tourism by Rs. 100/-

To demand the Government to encourage and develop tourism.

To reduce the allotment of Rs. 18,50,000/- for Tourism. by Rs. 100/

For not developing important historical places like Kondaveedu Kondapalli, Bhuvanagiri etc.

To reduce the allotment of Rs. 12,61,83,000/- for other General Economic Services by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల కర్యం ఏర్పర్చి తై తాంగానికి పేద ప్రజలకు అప్పులు సగాపాయం కల్పించుటలో విఫలమవుతున్నందున

The cut motions were negatived.

Mr. Speaker:—The quesrion is:

"That the Government be granted a sum not exceeding Rs. 29,66,000 under Demand No. II-Governor and Council of Ministers"

"That the Government be granted a sum not exceeding Rs. 5,51,06,200 under Demand No. V-General Administrative Services."

"That the Government be granted a sum not exceeding Rs. 12,61,83,000 under Demand No. LI-Other General Economic Services."

"That the Government be granted a sum not exceeding Rs. 2,16,04,000 under Demand No. XXIV-Information and Publicity."

"That the Government be granted a sum not exceeding Rs. 1,00,91,000 under Demand No. I-State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 4,15,27,000 under Demand No. IV-Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 18,50,000 under Demand No. XLIX-Tourism."

The Motions were adopted, and demands granted.

Mr. Speaker:—Now, the House stands adjourned till 8.30 a. m. tomorrow.

1-30 p.m. (The House, then adjourned to meet again at 8.30 a. m. on 25.3.1976.)